ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
28-9-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 241 పేజీలు: 14 వెల: 6.50

సిఎం సిద్దరామయ్యపై లోకాయుక్త కేసు నమోదు 5లో

జపాన్ కొత్త ప్రధానిగా మాజీ రక్షణ మంత్రి

# రాష్ట్రానికి భారీ పెట్టుబడులు



శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవంలో కళాకారులతో సీఎం చంద్రబాబు,మంత్రి కందుల దుర్గేష్

## పర్యాటక ప్రాంతాలుగా అన్ని కీలక దేవస్థానాలు

ప్రార్థనాలయాలు, దేవాలయాలకు సంబంధించి కొత్త చట్టం

ప్రపంచాన్ని ఆకర్షించే దిశలో ఏపి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని కీలక దేవస్థానాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. మన రాష్ట్రంలో ఎన్నో పవిత్ర క్షేత్రాలున్నాయని, భవిష్యత్తులో ఏ దేవాలయంలో అపవిత్ర జరగకుండా చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. విజయవాడలో అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కార్య >>2

**విజయవాడ సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడులకు ఆకర్షిస్తున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చేవారి మూలధనంపై ప్రోత్సహకర రాయితీ ఇస్తామని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులతో వచ్చేవారికి మూలధన రాయితీ ఇచ్చేలా కొత్త నిబంధన తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. పొరుగు రాష్ట్రాలతో పోటీపడి పెట్టుబడులను ఆకర్షించడానికి ఇది తప్పనిసరని యోచిస్తోంది. ఆ మేరకు కొత్త పారిశ్రామిక విధానం ద్వారా కీలక నిర్ణయాన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు తెలిసింది. పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా కొత్త పారిశ్రామిక విదానం ఉండాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. నూతన పారిశ్రామిక విధానంలో తీసుకురావాల్సిన కీలక అంశాలపై సచివాలయంలో పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో సీఎం గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా కొత్త పాలసీ ఎలా ఉండాలి? ఇతర రాష్ట్రాలతో పోటీపడి పెట్టుబడుల ఆకర్షణకు అనుసరించాల్సిన విధానాలుఏమిటి? తమిళనాడు కర్ణాటక, ఒడిశా, మహారాష్ట్ర తెలంగాణ వంటి పోటీ రాష్ట్రాల్లో అమల్లో ఉన్న పాలసీ నిబంధనలు ఏమిటి? వంటి వివరాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముసాయిదా పారిశ్రామిక విధానంలో కొన్ని మార్పులను సూచించారు. త్వరలో మరోసారి సమీక్షించి నూతన పారిశ్రామిక విధానానికి తుది రూపాన్ని తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. పొరుగు రాష్ట్రాలు పరిశ్రమలకు మూలధన రాయితీ కింద 20 నుంచి 40 శాతం వరకు ఇస్తున్నాయి. రాష్ట్రంలో ఇప్పటి వరకు అమలైన పారిశ్రామిక విధానాల ప్రకారం భారీ పరిశ్రమలకు మూలధన రాయితీ ఇచ్చేలా నిబంధనలు లేవు. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర , ఒడిశా, తెలంగాణ రాష్ట్రాలు ఎప్పటి నుంచో ఈ విధమైన రాయితీని పారిశ్రామికవేత్తలకు అందిస్తున్నాయి .దీంతో పెట్టుబడిదారులకు ఆయా రాష్ట్రాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయా రాష్ట్రాలతో పోటీ పడి పెటుబడులను ఆకర్షించాలంటే మూలధన రాయితీ నిబంధన తీసుకురావాలని అధికారులు సీఎంకు సూచించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కియా కార్ల తయారి పరిశ్రమకు మాత్రమే ఈ రకమైన రాయితీని ప్రభుత్వం ఇచ్చింది. అలాగే ఎంఎస్‌ఎంఈలు మూలధన రాయితీ పొందుతున్నాయి. ఒక మీదట భారీ, మెగా పరిశ్రమలకు కూడా ఈ రాయితీ ఇచ్చేలా కొత్త పారిశ్రామిక పాలసీలో నిబంధనలను తీసుకురావాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. పరిశ్రమ ఏర్పాటు చేసి ఉత్పత్తిలోకి వచ్చిన 10ఏళ్ల పాటు మూలధన రాయితీఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం, ఒకవేళ 20 శాతం రాయితీ కింద పరిశ్రమకు చెల్లించాలని భావిస్తే ఆ మొత్తాన్ని ఏటా 2 శాతం చొప్పున 10 ఏళ్లలో ప్రభుత్వం ఇవ్వాలనుకుంటున్నట్లు తెలిసింది. ప్రస్తుతం కర్ణాటక,తమిళనాడు రాష్ట్రాలు 40శాతం, గుజరాత్ 30 శాతాం చొప్పున పారిశ్రామికవేత్తలకు మూలధన రాయితీలను అందిస్తున్నాయి. దీన్ని పరిగణనలోకి తీసుకుని ఎంతమొత్తాన్ని అందించాలనే దానిపై సీఎం అధికారులతో చర్చించారు.రాష్ట్రంలో అందుబాటులో ఉన్న నైపుణ్య మానవవనరులు, ముడిసరుకు, మార్కెట్ అంశాలను కూడా పరిగణనలో ఉంచుకునిరాయితీగా ఎంత మొత్తాన్ని ఇవ్వాలనే దానిపై ప్రభుత్వం తుదినిర్ణయం తీసుకోనుంది. దీనికి సంబంధించిన విదివిధా నాలను తయారుచేయాలని సీఎం అధికారులను >>2



### పెద్ద పరిశ్రమలకూ మూలధన రాయితీ

కొత్త పారిశ్రామిక విధానంతో మరింత అభివృద్ధి

పొరుగు రాష్ట్రాల విధానాలపై పరిశీలన: సిఎం చంద్రబాబు

# 24 స్థాయీ సంఘాలకు చైర్మన్ల నియామకం

బిజెపికి 11 కమిటీలు, కాంగ్రెస్‌కు నాలుగు, ఎన్డీయే పార్టీలకు నాలుగు

డిఎంకె, టిఎంసిలకు రెండేసి,సమాజ్‌వాది పార్టీకి ఒకటి కేటాయింపు

స్థాయీ సంఘ కమిటీల్లో రాహుల్, కంగనారనౌత్‌లు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** పార్లమెంటు స్థాయిలోనియమించాల్సిన 24 స్థాయీ సంఘాల కమిటీలను కేంద్ర ప్రభుత్వం ఏరానపటుచేసింది. ఈనెల 26వ తేదీనుంచే ఈకమిటీలు అమలుకు వచ్చినట్లు అధికారికంగా ప్రకటించింది. మొత్తం 24 కమిటీల్లో శాఖలవారీగా బిజెపికి 11 కమిటీల ఛైర్మన్‌పదవులురాగా బిజెపి మిత్రపక్షాలు నాలుగు ప్యానెళ్ల చీఫ్ పదవులు పొందాయి కాంగ్రెస్ నాలుగు కమిటీలు, డిఎంకె, టిఎంసిలకు రెండేసి చొప్పున సమాజ్‌వాదిపార్టీ ఒక కమిటీ ఛైర్మన్‌పదవులు పొందాయి. ప్రతి కమిటీలోను 31 మంది సభ్యులుంటారు. 21 మంది లోక్‌సభనుంచి పది మంది రాజ్యసభనుంచి ఎన్నికవుతారు. లోక్‌సభలో ఇండియా కూటమి నేతగా ఉన్న రాహుల్‌గాంధీని రక్షణరంగ స్థాయీ సంఘంలో సభ్యునిగా నియమిస్తే బిజెపి ఎంపి కంగనా రనౌత్‌ను కూడా కమ్యూనికేషన్స్, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం స్థాయి సంఘ సభ్యురాలిగా నియమించారు. వివిధ >>2



## ఆరు అంశాలపై కర్ణాటకతో ఒప్పందం

ఉభయ రాష్ట్రాల అటవీ మంత్రులు భేటీ

కుంకీ ఏనుగులు ఎపికి తరలింపు సహా ఆరు అంశాలపై కర్ణాటక మంత్రి ఈశ్వర్‌తో కుదిరిన ఒప్పందం: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి

**విజయవాడ సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల మధ్య ఆరు కీలకమైన ఒప్పందాలు జరిగాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పవన్ కల్యాణ్‌తో కర్ణాటక రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖల మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రే సమావేశం అయ్యారు. >>2

## గనుల శాఖ మాజీ డైరెక్టర్‌కు జ్యుడీషియల్ రిమాండ్

**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డికి అక్టోబరు 10 వరకు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. గురువారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత ఆయనను ఏసీబీ అధికారులు హైదారాబాద్‌లో ఆయను అరెస్ట్ చేసారు. గనుల లీజుల్లో అక్రమాలు చేసారనే ఫిర్యాదుపై ఏసీబీ ఆయనపై కేసు నమెదు చేసింది. జెపీ వీఎల్, జీసీకేసీ, ప్రతిమసంస్థలకు >>2



# జగన్ తిరుమల పర్యటన రద్దు

డిక్లరేషన్ వివాదం తలెత్తడంతో నిర్ణయం మార్చుకున్న మాజీ సిఎం

**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి ఎవరైనా హిందూయేతరులు వస్తే ఖచ్చితంగా స్వామివారిపై, హిందు మతంపై విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇవ్వాలి. ఇప్పుడు ఇదే డిక్లరేషన్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తిరుమలకు శుక్రవారం రావలసి ఉన్నా దీనిపై పెద్ద రాద్ధాంతం జరగడంతో ఆయన ఏకంగా తన పర్యటనను రద్దు చేసుకున్నారు. మాజీ ముఖ్యమంత్రిగా ఈ తతంగం ఏమిటని, లడ్డూతయారీలో కల్తీనెయ్యి జంతువుల కొవ్వునూనెతో వాడారనే ఆరోపణల నేపథ్యంలో స్వామివారి దర్శనం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇందుకు ఆయన శనివారం ఉదయం స్వామివారి దర్శనం చేసుకోవాల్సి ఉంది. కానీ ఎన్‌డిఎ కూటమి నేతలు డిక్లరేషన్‌పై పట్టుబడటం, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అంశంపై టిటిడికి ఆదేశాలతో జగన్ తిరుమల పర్యటన రద్దు చేసుకున్నారు. జగన్ కారణంగా డిక్లరేషన్ మరో సారి చర్చనీయాంశంగా మారింది. హిందువులే కాదు, ఏ మతానికి చెందిన వారైనా తిరుమలకు రావచ్చు. ఏడుకొండలస్వామిని దర్శనం చేసు కోవచ్చు. అయితే హిందూయేతరులు ఆలయం లోనికి ప్రవేశించే ముందు ఈ డిక్లరేషన్ ఇవ్వాలి. దీనిపై టిటిడి నియమావళి పుస్తకంలో 18వ అధ్యాయం పూర్తిగా ఇదే అంశంపై ఉంది. హిందూయేతరులు తమ పేరు, చిరునామా రాయాలి. ఆలయంలో దేవుని పేరు రాయాలి. ఈ త తంగంపై జగన్‌ఒకింత అసహనం వ్యక్తం చేయడం, పైగా ఆయన రాకకుముందే తిరుమల, >>2

లడ్డూ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు డిక్లరేషన్ వివాదం: వైఎస్ జగన్ 2లో




## జగన్ రాకముందే తిరుమలలో డిక్లరేషన్ బోర్డులు

హిందూయేతరులు పాటించాల్సిందేనన్న టిటిడి

**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని హిందూయేతరులు దర్శనం చేసుకోవాలంటే తప్పని సరిగా హిందూ మతంపై విశ్వాసం ఉందనే "డిక్లరేషన్"ఇవ్వాల్సి ఉంది. ఈ అంశం తరత రాలుగా అనాదికాలంనుండి తిరుమలతిరుపతి దేవస్థానం >>2

# జగన్‌ను ఎవరు వెళ్లొద్దన్నారు?

పోలీసులు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు..

భక్తుల మనోభావాలు దెబ్బతీయకూడదు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** మత మనోభావాలను రెచ్చగొట్టి లబ్దిపొందాలనే నీచ రాజకీయాలకు దిగిన వారి వ్యవహార సరళిని ప్రజలు గమనిస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆరోపించారు. వైకాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను తిరుమల వెళ్ళవద్దని ఎవరు చెప్పలేదని స్పష్టం చేసారు. తిరుమల శ్రీహరి దర్శనం ముసుగులో ర్యాలీలు, జనసమీకరణలు చేయొద్దని మాత్రమే తాము చెప్పామన్నారు.


వెలగపూడి సచివాలయంలో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు ఉద్వేగంతో మాట్లాడుతూ జగన్ తాను తిరుమల వెళ్తానంటే నోటీసులు ఇచ్చారని, కార్యక్రమాన్ని నిలుపుదల చేసారని ఆరోపిస్తున్నారన్నారు. అదంతా పచ్చి అబద్ధమన్నారు. జగన్‌కు ఏమైనా నోటీసులు పోలీసులు ఇచ్చారా ? అని ప్రశ్నించారు. జగన్‌ను వెళ్లొద్దని నోటీసులు ఇస్తే మీడియాకు చూపించాలని డిమాండ్ చేసారు. అబద్దాలు ప్రచారం చేస్తూ, ప్రజలను ఎందుకు మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానంలో చోటు చేసుకున్న అవాంచనీయ పరిణామాల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. దీంతో భక్తులు ఆందోళనలో ఉన్నారన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకూడదనే ఉద్దేశంతో తిరుపతిలో సెక్షన్ 30ని అమలు చేస్తున్నారన్నారు. ఏ మతానికైనా కొన్ని సంప్రదాయాలు, ఆచారాలు ఉంటాయి. తిరుమలకు వెళ్ళాంటే ఎవరైనా ఆచారాలు, నియమాలు పాటించాల్సిందేనన్నారు. ఆచారాలు పాటించకపోతతే భక్తులు మనోభావాలు దెబ్బతింటాయన్నారు.

భక్తులు పవిత్రంగా భావించే క్షేత్రాన్ని రక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇతర మతాలను గౌరవించాలన్నారు. సొంత మతాన్ని ఆచరించాలన్నారు. తిరుమల ప్రసాదంలో కల్తీని ప్రపంచ వ్యాప్తంగా హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయి, వారికి తిరిగి భరోసా ఇవ్వాలన్నారు. ఆలయ సంప్రోక్షణ అందుకే జరగాలన్నారు. తిరుపతి ప్రసాదం కల్తీ అంశంపై సిట్ ఏర్పాటయింది. వాస్తవాలు వెలుగు లోకి వస్తాయన్నారు. దేవుడితో ఆటలాడాలకున్న వారికి గట్టిగానే ఆయన శిక్షిస్తారని వ్యాఖ్యానించారు.

# బాలినేనికి జనసేన బలమైన స్థానమేనా?

ముందే పార్టీలో చేరిన మాజీ మంత్రి బాలినేని

జనార్ధన్‌తో వ్యతిరేకత ఫలితం?



**ఒంగోలు, ప్రభాతవార్త :** మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం జనసేన పార్టీలోకి చేరారు. ఆయనతో పాటు మరో ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు జనసేనలోకి చేరారు. బాలినేని శ్రీనివాసరెడ్డి అమవాస రోజులు పోయిన తరువాత వచ్చే నెల 4న జనసేనలోకి చేరాలనుకున్నారు. అయితే జనసేన అధ్యక్షుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈనెల 26న చేరాలని, పార్టీలో చేరేవారు ఆ రోజు సాయంత్రం 5గంటలకు చేరవచ్చని ప్రకటించారు. ఈ మేరకు పవన్ కళ్యాణ్ ముందుగానే వారికి సమాచారం అందించి తేదీని ఖరారు చేశారు. హంగు ఆర్భాటాలు వద్దని, పార్టీ కార్యాలయానికి వచ్చి చేరాలని వారిని పవన్ కళ్యాణ్ కోరారు. జనాలను తీసుకుని రావద్దని చెప్పారు. వారు పార్టీలో చేరుతున్న కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు మీడియా వారిని కూడా అనుమతించలేదు. ఎందుకు ఇలా జరిగింది. దీని వెనుక ఏముంది. ఎన్డీఏ భాగస్వామి కూటమి అయిన తెలుగుదేశం పార్టీ నుండి బాలినేని శ్రీనివాసరెడ్డి చేరికపై పూర్తి వ్యతిరేకత ఉంది. నా నుంచి బాలినేని తప్పించుకోలేరని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ హెచ్చరికలు చేయడం విశేషం. తెలుగుదేశం పార్టీ నుండి వ్యతిరేకత ఉన్నందున వలన సభ పెట్టి జనబలం చూపించి చేర్చుకుంటే ఒంగోలులో జనసేన టీడీపీ వర్గాల మధ్య ఘర్షణలు జరిగే అవకాశం ఉందని భావించిన పవన్ కళ్యాణ్ ఈ విధమైన నిర్ణయం తీసుకున్నారని సమాచారం. బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలో చేరడాన్ని ఎందుకు అంత తీవ్రంగా జనార్ధన్ వ్యతిరేకిస్తున్నారని పలువురు అంటున్నారు. తెలుగుదేశం పార్టీలో చేరడంలేదు. జనసేనలో చేరితే దామచర్లకు ఎందుకు అంత ఆగ్రహం వస్తుందనేది పలువురిని వేదిస్తున్న ప్రశ్న. పవన్ కళ్యాణ్ కూడా బాలినేని శ్రీనివాసరెడ్డిని కాపాడలేదని బహిరంగంగానే దామచర్ల అనడం చర్చకు దారి తీసింది. బాలినేని మంత్రిగా ఉన్నప్పుడు జనార్ధన్‌కు వ్యక్తిగత వార్నింగ్‌లు ఇచ్చారని, పలు సంఘటనల్లో కేసులు నమోదు చేయించారన్న ప్రచారం సాగుతుంది. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌ను బాలినేని శ్రీనివాసరెడ్డి ఎలా ఎదుర్కొంటారనే చర్చ జరుగుతుంది. ఎన్డీఏ కూటమిలో జనసేన ఉంది. పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రిగా ఉన్నాడు. జనసేన కూడా సగం అధికారం అనుభవిస్తున్నట్లే. చంద్రబాబు కూడా తనకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ దశలో తనకు కావాల్సిన పనులు చేసుకోవచ్చు. తనతో పాటు కలిసి వచ్చే వారికి రాజకీయ ఇబ్బందులు లేకుండా చేసుకోవచ్చనేది బాలినేని ఆలోచన. బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేన పార్టీలో చేరుతున్న సందర్భంగా ఒంగోలు పట్టణంలో పలు చోట్ల జనసేన కార్యకర్తలు, బాలినేని అభిమానులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మంగళవారం రాత్రి ఫ్లెక్సీలు వెలిశాయి. బుధవారంరాత్రి ఫ్లెక్సీలపై బాలినేని బొమ్మ వరకు కత్తిరించి >>2

## సాగునీటి సంఘాల ఎన్నికలకు సిద్ధం: మంత్రి నిమ్మల

**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** రైతు సమస్యలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు సాగునీటి వ్యవస్థకు పునరుజ్జీవం తీసుకురావాలని నిర్ణయించారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. సాగు నీటి సంఘాల ఎన్నికలు సిద్దమన్నారు. నవంబరు మొదటి వారం లోగా ఎన్నికలు పూర్తి చేస్తామని వెల్లడించారు. నిర్వీర్యమైన సాగు నీటి వ్యవస్థనున, సాగునీటి సంఘాల ద్వారా రైతుల ప్రాతినిధ్యంతో గాడిలో పెడతామన్నారు. గత ఐదేళ్ళ వైకాపా పాలనలో ఇరిగేషన్ వ్యవస్థలో పూడికతీత, మరమ్మత్తులు, గేట్లు, గట్లవంటి వాటికి నిర్వహణ, పర్యవేక్షణలేదని ధ్వజమె >>2

28-9pg2exHMNWJQE.qxd:28-9pg2exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1





శుక్రవారం న్యూఢిల్లీలో సోనియాగాంధీతో, భేటీ అయిన తమిళనాడు సీఎం స్టాలిన్

## 24 స్థాయీ సంఘాలకు చైర్మన్ల నియామకం

>> శాఖలవారీగా ఉన్న కమిటీ చైర్మన్ల ను పరిశీస్తే వ్యక్తిత్వ, ప్రజాఫిర్యాదులు, న్యాయం చట్టం కమిటీకి బీజేపీ ఎంపీ బ్రిజ్‌లాల్ నియమితులు కాగా భువనేశ్వర్ కలితను సైన్స్ టెక్నాలజీ పర్యావరణం, అడవులు, వాతావరణ మార్పుల కమిటీకి చైర్మన్‌గా నియమించారు. బీజేపీ ఎంపీ భర్తృహరి మెహతాబ్‌ను ఆర్థికరంగ కమిటీ చైర్మన్‌గాను మరోనేత బసవరాజ్ బొమ్మైని కార్మిక, వస్త్రపరిశ్రమ, వృత్తినైపుణ్యవిభాగాల కమిటీకి చైర్మన్‌గా నియమించారు. బీజేపీనేత సీఎంరమేష్‌ను సోషల్‌జస్టిస్ సాధికరత కమిటీ, రాజీవ్‌ప్రతాప్‌రూడీకి జలవనరుల విభాగం కమిటీ, అనురాగ్‌సింగ్‌ఠాకూర్‌ను బొగ్గుగనులు, ఉక్కుకమిటీకి, నిషికాంత్ దూబేను కమ్యూనికేషన్స్ ఐటీశాఖ చైర్మన్లుగా నియమించారు. అలాగే రాధామోహన్‌సింగ్‌ను రక్షణరంగ కమిటీ చైర్మన్‌గా నియమించారు. టీడీపీ నాయకుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని హౌసింగ్ అర్బన్ అఫైర్స్ కమిటీ చైర్మన్‌గాను, ఎన్సీపీ నాయకుడు సునీల్ దత్తాత్రేయ తత్కారేను పెట్రోలియం గ్యాస్ కమిటీకి, జెడియునేత సంజయ్‌కుమార్‌ఝాను రవాణా, పర్యాటకం, సాంస్కృతిక విభాగం చైర్మన్‌గాను నియమించారు. శివసేన నేత శ్రీరంగ్ అప్ప చందు బార్నేను ఇంధనశాఖ అంటే విద్యుత్‌శాఖ చైర్మన్‌గా నియమితులయారయరు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ సప్తగిరి శంకర్ ఉలకాను గ్రామీణాభివృద్ధిపంచాయితీరాజ్‌శాఖకు, దిగ్విజయ్‌సింగ్‌ను విద్య, మహిళ, శిశు సంక్షేమం, యువజన క్రీడలు విభాగంలోను, చరణ్‌జీత్‌సింగ్ చన్నిని వ్యవసాయశాఖ పశుసంవర్ధకశాఖ, ఆహారశుద్ధికమిటీలోను, శశిథరూర్‌ను విదేశీ వ్యవహా రాలస్థాయి సంఘ చైర్మన్‌గానునియమించారు. ఇక ఇతర విపక్షాలకు సంబంధించి టిఎంసి ఎంపీ దోలాసేన్‌ను వాణిజ్యశాఖ చైర్మన్‌గాను, కీర్తి ఆజాద్‌ను రసాయనాలు, ఎరువుల విభాగం కమిటీకి, డిఎంకెనేత కణిమొజిని వినియోగదారుల వ్యవహారాలు, ఆహార ప్రజాపంపిణీ వ్యవస్థ కమిటీకి చైర్మన్‌గా నియమించారు. డిఎంకె నేత తిరుచ్చి శివను పరిశ్రమల స్థాయి సంఘం, సమాజ్‌వాదిపార్టీ నేత రామ్‌గోపాల్‌యాదవ్‌ను వైద్యఆరోగ్యశాఖ స్థాయి సంఘంలోను చైర్మన్లుగా నియమించారు.

## తిరుమల వెళ్లేవారు నిబంధనలు తప్పక పాటించాలి: సీఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ టీటీడీ నిబంధనలను పాటించాలని కోరుతున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "ఎక్స్" వేదికగా విజ్ఞప్తి చేసారు.కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీవారి ఆలయం కోట్ల మంది హిందువుల అతిపెద్ద పుణ్యక్షేత్రం. ఈ దివ్యక్షేత్రం మన రాష్ట్రంలో ఉండడం మన అందరి అదృష్టం ఏడుకొండల వాడి పవిత్రతను కాపాడేందుకు, భక్తుల మనోభావాలను పరిరక్షించేందుకు మా ప్రభుత్వం ఎప్పుడూ అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది.

తిరుమల దర్శనానికి వెళ్లే ప్రతి భక్తుడు అత్యంత నియమనిష్టలతో శ్రద్ధాసక్తులతో స్వామివారిని కొలుస్తారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే ఈ క్షేత్ర పవిత్రతను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ ఆలయ నియమాలను , ఆగమశాస్త్ర ఆచారాలను టీటీడీ నిబంధనలను తప్పక పాటించాలని కోరుతున్నాను. భక్తుల మనోభావాలకు ఆలయ ఆచారాలకు భిన్నంగా ఎవరూ వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.


THE GOVERNMENT OF BODOLAND
Results of 27/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 594899
2nd Prize Rs.7000/- 12753
3rd Prize Rs.3500/-
09893 51177 51604 63463 69102
74263 76342 83514 90902 96990
4th Prize Rs.200/-
0076 0737 2939 4711 6131
6573 6599 6880 7273 8771
5th Prize Rs.100/-
0598 0699 2526 4761 5409
6369 7448 8758 9008 9093
6th Prize Rs.50/-
0018 1722 3496 5228 7578 9032
0106 1772 3576 5439 7686 9067
0220 2178 3655 5541 7793 9341
0296 2181 3758 5645 7994 9387
0375 2232 3994 5709 8022 9428
0381 2255 4051 5858 8026 9479
0556 2276 4058 6017 8058 9577
0564 2340 4169 6220 8087 9612
0715 2632 4226 6229 8148 9616
0862 2714 4277 6433 8266 9667
0880 2894 4316 6670 8357 9681
0960 2926 4371 6693 8389 9753
1140 3058 4426 6754 8414 9775
1233 3137 4524 7103 8429 9821
1340 3155 4796 7169 8709 9835
1426 3371 4947 7390 8785
1667 3484 5041 7421 8972

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 358571
2nd Prize Rs.7000/- 01448
3rd Prize Rs.3500/-
03272 07441 12185 34291 34673
35026 44823 71765 78575 82945
4th Prize Rs.200/-
1212 1324 1485 2433 2920
3495 5177 7097 7874 8978
5th Prize Rs.100/-
1723 2549 3434 5896 5973
6255 6995 8274 8472 9901
6th Prize Rs.50/-
0330 2191 3823 5616 7391 8454
0560 2282 3941 5738 7393 8496
0634 2423 3982 5882 7486 8519
0685 2596 4096 6051 7488 8677
0931 2637 4173 6076 7591 8732
0965 2646 4245 6145 7613 8746
1062 2710 4426 6192 7668 8947
1088 2732 4472 6275 7834 9005
1096 2745 4500 6353 7957 9016
1123 2824 4524 6436 7973 9037
1235 2922 4551 6580 8057 9055
1370 2930 4584 6645 8255 9246
1571 2990 4755 6810 8326 9718
1733 3169 4854 6819 8337 9806
1813 3209 5014 6997 8349 9884
2021 3653 5321 7300 8411
2066 3821 5473 7359 8447

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 037052
2nd Prize Rs.7000/- 63497
3rd Prize Rs.3500/-
25588 27687 35103 48822 53362
60163 76341 77074 80652 88901
4th Prize Rs.200/-
0684 1244 1656 2861 5670
5970 7997 8776 8848 9998
5th Prize Rs.100/-
1084 2505 3243 3712 4048
6515 6651 7061 7151 9147
6th Prize Rs.50/-
0391 2161 3809 5861 7548 8732
0411 2243 3938 5918 7787 8779
0547 2351 4059 6074 7865 8780
0654 2514 4165 6106 7962 8824
0775 2712 4219 6143 7973 8864
0790 2777 4429 6264 7977 9074
0819 2806 4645 6324 8125 9086
1239 2913 4699 6434 8172 9265
1303 2968 4723 6478 8333 9278
1368 3054 5285 6553 8338 9384
1399 3056 5329 6736 8348 9586
1521 3077 5434 6746 8393 9623
1643 3087 5492 6884 8517 9829
1665 3128 5524 6931 8548 9836
1748 3324 5572 7056 8570 9876
1988 3373 5727 7319 8592
2137 3593 5857 7533 8707

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 495129
2nd Prize Rs.7000/- 30609
3rd Prize Rs.3500/-
15386 21173 35379 37971 50192
63953 63962 85174 85472 87026
4th Prize Rs.200/-
3271 3341 3520 3721 4604
4915 6092 6634 9191 9441
5th Prize Rs.100/-
0387 1560 2433 5855 6506
6884 8113 8319 9519 9671
6th Prize Rs.50/-
0182 1970 4040 5378 7126 8252
0202 1981 4187 5465 7136 8298
0276 2100 4277 5712 7227 8398
0313 2307 4313 5903 7273 8446
0672 2550 4319 5964 7290 8650
0684 2637 4452 6122 7384 8795
0985 2750 4489 6171 7389 8867
1400 2813 4500 6205 7450 9006
1433 3304 4625 6280 7524 9079
1477 3421 4635 6356 7549 9229
1516 3430 4667 6553 7580 9320
1524 3479 4702 6668 7647 9340
1559 3480 4713 6829 7783 9475
1716 3495 4738 6860 7938 9796
1804 3600 4886 6939 7955 9911
1806 3951 4895 6989 8005
1850 3979 4907 7052 8013

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 372765
2nd Prize Rs.7000/- 67410
3rd Prize Rs.3500/-
17733 18232 20761 32428 37678
56001 58616 65150 70829 96477
4th Prize Rs.200/-
1272 1469 3367 6648 6996
7045 8524 8981 9220 9489
5th Prize Rs.100/-
1009 2485 3210 4632 5473
7132 7740 8479 8712 9277
6th Prize Rs.50/-
0018 1765 3491 4801 7270 8615
0165 1950 3570 5035 7337 8854
0289 2091 3579 5049 7390 8877
0491 2463 3582 5327 7505 8878
0647 2516 3633 5385 7620 8933
0679 2979 3756 5485 7662 9004
0766 2989 3761 5511 7857 9046
0772 2995 4038 5514 7909 9086
0790 3101 4266 5639 7917 9145
0819 3121 4278 5721 8057 9239
1232 3194 4570 5941 8100 9264
1321 3262 4625 6377 8101 9634
1453 3279 4668 6467 8150 9765
1522 3300 4728 6691 8190 9814
1531 3307 4733 6905 8263 9846
1677 3361 4740 7040 8416
1731 3456 4755 7264 8597

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 526106
2nd Prize Rs.7000/- 37868
3rd Prize Rs.3500/-
17454 28214 35273 51385 61792
68764 73693 78878 81755 97702
4th Prize Rs.200/-
1182 2135 2201 3695 4534
5611 6094 6571 7966 8802
5th Prize Rs.100/-
0341 2340 4127 4724 4987
5737 6193 7134 7774 9755
6th Prize Rs.50/-
0125 1881 4623 5499 6848 8934
0453 2097 4718 5558 6935 8953
0565 2187 4798 5632 6977 9022
0695 2266 4802 5643 7248 9178
0741 2438 4815 5664 7322 9198
0842 2445 4976 5749 7328 9229
1038 2488 5066 5778 7512 9469
1048 2530 5090 5880 7737 9720
1168 2784 5097 5998 7762 9739
1211 3147 5188 6068 7817 9823
1236 3273 5196 6171 7824 9902
1282 3312 5198 6224 8065 9927
1438 3496 5204 6299 8076 9941
1486 4044 5263 6334 8470 9947
1489 4082 5359 6453 8524 9989
1525 4194 5430 6471 8607
1733 4438 5463 6645 8643



THE GOVERNMENT OF BODOLAND
Results of 27/09/2024
M.R.P. ₹.2/-



ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 667719
2nd Prize Rs.7000/- 78159
3rd Prize Rs.3500/-
00025 18808 37895 46016 65388
73797 79541 82683 86823 96524
4th Prize Rs.200/-
0781 0807 2957 3423 4519
7022 7804 9073 9346 9454
5th Prize Rs.100/-
0679 0948 2268 2706 3152
7496 7530 7740 7887 7891
6th Prize Rs.50/-
0060 1626 3358 5271 6622 8386
0065 1739 3381 5410 6708 8637
0079 2086 3616 5417 6851 8721
0134 2226 3741 5426 6998 8846
0354 2368 3834 5510 7089 8956
0458 2537 3919 5624 7100 9112
0466 2676 4223 5709 7173 9174
0725 2753 4280 6056 7226 9210
0812 2789 4341 6108 7345 9407
0839 2847 4470 6223 7445 9438
0952 2888 4773 6362 7513 9626
1035 2994 4777 6416 7556 9786
1181 3010 4974 6479 8018 9800
1272 3060 5005 6489 8078 9837
1427 3144 5012 6568 8148 9894
1439 3210 5089 6578 8181
1475 3229 5230 6608 8329

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 547650
2nd Prize Rs.7000/- 31328
3rd Prize Rs.3500/-
03790 11581 18124 21856 41617
50331 53490 57985 63549 75722
4th Prize Rs.200/-
0443 1251 2231 4627 5405
5776 6604 6743 6823 8060
5th Prize Rs.100/-
0129 2232 4362 4698 5311
5327 7034 7701 8470 8986
6th Prize Rs.50/-
0196 2169 3369 5383 7153 8974
0278 2238 3721 5567 7295 8978
0320 2287 3784 5611 7405 9047
0361 2299 3876 5656 7508 9088
0365 2437 3904 5883 7532 9117
0395 2514 3956 6089 7707 9134
0553 2693 3971 6265 7724 9189
0622 2716 3982 6275 7810 9310
0632 2725 4106 6378 7884 9420
0872 2777 4254 6558 8013 9681
1288 2855 4401 6606 8091 9848
1367 2882 4502 6641 8107 9881
1469 2922 4661 6916 8877 9886
1579 2923 4673 7022 8928 9931
1628 3021 5118 7110 8968 9944
1811 3028 5204 7124 8970
1881 3355 5216 7140 8972

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 566679
2nd Prize Rs.7000/- 98204
3rd Prize Rs.3500/-
04967 15567 19737 54872 61936
71417 77084 88786 91619 94310
4th Prize Rs.200/-
0348 2188 2664 3036 4314
5151 6421 6464 8053 8685
5th Prize Rs.100/-
0048 1363 2847 3328 3628
3694 4562 7357 7622 8779
6th Prize Rs.50/-
0271 1414 3520 4989 6685 8550
0337 1565 3710 5020 6881 8556
0471 1766 3730 5021 6981 8858
0489 1785 3811 5129 7012 8866
0511 1906 3812 5427 7144 8943
0677 1919 3912 5525 7183 9243
0891 2496 3922 5768 7191 9309
1015 2527 3961 5776 7223 9322
1054 2533 3972 5786 7541 9626
1117 2652 3996 5940 7551 9655
1127 2748 4156 6056 7656 9746
1160 2787 4274 6078 7876 9832
1185 3031 4349 6140 8021 9854
1186 3303 4390 6416 8097 9922
1200 3348 4459 6448 8341 9992
1284 3426 4550 6449 8472
1287 3467 4690 6661 8546

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 738471
2nd Prize Rs.7000/- 21544
3rd Prize Rs.3500/-
04547 23580 34057 39229 43281
48355 58587 76385 90703 94880
4th Prize Rs.200/-
1222 2970 3086 4707 5525
5747 6410 8612 9329 9834
5th Prize Rs.100/-
1823 2870 3263 3295 4183
5613 6534 7160 8208 8486
6th Prize Rs.50/-
0150 1659 4054 4924 6531 8946
0194 1691 4130 5101 6674 8992
0249 1975 4145 5146 6863 9125
0259 2121 4154 5253 6875 9133
0382 2193 4176 5392 6951 9183
0530 2454 4185 5498 7013 9220
0542 2697 4249 5619 7233 9444
0648 2844 4262 5644 7467 9481
0672 2972 4263 5771 7555 9586
0858 3144 4306 5779 7619 9587
1040 3166 4351 6076 7902 9599
1148 3222 4393 6087 8116 9719
1223 3387 4535 6334 8228 9740
1300 3482 4556 6466 8540 9893
1334 3755 4618 6467 8808 9931
1360 3928 4668 6507 8844
1379 3978 4888 6515 8882

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 929838
2nd Prize Rs.7000/- 53232
3rd Prize Rs.3500/-
18445 29322 31280 42879 64275
75281 86303 86825 97373 97966
4th Prize Rs.200/-
0142 1150 1157 1525 3115
3247 4766 5469 8266 8998
5th Prize Rs.100/-
0348 0617 2180 4423 6877
7208 7251 7486 7930 8708
6th Prize Rs.50/-
0113 1835 3152 4446 6304 8435
0186 1999 3153 4578 6307 8502
0292 2132 3282 4582 6327 8656
0534 2141 3408 4674 6470 8699
0798 2243 3450 4839 6581 8833
0904 2286 3486 4931 6619 8841
1122 2327 3548 5328 6743 8853
1256 2364 3613 5430 6752 9092
1291 2409 3651 5452 7060 9220
1403 2437 3657 5524 7420 9443
1480 2556 3660 5700 7776 9449
1565 2710 3889 5897 7813 9490
1619 2770 3909 5917 7886 9519
1632 2859 3939 5999 7910 9702
1749 2888 4287 6114 8000 9969
1774 2921 4372 6193 8192
1785 3082 4381 6294 8343

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 417189
2nd Prize Rs.7000/- 28826
3rd Prize Rs.3500/-
17993 28126 39465 41707 52966
63376 74447 85533 96512 96863
4th Prize Rs.200/-
0060 1287 2127 3419 3527
4457 5055 5655 5968 8032
5th Prize Rs.100/-
0098 1076 1203 2852 4770
5608 6053 6375 7144 8592
6th Prize Rs.50/-
0102 1593 3924 5079 6529 7877
0139 1617 3938 5111 6719 8059
0310 2157 3997 5213 6885 8165
0379 2377 4080 5417 7107 8240
0386 2486 4114 5498 7188 8298
0451 2638 4149 5543 7206 8437
0595 2920 4196 5667 7222 8516
0754 2925 4271 5741 7422 8537
0788 3031 4313 5800 7499 8738
0856 3045 4318 5808 7505 9023
1103 3049 4568 6042 7509 9073
1208 3141 4791 6070 7518 9162
1399 3361 4797 6076 7562 9295
1453 3458 4951 6110 7582 9304
1475 3460 5023 6147 7625 9827
1482 3517 5028 6177 7628
1569 3799 5060 6241 7806


## పర్యాటక ప్రాంతాలుగా అన్ని కీలక దేవస్థానాలు

>>క్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. త్వరలో కొత్త చట్టాన్ని కుడా తీసుకోస్తా మన్నారు.దీని ప్రకారం ఎవరు ఏ ప్రార్ధనాల యాలకు వెళ్ళినా అక్కడి సాంప్రదాయలు, గౌరవించాల్సి ఉదేన్నాచు. మాజీ ముఖ్యమంత్రినే తిరుమలకు రానివ్వకుంటే దళితులను రానిస్తారా ? అంటూ ప్రశ్నించారన్నారు.తిరుమల వెళ్ళడం ఇష్టం లేక వివిధ రకాలుగా బురద జల్లుతున్నారు.జగన్ చెప్పే మాటలకు విశ్వసనీయత ఉందడదన్నారు.4 ట్యాంకులు నెయ్యిని వాడకుంటే సంతోషించేవాడినన్నారు." ఇంట్లో పూజ చేసినా పవిత్రమైన భావంతో చేస్తాం, దేవుని దగ్గర చౌక నెయ్యితో ప్రసాదం చేసారు.చెప్పినా వినకపోతే ఎన్‌డీడీబీకి పంపించామన్నారు. తిరుమలకు పంపిన నెయ్యిలోయానిమల్ ఎఫ్యాట్ కుడా ఉందని వాళ్లు సర్టిపై చేసారు.ఆ విషయం నేను చెప్పపోతే వెంకటేశ్వరస్వామికి ద్రోహం చేసిన వ్యక్తిని అవుతాను.అందుకే ప్రజలకు చెప్పాను.భవిష్యత్తులో వెంకటేశ్వరస్వామి వద్ద కానీ,దేవాలయంలోగాని, అపచారాలు చేయకుండా చూసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని పవిత్ర,స్వచ్ఛత మనం కాపాడకుంటే అవే మనల్ని కాపాడుతాయన్నారు. నాకు బాగా నచ్చిన పుణ్యక్షేత్రాల్లో పుట్టపర్తి ఒక్కటన్నారు.పుట్టపర్తి సాయిబాబా కుడా ఎన్నో సేవా కార్యక్రమాలు ట్రస్టు ద్వారా చేసారు.విజయవాడకు వరదలోస్తే రూ.425 కోట్లు వచ్చాయి. నా చరిత్రలో చాలా సంక్షోభాలు చూసాను,ఈ సారి ప్రజలు స్పూర్తితో,నమ్మకంతో ముందుకు వచ్చారన్నారు. ప్రపంచ పర్యాటక రంగంలో అగ్రభాగన ఆంధ్రప్రదేశ్‌ను నిలునుతామన్నారు.పర్యాటక రంగ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏపీని మంచి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామన్నారు. విశాఖ, విజయవాడ, తిరుపతితో పాటు అరు.లంబసింగితో పాటు మన ప్రాచీన ప్రసిద్ధ ప్రదేశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామన్నారు.జిల్లా కలెక్టరు జి.సృజనతదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యమ్రంలో పర్యాటక శాఖ విశేష సేవలు అందిస్తున్న అధికారులను, సంస్థలను ఏపీ సీఎం చంద్రబాబు ఘనంగా సన్మానించారు. పర్యాటక దినోత్స వం సంద ర్భంగా పలు కళా ప్రదర్శనలను చేసిన వివిధరంగా కళాకారులను సీఎం చంద్రబాబు సత్కరించారు.

## ఆరు అంశాలపై కర్ణాటకతో ఒప్పందం

>>ఈ భేటీలో రెండు రాష్ట్రాల అటవీ శాఖ ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. అనంతరం మీడి యాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్తూరు, మన్యం. విజయనగరం పార్వతీపురం జిల్లాల్లో పంటపొలాలపై ఏనుగుల దాడిఅంశాలు మా దృష్టికి మీడియా తీసుకొచ్చింది. పంటపొలాల పై ఏనుగుల దాడి అంశంలో కర్ణాటక నుంచి సహాయం అందుతుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య చెప్పారు. రెండు రాష్ట్రాల మధ్య దేశంలోనే ఇలాంటి ఎంఓయూ గతంలో జరగలేదు పవన్ కల్యాణ్, ఏపీ కర్ణాటక మధ్య ఆరు అంశాలపై ఒక కీలక నిర్ణయం తీసుకున్నాం అని వెల్లడించారు. ఏనుగులకు మనుషులకు మధ్య ఎలా ఉండాలి అనే అంశం. మావటీలకు కావటీలకు శిక్షణ, కుంకీ ఏనుగులను ఏపీకి తరలింపు, ఏనుగుల శిబిరాల సంరక్షణ, ఆహారం , ఎర్రచందనం, శ్రీగంధం సమస్యలకు జాయింట్ టాస్క్ ఫోర్స్,అడవులలో ఏం జరుగుతుందో రియల్ టైంలో తెలిసేలా ఐటీ అభివృద్ధి. ఇక ఎకో టూరిజంను అభివృద్ధి చేయడంలో కర్ణాటక తీసుకొచ్చిన విధానాలు ఏపీకి వచ్చేలా నిర్ణయం తీసుకున్నట్లు పవన్ వెల్లడించారు. రెండు రాష్ట్రాల పీసీసీఎఫ్ లు కలిసి పనిచేస్తాయి. పార్టీల పరంగా కర్ణాటక, ఏపీ ప్రభుత్వాలు వేరైనా ప్రజల కోసం కర్ణాటక ప్రభుత్వం ముందుకొచ్చింది. వంద కోట్ల విలువైన ఎర్రచందనం కర్ణాటకలో పట్టుకున్నారు. ఎర్రచందనం స్మగ్లర్లు తమిళనాడు నుంచి ఎక్కువగా వస్తున్నారని పేర్కొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలకు సిద్ధం: మంత్రి నిమ్మల

>>త్తారు. వైకాంగ్రెస్‌పార్టీ పాలన రైతులకు శాపంగా మారిందన్నారు. నేడు రైతుల ప్రాతినిథ్యంతో ఇరిగేషన్ శాఖ పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రతి చివరి ఎకరం వరకు సాగు నీరు అందేలా సాగు నీటి సంఘాల ప్రాతినిథ్యంతో ఇరిగేషన్ శాఖ ప్రణాళికాబ్దంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు.

**సాగు నీటి సంఘాల ఎన్నికలకు ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం:** సాగు నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. భారీ,మధ్య,చిన్న నీటి పారుదల శాఖల ప్రాజెక్టుల వారీగా సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరుగనున్నాయి. సాగునీటి సంఘాల ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ కమీషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. ప్రాజెక్టుల పరిధి ఆధారంగా ఓటర్ల జాబితాను సవరించాలని అధికారులకు సూచించింది. ఆయకట్టు, డిస్ట్రిబ్యూటర్‌లు, ప్రాజెక్టుల పరిధిలో కొత్తగా వచ్చిన ప్రాంతాలను కలిపి ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించింది.

## గనుల శాఖ మాజీ డైరెక్టర్‌కు జ్యుడీషియల్ రిమాండ్

>>ఆయననిబంధనలకు విరుద్ధంగా ప్రయోజనంకల్పించారనే ఆరోపణలు కీలకంగా ఉన్నాయి. ఈ నెల 11న అతడిపై కేసు నమోదు చేసిన అధికారులుతాజాగా అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. దీంతో కోర్టు ఆయనకు రెండు వారాల పాటు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.



శుక్రవారం న్యూఢిల్లీలో ప్రపంచ పర్యాటక దినోత్సవాలను ప్రారంభిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

## లడ్డూ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు డిక్లరేషన్ వివాదం: వైఎస్ జగన్

**విజయవాడ సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** దైవ దర్శనానికి వెళ్తామంటే అడ్డుకునే ప్రయత్నం చేయడం దేశంలో ఎప్పుడూ జరిగి ఉండదని అని వైకాంగ్రెస్ పార్టీ అదినేత,మాజీ సీఎం వైఎస్ జగన్ అన్నారు. తిరుమల పర్యటన రద్దుపై తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ తిరుమల పర్యటనకు అనుమతి లేదని మా పార్టీ నేతలకు పోలీసులు నోటీసులు ఇస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు గతంలో ఎప్పుడూ చూడలేదు. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భాజపా శ్రేణులకు రప్పిస్తున్నారు. లడ్డూల అంశాన్ని పక్కదారి పట్టించేందుకు డిక్లరేషన్ అంశాన్ని తీసుకొచ్చారు. తిరుమల లడ్డూపై చెప్పినవన్నీ అబద్దాలని రుజువులు కనిపిస్తున్నాయి. సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి అసత్యాలు చెబుతున్నారు. తిరుమల పవిత్రతను, శ్రీవారి ప్రసాదాన్ని రాజకీయం చేస్తున్నారు అని జగన్ ఆరోపించారు. జంతువుల కొవ్వుతో ప్రసాదాలు చేశారని అబద్దాలు చెబుతున్నారు. అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆధారాలు చూపిస్తాం. తితిదేలో 6 నెలలకు ఒకసారి టెండర్లు పిలవడం దశాబ్దాలుగ జరుగుతున్నదే. తక్కువ రేటుకు కోట్ చేసిన వారికి తితిదే టెండర్ ఖరారు చేస్తుంది. దశాబ్దాలుగా జరుగుతున్న కార్యక్రమాన్ని వివాదాస్పదం చేస్తున్నారు. క్వాలిటీ చెక్ చేయించాకే వాహనాలు వస్తాయి. తితిదే కూడా క్వాలిటీ చెక్ చేస్తోంది. పరీక్షలో విఫలమైన వాహనాలను వెనక్కి పంపడంసాధారణం. గతంలో తెదేపా హయాంలో కూడా కొన్ని ట్యాంకర్లను వెనక్కి పంపించారు. కల్తీ ప్రసాదాలను భక్తులు తిన్నట్టుగా దుష్ప్రచారం చేస్తున్నారు. తితిదే బోర్డు సభ్యులుగా తీసుకోవాలని కేంద్రం సీఎంలు సిఫారసు చేస్తారు. తితిదే బోర్డు సభ్యులు ప్రముఖులు పారదర్శకంగా పనిచేస్తారు అని జగన్ అన్నారు. తప్పు చేసుందుకు అవకాశం లేనివ్యవస్థలో తితిదేలో ఉంది. మా హయాంలోనూ 18 సార్లు నెయ్యి ట్యాంకర్లను వెనక్కి పంపాం. శ్రీవారి ప్రసాదాల్లో వాడని నెయ్యిని వాడినట్లు ఎందుకు అంటున్నారు. అప్పుడప్పుడు నమూనాలను సీఎఫ్‌టీఆర్ఐ మైసూర్‌కు పంపిస్తారు. ఇప్పుడు నమూనాల పరీక్షకు మొదటిసారిగా గుజరాత్‌కు పంపారు. గుజరాత్ నుంచివచ్చిన నివేదికను తెదేపా కార్యాలయం రిలీజ్ చేసింది. రహస్య నివేదిక అయితే తెదేపా ఆఫీసు నుంచి ఎలా బయటకు వస్తుంది? ట్యాంకర్లలో వచ్చిన నెయ్యిని వాడలేదని తితిదే ఈవో చెప్పారు. సెప్టెంబరు 22న తితిదే ఈవో ప్రభుత్వానికి లేఖ పంపారు. తితిదే ఈవో పలుమార్లు చెప్పినా వినకుండా సీఎం మళ్లీ అబద్దాలు చెప్పారు. రాజకీ యంగా లబ్ది పొందేందుకే ఇలా అబద్దాలు ఆడుతున్నారు. తిరుమల ప్రసాదాలపై ఇలా దుష్ప్రచారం చేయడం అపవిత్రత కాదా? అని జగన్ ప్రశ్నించారు.

## జగన్ తిరుమల పర్యటన రద్దు

>> తిరుపతి జిల్లాలో వైసిపి శ్రేణులను పోలీసులు గృమనిర్భందం చేయడం తెలిసిందే. దీంతో పార్టీ శ్రేణులను ఇబ్బందిపెట్టారనే అంశంతో జగన్ తిరుమలకు రావాల్సి ంది రద్దుచేసుకున్నారు. వైసిపి అధినేత .మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం తిరుమల పర్యటన ఉన్నందున డిక్లరేషన్‌లో సంతకం చేయాల్సి న అవసరం లేదని మాజీ టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆయన ఎందుకు సంతకం చేయాలని కూటమి నేతలను ప్రశ్నించారు.ఈ అంశంపై టిటిడి అధికారులు ఎటువంటి ప్రకటన చేయలేదని ఆయన అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. డిక్లరేషన్‌పై జగన్ ఎందుకు సంతకం పెట్టాలని భూమన ప్రశ్నించార. సంతకం చేయకుండానే ఆలయంలోనికి వెళ్ళి స్వామివారిని దర్శనం చేసుకుంటామని, ఎవరు అడ్డుకుంటారో చూస్తామని అన్నారు. మరోవైపు చివరి క్షణంలో జగన్ తిరుమలకు రావాల్సి ంది రద్దు చేసుకున్నారు.

## భారీ పెట్టుబడులు

>> ఆదేశించారు. ప్రస్తుత పారిశ్రామిక విధానంలో అందిస్తున్న విద్యుత్‌సబ్సి డీ, జీఎస్టీ తిరిగి చెల్లింపు ఇతర, రాయితీలు కొనసా గించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమా చారం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు ప్రాధా న్యత కల్పించాలని ప్రభుత్వం భావిస్తోందని ముఖ్య మంత్రి స్పష్టం చేసారు.

## జగన్ రాకముందే తిరుమలలో డిక్లరేషన్ బోర్డులు

>> అమలుచేస్తోంది. ఈ నిబంధనలు తిరుమల ఆలయంలో అమలవుతున్నట్లు గతంలో ప్రధాన అతిధిగృహాల వద్ద, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ లలోనికి ప్రవేశించడానికి ముందు బోర్డులు ఉండేవి. ఈ డిక్లరేషన్ అంశం బోర్డు ఇప్పుడు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్-1లోనే ఉందనేది టిటిడి వర్గాల సమాచారం. ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రపంచంలోని ఇతర దేశాల ప్రధానులు, దేశ అధ్యక్షులు హిందూయేతరులు తిరుమలకు వచ్చినపుడు ఖచ్చితంగా హిందూ మతంపై విశ్వాసం ఉందని, శ్రీవేంకటేశ్వరస్వామి వారి పై నమ్మంతో దర్శనానికి వచ్చామని స్వయంగా ప్రముఖులు ఈ డిక్లరేషన్‌ను సంబంధిత టిటిడి అధికారులకు ఇస్తారు. ఇలా ఈ సాంప్రదాయం ఎప్పుడో తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాటైనప్పటినుండి అమలవుతోంది. మన దేశంలోని ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు హిందూయేతరులు ఎవరైనా తిరుమలకు వచ్చినా ఆ సమయంలో ఈ డిక్లరేషన్ ఇవ్వడం అనేది సాధారణమైన విషయం. మరీ ఇప్పుడు వైసిపి అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విషయంలో అధికార ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు హిందూయేతరులు డిక్లరేషన్ అంశాన్ని మరింత పటిష్టం చేశారు. ఎవరైనా తిరుమలకు వస్తే ఇలా చేయాల్సి ందేనని టిటిడి అధికారులకు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ అన్యమతస్థుడని, హిందూయేతర మతానికి చెందినవాడని ప్రస్తుత కూటమి ప్రభుత్వం పెద్దగా తెరపైకి తీసుకువచ్చింది. ఈ నేపథ్యంలో తిరుమలకు రావాల్సి న జగన్ నుండి ఖచ్చితంగా డిక్లరేషన్ తీసుకోవాలనేది ఆదేశాలు. టిటిడిలో మళ్ళీ డిక్లరేషన్ అంశం బహిరంగంగా చర్చనీయాంశంగా మారింది.

గత ఐదేళ్ళలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు స్వామివారికి ఐదేళ్ళు పట్టువస్త్రాలు తీసుకువచ్చి సమర్పించారు. పలు సందర్భాల్లో తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అంతేగాక గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నసమయంలో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి అనేక సందర్భాల్లో తిరుమలకు రావడం, శ్రీవారిని దర్శించుకోవడం, పట్టువస్త్రాలు సమర్పించడం జరిగింది. అయితే అంతకాలం డిక్లరేషన్ అంశం పెద్దగా చర్చకు రాలేదు. ఇప్పుడు గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో, లడ్డూల తయారీ నెయ్యిలో జంతువుల కొవ్వు నూనె వాడారనే దుమారం రేపిన సమయంలో జగన్ తిరుమలకు వస్తే ఆయన అన్యమతస్థుడని,డిక్లరేషన్ ఇవ్వాలని కీలకంగా మారింది. ఉన్నఫళంగా తిరుమలలో టిటిడి అధికారులు వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్ లవద్ద, ఏటిసి సర్కిల్, గోకులం గెస్ట్ హౌస్‌వద్ద ,ఆలయం ప్రాంతంలో డిక్లరేషన్ బోర్డులు ఏర్పాటు చేశారు. అన్యమతస్థులు తిరుమలకు వచ్చినపుడు పాటించాల్సి న నియమ నిబంధనలను ఈ బోర్డులో పొందుపరిచారు. మరీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలను టిటిడి అమలు చేసిందని పలువురు భక్తులు చర్చించుకోవడం విశేషం.

## బాలినేనికి జనసేన బలమైన స్థానమేనా?

>> తొలగించారు. పవన్ కళ్యాణ్ బొమ్మను మాత్రం అలాగే వదిలేశారు. దీంతో జనసేన, టీడీపీ కార్యకర్తల మధ్య కనిపించని ఉద్రిక్తత చోటుచేసుకుంది. బాలినేని శ్రీనివాసరెడ్డి బుధవారం ఒంగోలు ఎస్పీ దామోదర్‌ను కలిసి ఫ్లెక్సీలను చించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఘర్షణ వాతావరణం లేకుండా చూసుకుంటానని ఎస్పీ ఇచ్చిన ఆదేశంతో బాలినేని అక్కడి నుంచి వచ్చారు. బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలో చేరుతున్న సందర్భంగా తన బలంఏమిటో చూపించేందుకు పవన్ అంగీకరించకపోవడంతో కొద్ది రోజులు గ్యాస్ ఇచ్చి వైసీపీలో ప్రజాప్రతినిధులుగా ఉన్న చాలా మందిని ఒకే వేదికపై తీసుకువచ్చి జనసేనలో చేర్చుకునేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ విషయం త్వరలో పవన్‌కళ్యాణ్‌కు బాలినేని చెప్పనున్నారు. వైఎస్సా ర్‌సీపీలో ఇప్పటి వరకు ప్రకాశం జిల్లా రాజకీయాల్లో తిరుగులేని నాయకుడిగా ఎలా ఉన్నాడో, అలాగే జనసేనలో కూడా ప్రకాశంజిల్లాలో తిరుగులేని నాయకుడిగా ఉండగలడా అనే సందేహం పలువురిలో ఉంది. తనకు తాను మాత్రం జనసేనలో తిరుగులేని నాయకుడిగా ఉండగలడనే నమ్మకంతో ఉంటూ ఉన్నారు. చాలా కాలంగా పవన్ కళ్యాణ్‌తో బాలినేని శ్రీనివాసరెడ్డికి పరిచయం, స్నేహసంబంధాలు ఉన్నాయి. అందువల్ల బాలినేని అడిగిన పనులు కాదనడనే నమ్మకంతో బాలినేనిఉన్నారు. అందుకే బాలినేని జనసేనను ఎంచుకున్నారు.

ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో జనసేన పార్టీకి బాలినేని మాది రిగా జనాధారణ ఉన్న నాయకుడు లేడు. ఈయ నకుజిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ నాయ కులతో సత్స బంధాలు ఉన్నాయి. ఇవి తన రాజకీయ బలాన్ని పెంచుకునేందుకు ఉప యోగ పడుతుందని చెప్పవచ్చు.

## వారం - వర్జ్యం

తేది : 28-09-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
ఏకాదశి మ.2.50
ఆశ్లేష రా.3.37
వర్జ్యం : మ.3.21-5.06
దు.ఉ.6.05-7.41
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలలో సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు. గృహ యోగం.

**వృషభం :**జీవితభాగస్వామి సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. శుభవార్తలు వింటారు.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**కర్కాటకం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**సింహం:** ఆరోగ్య, వాహనాల విషయాలలో మెలకువ చాలా అవసరం. ఉద్యోగులకు పదోన్నతి అవకాశాలు.

**కన్య :** ఏపని చేపట్టినా విజయవంతంగా పూర్తిచేస్తారు. విలువైన వస్తు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

**తుల :**బంధువుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** వైద్య, విద్య రంగాలలో వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**ధనుస్సు:** సంఘంలో ప్రత్యేక గుర్తింపుపొందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపందాలుస్తాయి.

**మకరం:** జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందిస్తారు. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**కుంభం:** పారిశ్రామిక, వైద్య రంగాలలోని వారికి విదేశీ పర్యటనలువుంటాయి. ఉద్యోగ యత్నాలు కలిసివస్తాయి.

**మీనం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సోదరుల నుండి ధనలాభాం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

28-9Pg3exHMNWJQEK.qxd:28-9Pg3exHMNWJQEK.qxd 1/1/02 6:45 AM Page 1





గంధోత్సవం మెరవణి జరుగుతున్న దృశ్యం

## కన్నుల పండువగా ఉరుసుమహోత్సవం :గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలోని జీవనది స్వర్ణముఖి నదీ తీరాన వెలసిన సయ్యద్ జంలేపీర్‌షావలి అల్లాహ్ వారి వార్షిక గందోత్సశం కన్నుల పండువగా సాగుతుంది. శుక్రవారం గంధం మెరవణి అంగరంగవైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి దర్గా వద్ద అతిథులు దర్శించుకున్నారు. స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి బాబాకు భక్తి శ్రద్ధలతో పూల దుప్పటిని నైవేద్యం మితాయిలను అందించారు. వలీఅల్లాహ్‌ను మొక్కుకున్నారు. కాగా రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. శుక్రవారం రాత్రి ముజావర్ (గురువుల) ఇంటి నుంచి కన్నుల పండువగా మెరవణి నిర్వహించారు. ప్రధాన గురువు సయ్యద్ జహంగీర్ వారి కుటుంబసభ్యులు సయ్యద్ అహమ్మద్, బాబాఫరీద్‌లు వెంటరాగా గంధం మెరవణి సాగింది. గ్రామోత్సవాన్ని కమిటి సభ్యులు ఒరుగంటి నాగేశ్వరరావు, జమ్మద్‌బాషా,రాజేశ్వరరావు వారి సహచరులు హాజరు కాగా ఉత్సవం అంగరంగవైభవంగా ముందుకు సాగింది.

## 57 రెవెన్యూ డివిజన్లకు కొత్త ఆర్డీవోలు

**విజయవాడ సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రెవెన్యూశాఖలో భారీ ప్రక్షాళనకు ప్రభుత్వం అడుగులు ప్రారంభించింది. రాష్ట్రంలో రెవెన్యూ శాఖలో అక్రమాలు,అవినీతి పెరిగిందని స్వయంగా ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లు ఆరోపించారు. వారు ప్రకటించినట్లుగానే రెవెన్యూ శాఖలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రెవెన్యూ పరిధిలోని వివిధ కార్యాలయాలపై ప్రభుత్వం కీలకంగా దృష్టి పెట్టింది. ఆ దిశలో బదిలీలు,పోస్టింగులు ఇస్తోంది,. రాష్ట్రవ్యాప్తంగా 77 రెవెన్యూ డివిజన్లు ఉండగా , 57 డివిజన్లకు ఆర్డీవోలను నియమిస్తూ ఉత్తర్వులిచ్చింది. ఇప్పటికే ఆర్డీవోలుగా పనిచేస్తున్న 27 మందికి వేరే డివిజన్లలో పోస్టింగులు ఇవ్వగా , 30 మందిని సాధారణ పరిపాలనశాఖలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. అప్రాధాన్య స్థానాల్లో నియమితులైన పలువురుకి ఆర్డీవోలుగా పోస్టింగులు దక్కాయి.


# వరద బాధితులకు రూ.20కోట్లు

## విరాళం అందించిన రిలయన్స్ ఫౌండేషన్

**విజయవాడ,ఆగస్టు27 ,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇటీవల కురిసిన కుండపోత వర్షాలు,వరదలతో ఇబ్బందులు పడిర ఆంధ్రప్రదేశ్‌కు రిలయన్స్ ఫౌండేషన్ సాయం చేసేందుకు ముందుకు వచ్చింది. తన వంతుగా సీఎం సహయనిధికి రూ.20కోట్లు సాయాన్ని అందజేసింది.ఈ మేరకు రిలయన్స్ సంస్థ ప్రతినిధులు పీఎంఎస్ ప్రసాద్, పీవీఎల్ మాధవరావు సీఎం చంద్రబాబును కలిసి చెక్కును అందజేసారు.ఈ సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నీతా అంబానికి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.వరద బాధితుల కోసం భారీగా విరాళాలే అందుతున్నాయి.విజయవాడకు చెందిన బాలుడు కోడె శ్రీకరణ్ తాను నాలుగేళ్ళగా కిడ్డి బ్యాంకులో దాచుకున్న సొమ్ము రూ.10వేలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేసారు.ఆ బాలుడిని చంద్రబాబు ముద్దాడారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఆయన తనయుడు మంచు విష్ణులు రూ.25లక్షల చెక్కును శ్రీవిద్యానికేతన్ ఎద్యుకేషనల్ ట్రస్టును అందించారు.సీఎం నారా చంద్రబాబు నాయుడుకు రూ.71.50లక్షల చెక్కును బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన( రావ్ వెంకటవ్వే,చలపతికుమార కృష్ణరంగారావు), సుజయ్‌కృష్ణలు అందజేసారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రూ.1కోటి చెక్కును అందజేస్తున్న సాగర్ గ్రంధి ఎక్స్‌పోర్ట్సు ప్రైవేటు లిమిటెడ్ ఎండీ జీ.గ్రంధి చెల్లారావ్‌లు అందజేసారు.ఎల్జీ పాలిమర్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ప్రతినిధి కె.రానా తదితరులు విరాళాలు అందించారు.



చంద్రబాబుకు రూ.25లక్షల విరాళం అందిస్తున్న నటులు మాజీ ఎంపీ మోహన్‌బాబు,మా అధ్యక్షుడు మంచు విష్ణు



చంద్రబాబునాయుడికి రిలయన్స్ పౌండేషన్ ప్రతినిధులు రూ.20కోట్లు విరాళం అందిస్తున్న దృశ్యం

# వందేళ్ల క్రితమే క్రిస్టియన్ మతాన్ని స్వీకరించిన వైఎస్ జగన్ కుటుంబం

### - వైఎస్ విమలమ్మ బయోగ్రఫీలో వెల్లడి - సోనియా, ఫరూక్ అబ్దుల్లా, కలాంలు సంతకాలు చేశారు - జగన్ హిందువైతే స్వామివారికి తలనీలాలు సమర్పించాలి:ఆనం వెంకటరమణారెడ్డి

**నెల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త-వైద్యం :** వైఎస్ కుటుంబం 1929 లోనే క్రిస్టియన్ మతాన్ని స్వీకరించిందని స్వయానా రాజశేఖర్‌రెడ్డి తాత అయిన వైఎస్ వెంకటరెడ్డి ఆయన మనువరాలు, వైఎస్ విమలమ్మ తన బయోగ్రఫీలో రాసి ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణ రెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని తెలుగు దేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ వెంకటరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి జేజి తాత అవుతాడని అన్నాడు. ఈ వెంకట్‌రెడ్డి అప్పట్లో ఒక ఫ్యాక్షనిస్టు 1925లో క్రిస్టియానిటీ పుచ్చుకున్నాడని, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తల్లి జయమ్మ కూడా క్రిస్టియన్ అని విమలమ్మ పుస్తకంలో రాసుందన్నారు. అప్పటి నుంచి నేటి వరకు క్రిస్టియన్ నమ్మకుని ఉందన్నారు. వైఎస్ భారతి, జగన్‌తో సహా వారి ఇంటిల్లిపాది క్రిస్టియన్లేనని ఆయన వ్యాఖ్యానించారు. జగన్‌మోహన్‌రెడ్డి పులివెందులలో వాళ్ల అమ్మమ్మ జ్ఞాపకార్థం ఒక చర్చిని నిర్మించాడని తెలిపాడు. జగన్‌మోహన్‌రెడ్డి పెళ్లి కూడా క్రిస్టియన్ పద్ధతుల్లో చేసుకున్నాడని వెంకటరమణరెడ్డి జగన్ పెళ్లి పత్రిక అని మీడియా ముందు ఉంచాడు. అయితే భారతి తండ్రి చనిపోయినప్పుడు ఆయన దహన సంస్కారాలను క్రిస్టియన్ పద్ధతిలోనే చేశారని, చేశారు కదా అని సూటిగా ప్రశ్నించారు. నీపై సీబీఐ ఎంక్వైరీ వేసినప్పుడు ఆఫిడవిట్‌లో నువ్వు క్రిస్టియన్ అని రాశావా లేదా అంటూజగన్‌మోహన్‌రెడ్డిని ఆనం ప్రశ్నించాడు. ఆ ఆధారాలను మీడియాకు చూపించాడు, జగన్ అటు ఇటు కాని వ్యక్తని అందుకు నిదర్శనం ఆయన ప్రవర్తనేనన్నాడు. జగన్ కుటుంబంలో ఎవరు చనిపోయిన క్రిస్టియన్ పద్ధతి ప్రకారం అంతిమయాత్ర చేస్తున్నాడని, ఇకనైనా జగన్ ఒక మతాన్ని నమ్ముకోవాలని కావాలనే జగన్ హిందువులు తన వాళ్ళంటూ క్రిస్టియన్ వాళ్లంటూ ఇద్దరిని మోసం చేస్తున్నాడని విమర్శించాడు.



# ప్రొహిబిషన్ ఎక్సైజ్ చట్టాల సవరణ ఆర్డినెన్స్ జారీ

**విజయవాడ సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ చట్టాల ప్రకారం స్పెషల్ ఎన్‌పోర్స్‌మెంట్ బ్యూరో లో పని చేసేవారికి అదికారాలు కల్పిస్తూ వైకాపా హయాంలో చేసిన చట్ట సవరణలను రాష్ట్ర ప్రభుత్వం తొలగించింది. సెబ్‌ను ఇప్పటికే రద్దు చేసిన నేపథ్యంలో ఈ మార్పులు చేప ట్టింది. ఈ చట్టాల్లో సెబ్ అధికారులు అని రాసి ఉన్న చోటల్లా ఎక్సైజ్ అధికారులు అనే పదాన్ని చేర్చింది. దీనివల్ల ఆ అధికారాలన్నీ ఎక్సైజ్ అధికారులకు దఖలు పడినట్లయింది ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ ఆర్డినెన్స్‌లకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆమోదం తెలపటంతో వాటని ప్రస్తావిస్తూ న్యాయశాఖ ఉత్తర్వులు జారీచేసింది.

## ప్రభుత్వ న్యాయవాదిగా కృష్ణారావు నియామకం

**విజయవాడ.,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాది(జీపీ)గా మన్నం వెంకట కృష్ణారావు నియమితుల య్యారు, ఆయన బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి మూడేళ్ళు ఈ పదవిలో కొనసాగుతారు. న్యాయశాఖ కార్యదర్శి వి.సునీత ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసారు.

అడ్వోకేట్ జనరల్ (ఎజీ)ని సంప్రదించిన మీదట కృష్ణారావును జీపీగా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు.

# సిఎం పర్యటనలకు ముందస్తు టీమ్‌లు ఏర్పాటు

**విజయవాడ,సెప్టెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి పర్యటనల ముందస్తు ఏర్పాట్లు కోసం రెండు అడ్వాన్సు టీమ్‌లను ప్రభుత్వం నియమించింది. ఒక్కో టీమ్‌లో ఆరుగురు అధికారులు సభ్యులుగా ఉంటారు. రెవెన్యూ, పోలీసు, సమాచార, ప్రణాళికాశాఖలకు చెందిన అధికారులు అడ్వాన్స్ టీమ్‌లను నియమించారు.,ఈ విషయాన్ని సీఎంవో కార్యాలయం వెల్లడించింది అడ్వాన్స్‌టీమ్-1లో వేణుగోపాల్, రాజశేఖర్, రాంబాబు, రమణ,శాంతరావు, సూర్య చంద్రరావు, అడ్వాన్స్ టీం-2లో కృష్ణమూర్తి, శివరాం ప్రసాద్, రాజు, శ్రీనివాసరావు, మల్లిఖార్జునరావు, నాగరాజాలను నియమించారు. అడ్వాన్స్ టీమ్‌లు ఏంచేయాలనే దానిపై ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.ఆయా జిల్లాల్లో సీఎం పర్యటనలకు 24గంటలకు ముందు అడ్వాన్స్ టీమ్ క్షేత్రస్థాయికి వెళ్ళి పరిస్థితులను గమనిస్తాయి, ఏర్పాట్లును పర్యవేక్షిస్తాయి.

# మంత్రి లోకేష్ 'ప్రజాదర్బార్'కు విన్నపాలు



**మంగళగిరి,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త :** ఉండవల్లిలోని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ 36వ రోజు "ప్రజాదర్బార్"కు విన్నపాలు వెల్లువెత్తాయి.మంగళగిరి నియోజకవర్గంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి లోకేష్‌ను స్వయంగా కలిసి విన్నవించారు.ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి...సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పుట్టుకతో పూర్తి అంగవైకల్యం బారిన పడి,కనీసం మాట్లాడలేని స్థితిలో ఉన్న దివ్యాంగుడి అభ్యర్థన మంత్రి లోకేష్ ను కదిలించింది.ప్రజాదర్బార్‌కు వచ్చే దివ్యాంగుల సౌకర్యార్థం ఉండవల్లి నివాసంలో పలు వీల్‌చైర్లను అందుబాటులో ఉంచడం జరిగింది.అదే వీల్‌చైర్‌లో కుంచనపల్లికి చెందిన గాధం ఆనంద్ తేజ తల్లిదండ్రుల సాయంతో మంత్రి నారా లోకేష్‌ను కలిశారు.తనను బయటకు తీసుకెళ్ళేందుకు తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని,ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్న తనకు వీల్ చైర్ అందించి ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు.దివ్యాంగుడు అడిగిందే తడవుగా అదే వీల్‌చైర్‌ను అందించి మంత్రి నారా లోకేష్ తన గొప్ప మనస్సు చాటుకున్నారు.మంత్రి లోకేష్ మానవతా హృదయం పట్ల ఆనంద్ తేజ తల్లిదండ్రులు హర్షం వ్యక్తంచేశారు.అదే వీల్‌చైర్‌తో ఇంటికి తిరిగివెళ్ళారు. కుమార్తె వైద్యవిద్య కోసం బ్యాంకు రుణం పొందేందుకు తన ఇంటికి ఎంటిఎంసీ,సిఆర్డీయే నుంచి పూర్తి అనుమతులు మంజూరయ్యేలా ఆదేశాల ఇవ్వాలని పెదవడ్లపూడికి చెందిన మున్నంగి పానకాలు మంత్రి లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. వైసీపీ పాలనలో నకిలీ పాస్‌పుస్తకాలతో గుంటూరుజిల్లా సిరిపురంలోని తన భూమిని అన్యాక్రాంతం చేశారని,విచారించి తగిన న్యాయం చేయాలని మంగళగిరి బాపనయ్యనగర్‌కు చెందిన షేక్ షబ్బీర్ విజ్ఞప్తి చేశారు.గిఫ్ట్ డీడ్ క్రింద సంక్రమించిన తమ భూమిని షేక్ అబ్దుల్ కరీం రీసర్వే చేయించి నకిలీ పాస్‌పుస్తకాలు సృష్టించారని ఫిర్యాదుచేశారు. తనఖా రిజిస్ట్రేషన్ అంటూ మోసం చేశారు. తనఖా రిజిస్ట్రేషన్ అని చెప్పి మోసంతో జిపిఏ,సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేసుకొని తమ భూమిని స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారని,విచారించి తగిన న్యాయం చేయాలని కాకినాడ జిల్లా భీమవరపు కోటకు చెందిన ఆళ్ళ దేవి మంత్రి లోకేష్‌ను కలసి కన్నీటిపర్యంతమయ్యారు.

# తిరుమల సమాచారం

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో రాజీ ఉండకూడదు


### - ఆలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి :టిటిడి ఇఒ



**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాత వార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తోబాటు అక్టోబర్‌లో జరిగే సాలకట్ల బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ఎక్కడా రాజీలేని ధోరణితో పనిచేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులకు సూచించారు. అన్నప్రసాదం, పారిశుధ్యం విభాగాలు రెండు ముఖ్యమైనవని, రెండు విభాగాలు సమన్వయం చేసుకుని దర్శనానికి వచ్చే లక్షలాదిమంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లుచేయాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, సౌకర్యాలపై శుక్రవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో చివరిసమావేశం నిర్వహించారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్‌ఒ శ్రీదర్, డిప్యూటీ ఇఒలు హరీంధ్రనాథ్, రాజేంద్ర, లోకనాథం, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఆర్టీసి ,అటవీ, విజిలెన్స్ విభాగాలతో ఇఒ శ్యామలరావు సమీక్షించారు. వార్షిక బ్రహ్మోత్సవాలకు సమయం దగ్గరలో ఉండటంతో అందరూ ,అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు.ఎక్కడా రాజీలేని ధోరణితో సేవలందించాలన్నారు. భక్తులకు ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో అన్నప్రసాదాలు అందించిన తరువాత పారిశుధ్యం వెంటనే శుభ్రం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యంగా అక్టోబర్ 4న సిఎం చంద్రబాబునాయుడు, మంత్రులు వస్తుండటంతో అందరూ సమన్వయంతోపనిచేసి విజయవంతం చేయాలన్నారు.

## పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడాలి

### - జగన్ డిక్లరేషన్ ఇవ్వాలి: బిజెపి నేత భానుప్రకాష్



**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల పుణ్యక్షేత్రం తిరుమల ఆలయ సాంప్రదాయాలను, నిబంధనలను హిందూయేతరులు పాటించాలని బిజెపి నేత భానుప్రకాష్‌రెడ్డి సూచించారు. హిందూయేతరుడైన వైఎస్ జగన్ తిరుమలకు వస్తే స్వామివారిని దర్శనం చేసుకోవాలంటే డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన భానుప్రకాష్‌రెడ్డి శ్రీవారిని దర్శించుకున్నారు. జగన్ పర్యటన, తిరుమలలో లడ్డూ దుమారంపై జగన్ తన తప్పులేదని, గత టిటిడి ధర్మకర్తలమండలిని వెనుకేసుకువచ్చారనిఅన్నారు.

## ధర్మారెడ్డి ఆచూకీ తెలిపితే రూ,1,116 బహుమతి

### - బిజెపినేత నవీన్‌కుమార్‌రెడ్డి సంచలనం




**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం తయారీలో జంతువుల కొవ్వునూనె కల్తీనెయ్యితో వాడారని దుమారం రేగుతున్నా మాజీ టిటిడి ఇఒ,సకలఅధికారి ఏవి ధర్మారెడ్డి కనీసం స్పందించలేదని, ఆయన ఆచూకీ తెలిపితే 1,116 రూపాయలు బహుమతి ఇస్తానని బిజెపినేత నవీన్‌కుమార్‌రెడ్డిసంచలనం ప్రకటన చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టిటిడిలో గత ఐదేళ్ళలో హోదా లేకపోయినా సకలశాఖల అధికారిగా పెత్తనం చలాయించిన ధర్మారెడ్డి ఎన్‌డిఎ కూటమి ఏర్పాటుతరువాత ఆచూకీ లేకుండా పోయారన్నారు. ఆయన ఆ చూకీ తెలిపితే బహుమానం ఇస్తామని ప్రకటించారు. ధర్మారెడ్డి తీరుపై ఆయన సంచలన వ్యాఖ్యలు చేయడం విశేషం.

## తిరుమల పవిత్రతను కాపాడాలి

### - తెలంగాణ బిజెపి నేత మాధవిలత



**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** హిందూయేతరులు ఎవరైనా తిరుమల పవిత్రతను కాపాడాలని, స్వామివారిని దర్శించుకోవాలంటే డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనని తెలంగాణా బిజెపి నేత మాధవిలత తెలిపారు. ఆమె శుక్రవారం ఉదయం తిరుమలేశుని దర్శనం చేసుకుని హిందువుల ఆరాధ్యదైవం వెంకన్న పవిత్రత గురించి మాట్లాడారు.

## తిరుమలలో భక్తులు నడిచే దారిలో నాగుపాము



**తిరుమల,సెప్టెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద నాగుపాము శుక్రవారం మధ్యాహ్నం కనిపించింది. భక్తులు సంచారం ఉండే ఆ ప్రాంతంలో ఒక్కసారిగా నాగుపాము రావడంతో భక్తులు భయంతోపరుగులుతీశారు. సమాచారం అందుకున్న భాస్కర్‌నాయుడు అక్కడకుచేరుకుని నాగుపామును పట్టుకుని దూరంగా అటవీప్రాంతంలో వదలిపెట్టారు.

# దసరామహోత్సవాలకు ముస్తాబౌతున్న దక్షిణ కైలాసం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా మహోత్సవాలకు ముస్తాబౌతుంది.అక్టోబర్ 3 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలకు ఓ వైపు దేవస్థానం మరో వైపు ప్రైవేటు వ్యక్తులు వివిధ దేవి దేవాలయాల్లో నిర్వహణకు సిద్దం చేస్తున్నారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించటం ఆనవాయితి. దేవస్థానం సారధ్యంలో ఆలయంలో వెలసిన జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆలయంలోనూ, ఎదురుగా బొమ్మల కొలువు ఏర్పాటు చేయం ఆనవాయితి. అలాగే బాల జ్ఞానాంబ ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తారు.ఇక మహిళా భక్తుల భాగస్వామ్యంతో కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో భారీ ఎత్తున నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ అమ్మవారికి పూజలు అభిషేకాలతో పాటు పొంగళ్ళు పెట్టే సంప్రదాయం అమలులో ఉంది. అలాగే ఆలయానికి అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో భారీ ఎత్తున అలంకారాలు, పూజలు నిర్వహిస్తారు. ఇందుకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దే కార్యక్రమాలను చేపట్టారు.కాగా పట్టణ నడిబొడ్డులోని కొత్తపేట శీతలాంబ ఆలయం వద్ద పది రోజుల పాటు రాష్ట్ర స్థాయి కళాకారులను ఆహ్వానించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుంది.ఈ మేరకు ఇక్కడ భారీ ఎత్తున సెట్టింగ్‌లు ఏర్పాటు చేసారు.ఇక పట్టణానికి దక్షిణాన వెలసిన దక్షిణ కాళి మాత ఆలయంలో పూజలతో పాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇందుకు దక్షిణ కాళి మాత ఆలయం ముస్తాబౌతుంది.పుణ్యక్షేత్రంలో వినాయక చవితి ఉత్సవాలను 12రోజులు నిర్వహిస్తే దసరా మహోత్సవాలను 9 రోజుల పాటు నిర్వహిస్తారు. ఎటు చూసినా చక్కటి చలువ పందిళ్ళతో ముస్తాబు చేసారు. ఈ ఏడాది దసరా ఉత్సవాలను స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది ఉత్సవాలను కొత్త శాసనసభ్యుడు కొత్త ఇఓ సిబ్బంది అందరూ కొత్తవారే. ఇప్పటికే దసరా సంబరాల నిర్వహణకు సంబంధించి శాసనసభ్యుడు చర్చించారు.ప్రణాళిక రూపొందించారు.భారీ ఎత్తున ఉత్సవాల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు.దేవస్థానం ఉత్సవాలకు కనకాచలాన్ని ముస్తాబు చేసారు. మహిళా భక్తులకు అనుకూలంగా వేదికను రూపొందించారు. కొండపైకి వెళ్ల రెండు దారుల్లో విద్యుత్ దీపాలంకరణలో ముస్తాబు చేసారు. ముత్యాలమ్మగుడివీధి, పిట్టల వారి సందు నుంచి పెద్ద పెద్ద అమ్మవార్లను తీర్చి దిద్దారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న దేవాలయాల్లో నవరాత్రి మహోత్సవాల్ని భక్తుల భాగస్వామ్యంతో మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించబడు తుందని స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నవరాత్రి మహోత్సవాలను కనకాచలంపై, ముత్యాలమ్మ ఆలయం, ఏడుగంగమ్మలు నిల్చు స్థలంతో పాటు ఆలయంలో నిర్వహించబడుతుందన్నారు. అలాగే ఆలయంలోని అమ్మవారికి నిర్వహించబడు తుందన్నారు. ఈ సారి ఉత్సవాలను అక్టోబర్ 3 నుంచి 13 వరకు నిర్వహించ బడుతుందన్నారు. శ్రీకాళ హస్తీశ్వరాలయం లోని అమ్మవారి ఆల యంలో నిర్వహించే ఉత్సవాల్లో అక్టోబర్ 3 ఆశ్వయుజ వుద్ద పాడ్యమి నవరాత్రి ప్రారంభమౌతుందన్నారు. 3న రాజరాజేశ్వరి దేవి అలంకారం, 4న మీనాక్షి, 5న వైష్ణవీదేవి అలంకారం 6న మహాలక్ష్మీ అలంకారం,7న అన్నపూర్ణాదేవి ఆలంకారం,అక్టోబర్ 8 కాత్యాయిని దేవి,లలిత త్రిపురాసుందరి దేవి ఆలంకారం,అక్తోబర్ 10వ తేది అష్టమి పూజలు శ్రీ సరస్వతి దేవి,అక్టోబర్ 11న నవమి పూజలు దుర్గాదేవి, అలంకారం, అక్టోబర్ 12వ దశమి, మహిషాసుర మర్థిని అలంకారం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.



ముస్తాబవుతున్న కనకాచలంకొండ

## మంచి ప్రభుత్వానికి అండగా ఉండండి : ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఎస్‌సి సెల్ కార్యదర్శి పుట్ల రమణ

**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్త** మంచి ప్రభుత్వానికి అండగా ఉండాలని టిడిపి ఎన్టీఆర్ జిల్లా ఎస్‌సి సెల్ కార్యదర్శి పుట్ల రమణ కోరారు. విజయవాడ,కృష్ణలంక,రాణీగారితోటలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు ప్రచారాన్ని నిర్వహించి చంద్రబాబు 100 రోజుల పాలన గురించి పుట్ల రమణ,ఇతర టిడిపి నాయకులు వివరించారు. ఈ సందర్భంగా పుట్ల రమణ మాట్లాడుతూ ఎంఎల్ఏ గద్దె ఆదేశాల ప్రకారం ప్రభుత్వం యొక్క 100 రోజుల పరిపాలనకు సంబంధించిన కరపత్రాలు,బ్రోచర్లు తదితర విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రభుత్వ పరిపాలన పట్ల ప్రజలలో సదవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల సంభవించిన వరదలకు గురై నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవడానికి ఎంఎల్ఏ గద్దె అధికారులను ఇతర వరద సహాయక సిబ్బందిని సమన్వయం చేసుకొని తగిన కృషి చేస్తున్న తీరును ప్రజలకు చేరవేయడంతో ముందంజలో ఉన్నామని ఆయన పేర్కొన్నారు.ఈ ప్రచారంలో మహిళల నుండి కూడ మంచి ఆదరణ లభిస్తోందన్నారు. కార్యక్రమంలో 81 సచివాలయం అడ్మిన్ బాలకృష్ణ, నాగమణి, డివిజన్ నాయకులు ముని పోలపల్లి, వేల్పుల శౌరి,17వ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొకర ఆదిబాబు, మహిళా అధ్యక్షురాలు పాల్గొన్నారు.



ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

28-9Pg6exHMNWJQE.qxd:28-9Pg6exHMNWJQE.qxd 1/1/02 6:46 AM Page 1



# తిరుమల ప్రక్షాళన జరిగేంతవరకు ధర్మపోరాటం

## - బిసివై జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్



పీఠాధిపతులతో పాటూ పాదయాత్ర నిర్వహిస్తున్న రామచంద్రయాదవ్

**పుంగనూరు, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** తిరుమల ప్రక్షాళన జరిగేంతవరకు ధర్మపోరాటం ఆగదని బిసివై జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ స్పష్టంచేశారు. శుక్రవారం ఉదయం ఆయన పుంగనూరు నుంచి తిరుమలకు చేపట్టిన పాదయాత్ర ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడారు. వేల ఏళ్ళ నుంచి అత్యంత పవిత్రంగా వెలుగొందిన తిరుమలలో ప్రసాదాలకు అపవిత్రత కల్పించిన వారిని అరెస్టుచేయాలని, గత సిఎం, తితిదే ఛైర్మన్‌లు,ఇవోలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసందర్భంగా శ్రీశ్రీశ్రీ రామానుజాచార్య పరంపర శ్రీయదుగిరి యతిరాజ్ మఠాధిపతి శ్రీశ్రీశ్రీ నారాయణ రామానుజ జీయర్ స్వామిలతో పాటూ అయోధ్యలోని హనుమాన్ పీఠాధిపతి,శ్రీ మహంత్ కళ్యాణ్‌దాస్‌జీ మహారాజ్,శ్రీయాదవ గురుపీఠం కర్ణాటక నుంచి శ్రీకృష్ణ యాదవానంద గురూజీలు శుక్రవారం ఉదయం పుంగనూరుకు చేరుకున్నారు. వీరికి ఘనంగా స్వాగతం పలికిన రామచంద్రయాదవ్ వారితో కలసి హనుమంతరాయదిన్నె నుంచి పాదయాత్ర ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు వెలసిన తిరుమలలో జరిగిన అపరాధన పరిహారానికి భారతీయ చైతన్యయువజన పార్టీ పాదయాత్ర సంకల్పించి,తిరుమలలో ప్రక్షాళనకు ధర్మపోరాటాన్ని ప్రారంభించామన్నారు. ఒకటి రెండు తప్పులను దేముడు కూడా క్షమిస్తారని, అయితే,దైవంపట్లనే మహాపరాధం చేసిన వారిని మనుషులని అనరని అన్నారు. తిరుమల మొత్తం కల్తీమయమైపోయిందని,ఐదేళ్ళలో తిరుమలను దోచేసుకున్నారని ఆయన ఆరోపించారు. స్వామి వారి ప్రసాదాలలో కల్తీ ఇపుడు వెలుగుచూడలేదని,ఇది ఏళ్ళతరబడి జరుగుతోందన్నారు. తిరుమలలో హోటళ్ళు,ప్రైవేట్ లాడ్జిల వ్యవహారం బడావ్యక్తుల లాబీయింగ్‌గా మారిపోయిందన్నారు. తిరుమల ప్రక్షాళన కోసం జరుగుతున్న ఈధర్మపోరాటంలో ప్రజలు స్వచ్ఛందంగా మద్దతివ్వాలని కోరారు. శుక్రవారం మధ్యాహ్నం రామచంద్రయాదవ్ పాదయాత్ర బృందం పుంగనూరు దాటి చౌడేపల్లి ప్రాంతాలకు చేరుకున్నారు.

# శ్రీవారిపై జగన్‌కు అచంచల విశ్వాసం



**తిరుపతిరూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** తిరుమలేశుడికి చరణదాసుడు...శ్రీకళ్యాణ వెంకన్నకు పరమ భక్తుడు జగనన్న చరిత్రలో నిలిచిపోయారని...ఇది అక్షర సత్యమని...జగనన్న జీవితంలో అతి ముఖ్యమైన ఘట్టం మహా పాదయాత్ర అని మాజీ మ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. జగన్ పాదయాత్ర కూడా శ్రీవారి ఆశీస్సులతోనే ప్రారంభమై...శ్రీవారి అనుగ్రహంతోనే ముగింపు చేసి, శ్రీవారి దర్శనం చేసుకున్నారని గుర్తు చేసారు. దైవ సంకల్పమో...కాకతాలీయమో తెలియదు గానీ జగనన్న చేసిన పాదయాత్ర 3680 కిలోమీటర్లు కొనసాగిందని... పాదయాత్ర ముగిసాక అలిపిరి నుంచి తిరుమలకు వెళ్లడానికి ఎక్కిన మెట్లు కూడా 3680 అని తెలిపారు. 2019 ఎన్నికలలో గెలిచిన తర్వాత శ్రీవారి దర్శనం చేసుకున్నాకే ముఖ్యమంత్రిగా జగన్ శ్రీవారి దర్శనం చేసుకున్నారని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో టిటిడి సహకారంతో 3250 నూతన దేవాలయాలను నిర్మించారన్నారు. ఆలయాల దూపదీప నైవేద్యాలకు నోచుకోని 6709 దేవాలయాలలో నిత్య పూజలు ప్రారంభించారని తెలిపారు. కరోన సమయంలో 40వేల మంది

**- దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ 34 సార్లు శ్రీవారి దర్శనం**
**- శ్రీవారికి ఐదు సార్లు పట్టువస్త్రాలు సమర్పించిన వైయస్.జగన్**
**-జగన్ పాదయాత్ర ప్రారంభంలోను పూర్తయిన శ్రీవారి దర్శనం**

అర్చక స్వాములకు రూ.5వేల రుపాయాల చొప్పున సాయం అందించినట్లు తెలిపారు. రాష్ట్రంలో అర్చక శిక్షణ అకాడమీ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేసారు. సత్యప్రమాణాలకు నెలవైన కాణిపాకం ఆలయానికి బంగారు రథాన్ని తయారు చేయించారని, ఇదంతా హిందూ సంప్రదాయాలను కాపాడటం కాదా అని ప్రశ్నించారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఐదు సార్లు శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన వ్యక్తికి డిక్లరేషన్ సమర్పించాలని పదే పదే చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే జగనన్నపై ప్రభుత్వం చేస్తున్న కుట్రలు, కుతంత్రాలు, నిందారోపణలను చూస్తుంటే నిజమైన శ్రీవారి భక్తులు అందరికి బాధకలుగుతుందన్నారు. ఇంత దుర్మార్గంగా వ్యవహరించే వారిని సాక్ష్యాత్తు శ్రీమన్నానారాయుణుడే శిక్షిస్తాడని, అందులో ఎటువంటి అనుమానం లేదన్నారు. ఈ ప్రభుత్వంలో శ్రీవారి లడ్డులో నెయ్యి కల్తీ జరిగిందన్న తప్పుడు ప్రకటనను కప్పిపుచ్చుకునేందుకు చేస్తున్న కుట్రగానే భావించాల్సి వస్తోందన్నారు. జగనన్న ఇంటివద్ద వున్న గోశాలలో నిత్యం గోపూజ జరుగుతుందని, గోపూజ చేయడమంటే ముక్కోటి దేవతలను ఒకేసారి పూజించటమే అవుతుందని, హిందూ మతం చెబుతుందన్నారు. ఈ సమావేశంలో తుడ మాజీ ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీకాకుళం ఆర్డీఓగా కుప్పం యువతి

**కుప్పం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :** కష్టపడి చదివితే ఉన్నతస్థాయికి చేరవచ్చని నిరూపించారు సాయిప్రత్యూష. కుప్పం నియోజక వర్గం తుమ్మిశి గ్రామంకు చెందిన గుర్రప్ప, పుష్పలతల కు మార్తె సాయిప్రత్యూష. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం సాయిప్రత్యూషను శ్రీకాకుళం రెవెన్యూ డివిజన్ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



గతేడాది సాయిప్రత్యూష గ్రూప్ 1 పరీక్షలు రాసి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యారు. ఏడాది పాటు శిక్షణ అనంతరం ఆమెకు తొలి పోస్టింగ్ శ్రీకాకుళం జిల్లాలో కేటాయించారు. 2019లో ప్రత్యూష గ్రామ సచివాలయ పరీక్షలు నాసి పంచాయతీ కార్యదరి గా ఎంపికై విధుల్లో చేరారు. ఓ పక్క కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూనే మరో పక్క గ్రూప్ 1 పరీక్షలకు సిద్ధమై గతేడాది ఉత్తీర్ణత సాధించారు. కుప్పం పబ్లిక్ స్కూల్‌లో ప్రత్యూష పదవ తరగతి దాకా చదివారు. ఆర్డీఓగా ప్రత్యూష నియామకం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రాయలవారి కోటలో లైటింగ్ షో

## - ఘనంగా పర్యాటక దినోత్సవం



**చంద్రగిరి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** చారిత్రాత్మక చంద్రగిరి రాయలవారి కోటలో గురువారం రాత్రి సౌండ్ అండ్ లైటింగ్ షో అట్టహాసంగా ప్రారంభించుకున్నట్లు తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులతో కూడిన హెరిటేజ్ వాక్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. రాయలవారి కోటకు చేరుకున్న ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి మెరుగైన అవకాశాలు వున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పర్యాటక రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో తిరుమల, శ్రీకాళహిస్తి వంటి పుణ్యక్షేత్రాలతో పాటు బీచ్ రిసార్ట్‌లు, జలపాతాలు కలిగిన పర్యాటక ప్రదేశాలు వున్నట్లు తెలిపారు. పర్యాటక ప్రేమికులకు రాయలవారి చరిత్ర పట్ల అవగాహన కల్పిస్తూ లైటింగ్ షో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2017లో భారీ వర్షాలకు పిడుగుపాటుకు గురై కోటలోని సౌండ్ అండ్ లైటింగ్ వ్యవస్థ ధ్వంసమయ్యిదన్నారు. ఈ నేపథ్యంలో ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా, రాష్ట్ర పర్యాటక శాఖ, లక్స్ అండ్ డెసిబెల్స్ ప్రైవేటు భాగస్వామ్యంతో పబ్లిక్, ప్రైవేటు పార్టనర్ షిప్ (పి.పి.పి.) విధానంతో రూ.6 కోట్లు వెచ్చించి సౌండ్ అండ్ లైట్స్ వ్యవస్థను పునరుద్ధరించినట్లు తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా పర్యాటకుల కోసం త్వరలో ఫుడ్ కోర్టు, బోటింగ్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసం రచన పోటీలలో ప్రతిభ ఆధారంగా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

# ఇది హిందువుల అంతర్గత వ్యవహారం, పోలీసులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల మహా ప్రసాదం లడ్డూ తయారీలో జంతు అవశేషాలు కలిపిన నెయ్యి వినియోగించి అపవిత్రంచేయడానికి కారకులు ఏపీ ఉప ముఖ్యమంత్రి సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ , అలాంటి నెయ్యి సరఫరాకు అనుమతులు మంజూరు చేసిన టీటీడీ బోర్డు సభ్యులు బాధ్యత వహించాలి. నాటి టీటీడీ బోర్డులను నియమించినవాళ్ళూ బాధ్యులే. హిందువులు పరమ పవిత్రంగా భావించే లడ్డూలే కల్తీపై వారే సమాధానం చెప్పాలి. తిరుమల దర్శనానికి వెళ్లాలని నిర్ణయించుకున్న నాటి ముఖ్యమంత్రి శ్రీ జగన్ విషయంలో ఆయన మతాన్ని , ఆయన పర్యటనను లక్ష్యంగా చేసుకొని మట్లాడాల్సిన సమయం కాదిది. వ్యక్తులను అన్య మతాలను లక్ష్యంగా చేసుకోవద్దు. ఇక్కడ తిరుమల ప్రసాదం అపవిత్రం కావడం. ఆలయ ఆచారాలకు భంగం వాటిల్లేలా టీటీడీ పాలక మండలి నిర్ణయాలు తీసుకోవడం అనేది హిందువుల అంతర్గత వ్యవహారం హిందూ ధర్మాన్ని కాపాడతామని బాధ్యత తీసుకున్నవారే అందుకు విరుద్ధంగా వెళ్లినందున వారిని ప్రశ్నించాలి. తిరుమలలో ధర్మాన్ని కాపాడతామని బాధ్యత తీసుకున్నది వైవీ సుబ్బారెడ్డి ఆ తరువాత కరుణాకర రెడ్డి ఆ సమయంలో అక్కడ ఉన్నతాధికారిగా ఉన్నది ధర్మారెడ్డి తొలుత ఈ ముగ్గురూ తిరుమల లడ్డూ అపవిత్రతకు గురైన అంశంపై సమాధానం చెప్పాలి. శిక్షలు ఎవరికి, ఎలాపడాలి అనేది విచారణలో తేలుతుంది. ఆపై శిక్షలు అనేవి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి చూసుకుంటాడు. తిరుమల యాత్రకు వెళ్తున్న శ్రీ జగన్ నుంచి డిక్లరేషన్ తీసుకోవడం అనేది టీటీడీ అధికారుల భాధ్యత . ఈ విషయంపై కూటమి పక్షాలుప్రత్యేకంగా మాట్లాడాల్సిన అవసరం లేదు.డిక్లరేషన్ ఇస్తారా లేదా..ఆలయ సంప్రదాయాలు మర్యాదలు నిబంధనలు పాటిస్తారా లేదా అనేదివెళ్ళే వ్యక్తి విచక్షణకు వదిలేయాలి. అధికారులూ బాద్యత గుర్తెరగాలి. ఈ విషయంలో వైసీపీ ప్రతిపక్షంలో ఉండగ తుని ఘటన, అధికారంలోకి వచ్చాక కోనసీమ ఘటనల్లో ప్రజలు ఎంతో సంయమనంతో వ్యవహరించారు. ఈ తరుణంలోనూ వైసీపీ కుత్సిత పన్నాగాల విషయంలో అంతే అప్రమత్తంగా ఉండాలని కోరుకొంటున్నాను. వాళ్ళు కోరుకుంటున్న గొడవలు మనం ఇవ్వవద్దు,

మతాల మద్య గొడవలు సృష్టించాలనే ఆలోచనల్లో ఉన్న వైసీపీ వ్యవహార శైలిపట్ల పోలీసు శాఖ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# 'చిరుతపులి'తో సోషల్ మీడియా చెలగాటం!

## - అదిగో పులి అంటే ఇదిగో తోక అంటూ..

## - షికార్లు చేస్తున్న పుకార్లు - భయాందోళనలో ప్రజలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** సోషల్ మీడియా వల్ల ఎంత మంచి జరుగుతుందో అంతే చెడు కూడా జరుగుతుందనే చెప్పాలి. గత ఇరవై ఐదు రోజులుగా తూర్పుగోదావరి జిల్లా పలు ప్రాంతాల ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న చిరుత విషయంలో ఇదే జరుగుతుంది. దివాన్ చెరువు అభయారణ్యంలో ఉన్నప్పుడు అంతగా సమస్య తలెత్తలేదు. కాని మంగళవారం కడియం నర్సరీ ప్రాంతానికి వచ్చినప్పటి నుంచి ఈ పుకార్లుకు అంతులేకుండా పోతుంది. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అధికారులు కూడా అయోమయంలో కొట్టుమిట్టాడాల్సి వస్తుంది. దీనంతటికి కారణం సోషల్ మీడియా అనే వాదన బలంగా వినిపిస్తుంది. చిరుత కడియం నర్సరీ ప్రాంతానికి వచ్చిందని సోషల్ మీడియా ద్వారా ప్రజలకు క్షణాల్లో తెలియడం అందరూ అప్రమత్తం అవ్వడం సంతోషించదగ్గ విషయమే. కాని ఈ చిరుత పులి అక్కడ ఉంది.. ఇక్కడ ఉంది అంటూ సోషల్ మీడియాలో లేనిపోని పోస్టు పెట్టడం వల్ల ప్రజలంతా గందరగోళంతో కూడిన భయాందోళనకు గురవుతున్నారు. వాస్తవానికి మంగళవారం సాయంత్రం దోసాలమ్మ కాలనీ సమీపంలో మధువర్మ అనే నర్సరీ వారు ఈ పులిని చూడటం అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది. అధికారులు వచ్చి అక్కడ చిరుత ఉన్నట్లు కాలి ముద్రల ద్వారా గుర్తించారు. ఆ తర్వాత ఎవరు పులిని చూసిన దాఖలాలు లేవు. అలాగే ఏ సీసీ కెమెరాలకు అది చిక్కలేదు. కాని దాని కదలికలు మాత్రం పూర్తిగా అధికారులు ఎప్పటికప్పుడు గుర్తిస్తూనే ఉన్నారు. అయితే శుక్రవారం ఈ చిరుత జాడ ఎక్కడా కనబడలేదు. గురువారం కనిపించిన ప్రాంతంలో 20 ట్రాప్, సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. రాత్రి అంతా ఆ ప్రాంతాలను ఈ కెమెరాలు చిత్రీకరించాయి. శుక్రవారం ఉదయం నుంచి ఆ కెమెరాలను అధికారులు ఎంత పరిశీలించిన ఎక్కడా చిరుత జాడ కనిపించలేదు. అయితే ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటం వల్ల దాని పాద ముద్రలు కూడా ఎక్కడా లేవు. దీంతో ఈ పుకార్లు షికార్లు చేస్తున్నాయి. పులి అక్కడి నుంచి వెళ్లిపోయిందని విస్తృత ప్రచారం చేపడుతున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం, చొప్పెల్ల లాకుల సమీపంలో చిరుతను చూశామని సమాచారం అందడంతోఆ జిల్లా ఫారెస్ట్ అధికారి ఎంవి ప్రసాద్‌రావు తన బృందాన్ని అక్కడకు పంపించారు. అక్కడ ఎలాంటి ఆనవాళ్లు కూడా లేవు. అలాగే కడియం ఆవ ప్రాంతంలో చిరుతను చూశామని అక్కడ వాళ్లు చెప్పడంతో మరో బృందం అక్కడికి పరుగులు తీసింది. అక్కడ కూడా ఎలాంటి జాడ కనబడలేదు. అంతేకాదు గురువారం రాత్రి దుళ్ల వచ్చిందని కొందరు కాదు ఏడిదలో ఉందని మరికొందరు తప్పుడు సమాచారం ఇవ్వడంతో ఆయా ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు ఈ చిరుత సమాచారం తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. దేన్ని నమ్మకుండా వదిలిపెట్టడానికి అవకాశం ఉండదు. అందుకని ఎవరి సమాచారం ఇచ్చినా ఆ ప్రాంతానికి పరుగులు పెడుతున్నారు. కాని ఆ సమాచారం ఇచ్చే వారు.

# ఐటి పాలసీపై సిఎం చంద్రబాబు సమీక్ష..



**విజయవాడ సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఐటీ పాలసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ పాలసీపై నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఏపీని ఐటీ హబ్ చేసేలా పాలసీ రూపకల్పన పై ప్రధానంగా చర్చించారు సీఎం ఏపీలో ఏఐ కంపెనీల స్థాపనకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. విశాఖపట్నం కేంద్రంగా ఐటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలుపై ఉన్నతాధికారులతో చర్చించారు ముఖ్యమంత్రి చంద్రబాబు ఐటీ సేవల ద్వారా ప్రభుత్వ ఆదాయం పెంచుకోవచ్చని భావిస్తోన్న సర్కార్ ఆ దిశగా ఈ సమావేశంలో కసరత్తు చేసింది. ఐటీ సేవలు ఏపీ ఆర్థికాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని పాలసీ రూపకల్పన చేయాలన్నారు.

# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు యువకులు అరెస్ట్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** గంజాయి బానిసలే అక్రమంగా గంజాయిని రవాణా చేస్తున్న ఇరువురి యువకులను అన్నవరం పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించి అన్నవరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంఖవరం మండలం కత్తిపూడి గ్రామానికి చెందిన పేరుమల్లకోవిల జోగేంద్ర తొండంగి మండలం తమ్మయ్యపేట గ్రామానికి చెందిన భాదిని నూకరాజు అను ఇద్దరు వ్యక్తులు గంజాయికి బానిస అయ్య ఒడిస్సా అటవి ప్రాంతం నుండి గంజాయిని తెచ్చుకుని, కొంచెం గంజాయిని వారు తాగుతూ, మిగిలిన గంజాయిని ఎక్కువ రేటుకు అమ్ముకుంటూ డబ్బులు సంపాదిస్తున్నారని శుక్రవారం 4.2 కిలోలు గంజాయిని తరలిస్తూ, కత్తిపూడి గ్రామ శివారున, కాకినాడ వెళ్ళ హైవేపై ఉండగా అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. దీనిపై జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గంజాయి ముద్దాయిలను అరెస్టు చేసిన ప్రత్తిపాడు సిఐ బి.సూర్య అప్పారావు, అన్నవరం ఎస్సై వి.కిషోర్, అన్నవరం అడిషనల్ ఎస్సై



ఎల్.ప్రసాద్, మరియు అన్నవరం పోలీస్ సిబ్బందిని అభినందించారు. గంజాయికి బానిస అయిన యువత తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని, గంజాయి త్రాగుతూ గంజాయి అమ్ముతున్న యువతకు ఈ కేసు ఒక హెచ్చరిక అని, అలా చేసిన వారిపై ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, జైలుకి పంపడం జరుగుతుందని, కావున యువత గంజాయికి దూరంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.

# దుర్గమ్మను దర్శించుకున్న కర్ణాటక మంత్రి



**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 27, ప్రభాత'వార్త' :** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మవారిని కర్నాటక అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే శుక్రవారంనాడు దర్శించుకున్నారు. అనంతరం ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- గానామృతంతో దుర్గమ్మకు నీరాజనం:** దుర్గమ్మకు గానామృతఝరితో కళాకారులు నీరాజనాలర్పించారు. శుక్రవారం నెల్లూరుకుచెందిన భారతీ సంగీత విద్యాలయం ఆచార్యులు ఎ రమాదేవి నేతృత్వంలో దుర్గా ఆపదుద్ధార స్తోత్రం, జయజయజయ దేవి, అంబాస్తవం, మహిషాసురమర్ధిని, తిరుతిరు జవరాల, భో శంభో అంటూ గాంధర్వరీతిన అందించిన కీర్తనలు భక్తులను అలరించాయి.

# తిరుమలలో డిక్లరేషన్ రూల్ జగన్‌కూ వర్తిస్తుంది : వైఎస్ షర్మిళ

**విజయవాడ,సెప్టెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ హయాంలోనే తిరుమల లడ్డూ కల్తీ జరిగిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. లడ్డూలకు వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ల్యాబ్‌లో నిర్ణయం అయిందని చెప్పారు.ఈ ఘటనకు సంబంధించిన నిజానిజాలు ప్రజలకు తెలియచేయాలని డిమాండ్ చేశారు. మళ్ళీ తప్పు జరుగకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై పీసీసీ అధ్యక్షురాలిగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి తాను లేఖ రాసినట్లు తెలిపారు. లడ్డూ కల్తి ఘటనను సుమోటోగా తీసుకొని విచారణ జరపాలని కోరామన్నారు. మరోవైపు జగన్ తిరుమల పర్యటనలో డిక్లరేషన్ అంశంపై మీడియా ప్రతినిథులు ప్రశ్నించగా ఆమె స్పందించారు. డిక్లరేషన్ రూల్ అందరికీ వర్తిస్తుందన్నారు. రూల్స్ అప్లైడ్ ఫర్ ఆల్ పీపుల్ అని వ్యాఖ్యానించారు.

# రాజకీయాలకతీతంగా కర్ణాటక, ఏపి ప్రభుత్వాలు పరస్పర సహకారంతో ముందుకు నడుస్తాయి: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

## కుంకీ ఏనుగులు.. ఎపి-కర్ణాటక మధ్య ఒప్పందం కుదుర్చుకున్న పవన్ కల్యాణ్, కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే

**విజయవాడ సెప్టెంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** కుంకీ ఏనుగుల అంశంపై ఏపీ - కర్ణాటక ప్రభుత్వాల మధ్య ఒప్పందం కుదిరింది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మంత్రి ఈశ్వర్ ఖండ్రే సమక్షంలో ఇరు రాష్ట్రాల అటవీశాఖ అధికారులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. కర్ణాటక నుంచి 8 ఏనుగులను ఏపీకి పంపే అంశంపై ఒప్పందం జరిగింది. చిత్తూరు పార్వతీపురం మన్యం శ్రీకాకుళం జిల్లాల్లోని జనావాసాల్లోకి ఏనుగుల సంచారం కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ విషయంపై ఇటీవల పవన్‌కల్యాణ్ బెంగుళూరు వెళ్లి కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే, అక్కడి అధికారులతో చర్చించారు. కుంకీ ఏనుగులను పంపాలని ప్రతిపాదించగా వారు సానుకూలంగా స్పందించారు. దీనికి సంబంధించిన ఒప్పందం నేడు జరిగింది. చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాలోని జనావాసాల్లోకి ఏనుగుల సంచారం కారణంగా తలెత్తిన ఇబ్బందులను పరిష్కరించేలా కుంకీ ఏనుగులు తేవాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కర్ణాటక వెళ్లి ఆ రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేతో చర్చించగానే ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఏపీలో ప్రస్తుతం 23 శాతం అటవీ ప్రాంతం ఉందని ఇది 50 శాతానికి పెంచాలని సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ప్రస్తుతం అటవీ శాఖ నిర్వహిస్తున్న క్యాంపులో ఉన్న ఏనుగులు వయసు మీరిన కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. అందుకే అదనంగా కొన్ని కుంకీ ఏనుగులు పంపాలని కర్ణాటకను కోరామన్నారు. వీటి ద్వారా ఏపీలోని చిత్తూరు, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లో ఏనుగుల దాడుల సమస్యను అరికట్టే అవకాశం ఉందని తెలిపారు. సరిహద్దు అటవీ ప్రాంతంలో ఎర్రచందనం స్మగ్లింగ్ లాంటి సమస్యలు సంయుక్తంగా ఎదుర్కోవాల్సి ఉంది. అటవీ అంశాలతో పాటు రాష్ట్రాల మధ్య సరిహద్దు సవాళ్ళు చాలా ఉన్నాయి. వాటిని పరిష్కరించుకోవాలి. అటవీ సంరక్షణలో కర్ణాటల ఐటీని కూడా విస్తృతంగా వినియోగిస్తోంది. పర్యటకంగానూ అటవీ ప్రాంతాన్ని సమర్థంగా వినియోగించు కుంటున్నారు. సహజ వనరులను భవిష్యత్ తరాలకు అందించేలా ఇరు రాష్ట్రాలు పని చేయాల్సి ఉంది అని పవన్ తెలిపారు. పంట పొలాలపై అడవి పందులు, నక్కలు, ఎలుగు బంట్లు వంటి వన్యప్రాణులు దాడి చేయడం గురించి మనకు తెలిసిందే. అటవీ ప్రాంతాలకు దగ్గర్లో ఉన్న గ్రామాల్లో ఈ పరిస్థితి నిత్యకృత్యం. పంట పొలాలే కాదు. కొన్నిసార్లు గ్రామాలపైనా ఇవి దాడి చేస్తున్నాయి. వాటని గ్రామస్థులు తరిమి కొడుతుంటారు.

28-9Pg5.qxd:28-9Pg5.qxd 1/1/02 6:49 AM Page 1



## ముడా కుంభకోణం

# కర్ణాటక సిఎం సిద్దరామయ్యపై లోకాయుక్త కేసు నమోదు



**మైసూరు, సెప్టెంబరు 27:** కర్ణాటక లోకాయుకనత పోలీసులు శుక్రవారం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరికొందరిపై కేసులునమోదు చేసారు. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని భూముల కేటాయింపు కేసుకు సంబంధించి అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై కోర్టు ఉత్తర్వులమేరకు కేసులునమోదుచేసారు. బెంగళూరులోని ప్రత్యేకకోర్టు లోకాయుక్త పోలీఉలు వెంటనే సిద్ధరామయ్యను విచారించాలని ఆదేశించింది. అంతేకాకుండా వెంటనే ఎఫ్ఐఆర్ నమోదుచేయాలని ఆదేశించింది. ప్రత్యేక కోర్టు న్యాయమూరినత సంతోష్ గజానన్ భట్ ఈ ఉత్తర్వులు జారీచేసారు. రాష్ట్ర గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోత్ సీఎం సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతులు ఇవ్వడాన్ని హైకోర్టు కూడా సమర్థించిన వెనువెంటనే ఈపరిణామాలుచోటుచేసుకోవడంతో ఇపుడు కర్ణాటక కాంగ్రెస్‌లో సంక్షోభం నెలకొంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన భార్య బిఎం పార్వతి పేరిట 14 ప్లాట్లను కేటాయించడంలో అనేకఅ వకతవకలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై ప్రత్యేక కోర్టు లోకాయుక్త పోలీసులను విచారించి నివేదిక ఇవ్వాలని కోరింది. ఆర్టీఐ కార్యకర్త స్నేహమయి కృష్ణ ఈ ఫిర్యాదు చేసారు. సిఆర్‌పిసి 156(3) పరిధిలో దర్యాప్తుచేయాలని శిక్షార్హమైన నేరంగా పరిగణిస్తూ విచారణచేసి నివేదికను డిసెంబరు 24వ తేదీలోపు ఇవ్వాలని ఆదేశించింది. ఎస్‌పీ, కర్ణాటక లోకాయుక్త మైసూరు ఎస్పీకి ఈమేరకు కేసునమోదుచేయాలని ఆదేశాలిచ్చింది. సిఆర్‌పిసిలోని 173 సెక్షన్‌కింద కూడా కేసు నమోదుచేసి మూడునెలల్లోపు నివేదిక అంద చేయాలని ఆదేశాలు జారీచేసింది. నేరపూరిత కుట్రకుగాను 120బి, ప్రజాప్రతినిధి చట్టాలను గౌరవించకుండా ఒక వ్యక్తికి నష్టం కలిగించడం కింద సెక్షన్ 166, ప్రభుత్వ ఆస్తుల దుర్వి నియోగం సెక్షన్ 403, నమ్మకాన్ని వమ్ముచేసి నేరపూరిత చర్యలకు పాల్పడటం 406, మోసం చేసి స్థిరాస్థులను కేటాయించడం సెక్షన్ 420, దుర్వినియోగానికిశిక్షించాలని 426, ఫోర్జరీ చేసినందుకు సెక్షన్ 465, మోసంచేసే కుట్రతో ఫోర్జరీ చేసినందుకు సెక్షన్ 468, తప్పుడు విధానాలు సృష్టించడం సెక్షన్ 340, దాడులకు పురిగొల్పడం సెక్షన్ 351, ఇంకా ఐపిసిలోని ఇతర సెక్షన్లకింద కేసులునమోదుచేసారు. అవినీతినిరోధక చట్టంపరిధిలోనిసెక్షన్ తొమ్మిది, సెక్షన్ 13 కింద కూడా కేసులునమోదు చేయాలని, బినామీ లావాదేవీల చట్టంకింద సెక్షన్ 3, 53, 54 ప్రకారం కర్ణాటక భూ ఆక్రమణల నిషేధచట్టం 2011 ప్రకారం సెక్షన్ 3,4 కింద కూడా కేసులునమోదుచేయాలని కోర్టు ఆదేశించింది. సిద్ధరామయ్య సతీమణి పార్వతి, బావమరిది మల్లికార్జునస్వామి, దేవరాజు, ఇతరులు ఎఫ్ఐఆర్‌లోనిందితులుగా నమోదుచేసారు. దేవరాజు నుంచి మల్లికార్జునస్వామి ఈ భూమిని కొనుగోలు చేసి పార్వతికి బహుమతిగా ఇచ్చారు.

# భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఉండాల్సిందే

### మద్దతు తెలిపిన బ్రిటన్




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వానికి భారత్ చేస్తున్న ప్రయత్నాలకు అంతర్జాతీయంగా మద్దతు లభిస్తోంది. ఈ క్రమంలో బ్రిటన్ ప్రధాని సైతం ఇదే విషయాన్ని వెల్లడించారు. భద్రతా మండలిలో మరిన్ని దేశాలు ప్రాతినిథ్యం వహించాలని ఈ సందర్భంగా యుకె ప్రధాని కైర్ స్టార్మర్ పేర్కొన్నారు. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 79వ సెషన్‌లో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. 'భారత్, బ్రెజిల్, జపాన్, జర్మనీలు శాశ్వత సభ్యదేశాలుగా భద్రతా మండలిలో స్థానం ఉండాలి. ఆఫ్రికా నుంచి రెండు దేశాలకు ప్రాతినిథ్యం కల్పించాలి. అలాగే ఎన్నికైన సభ్యులకు ఎక్కువ సీట్లు కేటాయించాలి. భద్రతా మండలిలో తగినన్ని సభ్యదేశాలు లేనంతవరకు ప్రతిపక్ష ప్రయోజనాలకు అనుగుణంగా ముందుకు సాగడం కష్టం. కాబట్టి భద్రతామండలిని మరింత పటిష్టం చేయాలి. అందులో భాగంగా శాశ్వత సభ్యత్వ దేశాల సంఖ్యను పెంచాలి అని స్టార్మర్ పేర్కొన్నారు. ఇక, భద్రతామండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మెక్రాన్‌లు మద్దతు పలికారు. ఐక్యరాజ్యసమితికి అనుబంధంగా భద్రతామండలి ఏర్పడి ఏడున్నర దశాబ్దాలు దాటింది. ప్రస్తుతం అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ శాశ్వత సభ్యదేశాలుగా ఉండగా మిగతావి తాత్కాలిక సభ్యదేశాలుగా రొటేషన్ పద్ధతిపై మారుతున్నాయి. ఇక, భారత్ ఎప్పటి నుంచో శాశ్వత సభ్యత్వానికి పట్టుపడుతోంది. భద్రతా మండలిలోని అయిదింట నాలుగుదేశాలు భారత్‌కు అనుకూలంగా ఉన్నా ఒక్క చైనా మాత్రం మోకాలడ్డుతోంది.

# ఢిల్లీలో స్థాయీ సంఘ ఎన్నికల్లో బిజెపి విజయం

### 18వ స్థాయీ సంఘానికి బిజెపి సభ్యుడు సుందర్‌సింగ్ తన్వర్ ఎన్నిక



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** ఢిల్లీమున్సిపల్ కార్పొరేషన్‌లోని 18వ స్థాయీ సంఘానికిగాను బిజెపి నాయకుడు కౌన్సిలర్ సుందర్‌సింగ్ తన్వర్ నామినేట్ అయ్యారు. శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ఎన్నికల్లో తన పార్టీ కౌన్సిలర్లు మాత్రమే హాజరయానయరు. తన్వర్‌కు 115 ఓట్లు వచ్చాయి. బిజెపి కౌన్సిలర్లు మొత్తం ఆయనకే ఓటు వేసారు. తన్వార్ విజయంపై ప్రత్యర్థి పార్టీ ఆప్ న్యాయస్థానంలో సవాల్‌చేయాలని భావిస్తున్నా స్థాయీ సంఘాలకే మున్సిపల్ సంఘాల్లో పూర్తిస్థాయిలో అధికారాలుంటాయి. బిజెపి ఇప్పటికే మొత్తం 18 మంది సభ్యుల్లో పది స్థానాలు కైవసంచేసుకుని ఛైర్మన్ స్థానాన్ని నిర్ణయించే స్థానానికి ఎదిగింది. ఆమ్ ఆద్మీపార్టీకి మొత్తం 125 మంది కౌన్సిలర్లు ఉన్నారు. పార్టీకి ఉన్న ప్రధాన బలం ఏంటంటే బిజెపి ఓటర్లను కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు చేసిన ఎక్కడా లొంగకుండా సంఖ్యాబలంగా తమ పటును కొనసాగించుకోవడం వల్ల ఆప్‌కే ఛైర్మన్ అవకాశాలు ఎక్కువని తెలుస్తోంది. స్థాయీసంఘం నియంత్రణ, పర్యవేక్షణ మొత్తం తమ పరిధిలోకే తెచ్చుకునే లక్ష్యంతో పార్టీ ముందడుగువేస్తోంది. కాగా ఈ ఓటింగ్‌కు తొమ్మిది మంది కాంగ్రెస్ ఓటర్లు హాజరుకాలేదు. ఆమ్ ఆద్మీపార్టీ గత రాత్రి ఓటింగ్‌ను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా రాత్రి పొద్దుపోయాక నిర్వహించిన ఈప్రత్యేక సమావేశానికి ఆప్ హాజరుకాలేదు. శుక్రవారం ఉదయం మాజీ డిప్యూటీ సిఎం మనిష్ సిసోడియా కూడా ఓటింగ్‌ను వ్యతిరేకించారు. అక్రమంగా ఒంటిగంటకు నిర్వహించారని చెప్పారు. అయితే కేవలం మేయర్‌కు మాత్రమే కౌన్సిల్ సమావేశం నిర్వహించే హక్కు ఉందని రాజ్యాంగపరంగా సంక్రమించిన వాటిని కూడా ఇక్కడ లెఫ్టినెంట్ గవర్నర్ హరిస్తున్నారని ఆరోపించారు. మనం ప్రజాస్వామ్యంలో ఉంటున్నామని, లిఖితపూర్వక చట్టం ఉందని, 72 గంటలముందే నోటీసుతో సమావేశం నిర్వహించాలని ప్రతి కౌన్సిలర్‌కు సమయం ఇవ్వాలని సూచిస్తోందని కేజ్రీవాల్ అన్నారు. మేయర్ ఓబరాయ్ మాట్లాడుతూ ఢిల్లీ మున్సిపల్‌కమిషనర్‌కు లేఖరాసామని ఈరోజు నిర్వహించిన సమావేశం రాజ్యాంగబద్ధం కాదని, అక్రమమని పేర్కొన్నారు. అయితే సక్సేనా మాత్రం ఉన్న చట్టాలన్నింటినీ అతిక్రమించారని ఎంసిడి కమిషనర్ అశ్వినికుమార్‌ను నివేదిక ఇవ్వాలని ఆదేశించారని శుక్రవారం ఉదయం పది గంటలకు లేఖరాసి మేయర్ హాజరుకాని పక్షంలో డిప్యూటీమేయర్ ఎన్నికలను పర్యవేక్షిస్తారని నిర్ణయించారని ఓబరాయ్ లేఖలో వెల్లడించారు. బిజెపికి చెందిన కమల్‌జీత్ షెర్వాత్ వైదొలిగిన తర్వాత ఆస్థానం ఖాళీ కావడంతో స్థాయీ సంఘ పదవికి ఎన్నిక నిర్వహించారు. పశ్చిమఢిల్లీనుంచి ఆమె గత ఏప్రిల్‌లో లోక్‌సభకు ఎన్నికయ్యారు.



## కార్మిక శక్తిలో మహిళలే ఎక్కువ..

### కేంద్ర కార్మిక మంత్రి మన్సుక్ మాండవీయ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** భారత్‌లో మహిళా కార్మికశక్తి ఏడేళ్లలోనే రెట్టింపు అవుతుందని కేంద్రకార్మికశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ అంచనావేసారు. ఉద్యోగాలు, ఉపాధిరంగంలో మహిళల పాత్ర మరింత క్రియాశీలకం అవుతుందని ఈసందర్భంగా ఆయన చెప్పారు. ఇప్పటికే రెట్టింపు సంఖ్యలో కార్మికలోకంలో మహిళలు భాగస్వాములయ్యారని మరింతగా రెట్టింపు కాగలదని ఆయన అంచనావేసారు. కొన్ని రంగాల్లో కేవలం పురుషులు మాత్రమే పనిచేయాలనే నిబంధన ఉన్న రంగాల్లోకూడా మహిళలు రాణిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ పాలసీలు కార్మికరంగంలో మహిళాశక్తిని గణనీయంగా పెంచేందుకు దోహదంచేస్తున్నాయని ఆయన చెప్పారు. దేశ కార్మికశక్తిలో ఇదొక మౌనవిప్లవం లాంటిదని ఆయన అన్నారు. భారత కార్మికరంగం గతంలో ఎవ్వరూ అంచనావేయలేని విదంగా రూపాంతరం చెందిందని మహిళలు అన్ని రంగాల్లోను రాణిస్తున్నారని చెప్పారు. మహిళలకు అతిపెద్ద కీలక బాధ్యతలు కూడా స్వీకరించే శక్తిసామర్థ్యాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే భారత కార్మిక రంగంలో మహిళలు సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. భారతీయ మహిళలు ఇపుడిపుడే బయటకు వచ్చి కీలక బాధ్యతలు సవాల్‌గా స్వీకరిస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్రమోడీ కీలక విధానాలే ఇందుకు కారణమని ఆయన అన్నారు. ప్రధానమంత్రి ముద్ర యోజన, స్టాండప్ ఇండియా, స్కిల్ ఇండియా వంటి కొతనత కార్యాచరణల్లోకూడా మహిళలు కీలకంగా ముందుకు వస్తున్నారన్నారు. బిజెపి నాయకురాలు స్మృతి ఇరాని కూడా మహిళల పనిగంటలు, పనివిధానాలపై మాట్లాడారు. వృత్తినైపుణ్యం, శాస్త్రీయ ధృక్పథం, సాంకేతిక సామర్థ్యాలతో రాణిస్తున్నారన్నారు. కొన్ని రంగాల్లో మహిళలు వారానికి 55 గంటలపాటు కూడా పనిచేస్తున్నారన్నారు. పురుషులకంటే మహిళలే ఎక్కువ పనిగంటలు చేస్తున్న రంగాలు కూడా ఉన్నాయని స్మృతి ఇరాని అన్నారు.

# పేద విద్యార్థి కోసం విరాళాలిచ్చిన గ్రామస్తులు

### సమయం మించిపోవడంతో చేజారిన ఐఐటి సీటు

### సుప్రీంకోర్టు తీర్పు కోసం ఎదురుచూపు




**లక్నో, సెప్టెంబర్ 27:** నిరుపేద దళిత కుటుంబంలో పుట్టినా చదువులో సరస్వతీపుత్రుడైన అతుల్‌కుమార్ (18) ఐఐటి సీటు కోసం ఉత్తరప్రదేశ్‌లోని టిటోడా అనే కుగ్రామం మొత్తం ఏకమైంది. అతుల్ ఫీజు చెల్లింపునకు మొదట విరాళాలు పోగుచేసిన ఈ గ్రామం సాంకేతిక కారణాలతో ఆగిన అతడి ఐఐటి ప్రవేశం కేసులో సెప్టెంబర్ 30న సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పు కోసం ఆతృతగా ఎదురుచూస్తోంది. అత్యధిక పోటీ ఉండే జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షలో ఉత్తీర్ణుడైన అతుల్ ధన్‌బాద్ ఐఐటిలో ఇంజనీరింగ్ చేయాలన్న తన కల నెరవేరబోతుందని సంబర పడ్డాడు. సీటు ఖరారు కోసం ముందస్తుగా రూ.17,500 మొత్తాన్ని కట్టాల్సి వచ్చింది. వస్త్రపరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్న తండ్రి రాజేంద్ర నిస్సహాయతను చూసి, టిటోడా గ్రామస్థులు విరాళాలు వేసుకుని ఆ మొత్తం సమకూర్చారు. ఈ లోపు ఫీజు గడువు ముంచుకు వచ్చింది. జూన్ 24 లోపు ఫీజు కట్టాల్సి ఉండగా, చివరిరోజుల్లో సాంకేతిక కారణాలతో ధన్‌బాద్ ఐఐటి ఆన్‌లైన్ పోర్టల్ పనిచేయక అతుల్ ఆ మొత్తాన్ని సకాలంలో కట్టలేకపోయాడు. సీటు వచ్చినట్లే వచ్చి చేజారింది. దీనిపై గ్రామస్తుల అండతో గత మూడు నెలలుగా కింది కోర్టుల్లో న్యాయ పోరాటం చేసిన అతుల్‌కుమార్ చివరి ఆశగా సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన దేశ అత్యున్నత న్యాయస్థానం సాధ్యమైనంత వరకు అతుల్‌కు సాయం చేస్తామని హామీ ఇచ్చింది. ఈ నెల 30న తదుపరి విచారణ ఉంది.

# మూడు ఎటిఎంలలో చోరీ..

### కంటైనర్, కారు, రూ.60 లక్షల నగదు రికవరీ




**చెన్నై, సెప్టెంబరు 27:** తమిళనాడులోని నమక్కల్ పోలీసులు స్వాధీనం చేసుకున్న కంటైనర్‌ను తనిఖీచేసి విస్తుపోయారు. ఆ కంటైనర్‌లో మూడు ఎటిఎంలు దోపిడీచేసిన సొమ్మును రవాణాచేస్తున్నట్లు తేలింది. సుమారు 12 కిలోమీటర్లమేర ఆ కంటైనర్‌ను వెంటాడి పట్టుకున్నారు. నిందితుల్లో ఒకరు అక్కడికక్కడే కాల్పుల్లో చనిపోగా మరొక నిందితుడికి కాలిలో బుల్లెట్ గాయం అయింది. మొత్తం ఏడుగురుసభ్యుల ముఠా తమిళనాడులోని మూడు ఎటిఎంలలో దొంగిలించిన సొమ్మును రవాణాచేస్తున్నట్లు తేలింది. వీరంతా హర్యానాకు చెందిన గ్యాంగ్‌గా తమిళనాడుపోలీసులు వెల్లడించారు. కంటైనర్ ట్రక్‌లో ఏడుగురు సభ్యులున్నట్లు పోలీసులు గుర్తించారు. వెనుకలతలుపును తెరిచి పోలీసులపై దాడికి దిగినట్లు తేలింది. ఆత్మరక్షణార్థం పోలీసులు జరిపిన కాల్పుల్లో ఒకరు చనిపోగా మరొకరికి తొడలో బుల్లెట్ గాయం తగిలింది. మిగిలిన అందరినీ కూడ ఆపోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో ఇద్దరు పోలీసులు కూడా తీవ్రంగా గాయపడినట్లు ఐజిపి సెంథిల్‌కుమార్ తెలిపారు. హర్యానానుంచి వచ్చిన ఏడుగురు సభ్యుల గ్యాంగ్ మూడు ఎటిఎంలను దోపిడీచేసారని వీరంతా కూడా త్రిసూర్‌లోని ఎస్‌బిఐ ఏటిఎంలనే టార్గెట్‌గా లూటీచేసారని, మొత్తం 60 లక్షలు కాజేసినట్లు తేలిందని చెప్పారు. ప్రస్తుతం సొమ్మును లెక్కిస్తున్నారని మొత్తం స్వాధీనంచేసుకున్న సొమ్ము ఎంత ఉందో వివరాలు వెంటనే తెలియజేస్తామన్నారు. తమిళనాడు పోలీసులు చెక్‌చేసేందుకు యత్నించగా ఈ కంటైనర్ హైవేపై ఆపకుండా దూకుడుగా వెళ్లిందని, ఈక్రమంలో రెండు టూవీలర్లను కూడా ఢీకొట్టినట్లు తెలిపారు. ఈ గ్యాంగ్‌మొత్తం హర్యానానుంచి వచ్చిందని వీరిని కట్టడిచేసేందుకు ముందు గాలిలోకి కాల్పులు జరిపామని, ఆ తర్వాత కూడా వినకపోవడం పైగా పోలీసులపైనే ఎదురుదాడికి దిగడంతో ఆత్మరక్షణార్థం కాల్పులుజరిపినట్లు పోలీసులు ఐజిపికి వివరించారు. ట్రక్‌లో ఉన్న నంబరుప్లేటు లేని కారును కూడా స్వాధీనంచేసుకున్నారు. ట్రక్కులో ఆయుధాలు, తుపాకులు వంటివి కూడా ఉన్నాయని అన్నింటినీ రికవరీచేసినట్లు ఐజి తెలిపారు,. ఈకారుసాయంతోనే రెక్కి నిర్వహించారు. ఎటిఎంలను బద్దలుకొట్టి తెరిచి కారును తిరిగి కంటైనర్‌లో ఉంచేవారు. అయితే దీనివల్ల సిసిటివికి ఈ కారు చిత్రాలు ఎప్పటికీ లభించని విధంగా జాగ్రత్తలు తీసుకున్నారు. గ్యాస్ కట్టర్లు, ఇతర కట్టర్ల సాయంతో ఎటిఎంలను బద్దలుకొట్టి నగదును దోపిడీ చేయడం వీరికి అలవాటని అన్నారు.

# అయోధ్యలో బయటి ఏజెన్సీల ప్రసాదాలపై నిషేధం

### రామాలయ ప్రధాన అర్చకులు సత్యేంద్రదాస్




**లక్నో, సెప్టెంబరు 27:** తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ తయారీలో కల్తీ వివాదం రాజుకున్న నేపథ్యంలో అయోధ్య, ప్రయాగరాజ్, మథుర ప్రాంతాలనుంచి కూడా తీవ్రస్థాయి విమర్శలు చెలరేగుతున్నాయి. ప్రసాదం తయారీ, పంపిణీల్లోకూడా సంస్కరణలుర ఆవాలని వారు సూచించారు. అయోధ్య ప్రధాన అర్చకులు సత్యేంద్రదాస్ మాట్లాడుతూ బయటి ఏజెన్సీలు తయారుచేసేన రపసాదాలను పూర్తిగా నిషేధించాలని కోరారు. దేవాలయాల్లో తయారీలో వినియోగించే స్వచ్ఛమైన నెయ్యి నాణ్యతపైనా ఆయన అనుమానాలు వ్యక్తం చేసారు. ప్రసాదాలన్నీ కూడా మొత్తం ఆలయ అర్చకుల పర్యవేక్షణలోనే తయారు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కొవ్వు, జంతుమాంసం నుంచి తయారుచేసిన నెయ్యిని వినియోగించారని టిటిడి దేవదేవుని ప్రసాదాన్ని అపవిత్రం చేసారన్న విమర్శలు ఇపుడు అంతర్జాతీయంగా విమర్శలకు తావిచ్చింది. ఇప్పటికే హిందూ సంఘాలు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కల్తీ వెనుక అంతర్జాతీయ కుట్ర ఉందని అయోధ్య ప్రధాన అర్చకులు అను మానించారు. ప్రసాదాల్లో ఇటువంటి అనుచిత పదార్థాలను కల్తీచేసి పవిత్ర హిందూ దేవాలయాలను అపవిత్రం చేయాలన్న కుట్ర కనిపిస్తోందన్నారు. మధులోని ధర్మరక్ష సంఘ ప్రాచీన కాలంనుంచి వసునతన్న ప్రసాదం తయారీ విధానాన్ని మార్చి వాణిజ్య పరంగా తయారుచేసే మిఠాయిలను మార్చివేసింది. పండ్లు, పూలు ఇతర ప్రకృతి వనరులతో తయారుచేసిన ప్రసాదాలను మాత్రమే వినియోగించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. సంఘ్ జాతీయ అధ్యక్షుడు సౌరభ్ గౌర్ మాట్లాడుతూ సాంప్రదాయంగా వస్తున్న ప్రాచీన కాలం తయారీ విధానాలనే అనుసరించాలని హిందూ ధార్మిక సంఘాలన్నీ వెల్లడించాయని, స్వచ్ఛమైనసాత్విక ప్రసాదాన్ని మాత్రమే పంపణీచేయాలని కోరారు. ప్రయాగరాజ్‌లోని సంగం సిటీలో అనేక దేవాలయాలు అలోప్ శాంకరీ దేవి, మడే హనుమాన్, మంకామేశ్వర్ దేవాలయాల్లో ఇప్పటికే భక్తులు తెచ్చే మిఠాయిలు, ప్రాసెస్ చేసిన ఉత్పత్తులను నిషేధించినట్లు వివరించారు. లలితా దేవి మందిరంలోని ముఖ్య అర్చకుడు మూరత్‌మిశ్రా మాట్లాడుతూ భక్తులు కేవలం నారికేళం, పండ్లు, డ్రైఫ్రూట్లు మాత్రమే తీసుకురావాలని విజనఒప్తిచేసారు. విచారణలో స్వచ్ఛత ఉన్నట్లు నిర్ధా రణ జరిగేంతవరకూ అలాంటి వాటిని అనుమతించకూడదని అన్నారు. లక్నోలోని మంకామేశ్వర్ దేశాలయంలోకూడా భక్తులు తెచ్చే బయటిప్రాంత మిఠాయిలను అనుమతించడం లేదు. గృహతయారీ పండ్లతో కూడిన ప్రసాదం మాత్రమే అనుమతిస్తోంది. బడే హనుమాన్ దేవాలయంలో అయితే లడ్డుప్రసాదం తామే తయారుచేస్తామని వెల్లడించింది.

# జపాన్ కొత్త ప్రధానిగా మాజీ రక్షణమంత్రి

### వచ్చేవారం ప్రమాణం చేయనున్న షిగెరు ఇషిబా



**టోక్యో, సెప్టెంబరు 27:** జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషిద వారసుడిగా మాజీ రక్షణమంత్రి షిగెరు ఇషిబా ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (ఎల్‌డిపి) అధ్యక్ష ఎన్నికల్లో ఆయన గెలుపొందారు. దీంతో వచ్చే వారం ఇషిబా దేశ 102వ ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఎల్‌డిపి పార్టీ అధ్యక్షుడిగా 2021లో కిషిద ఎన్నికైన సంగతి తెలిసిందే. ఆయన మూడేళ్ల పదవీకాలం ఈ నెలతో ముగుస్తుంది. దీంతో పార్టీకి అధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు. అవినీతి ఆరోపణల దృష్ట్యా కిషిద ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నారు. ఈ క్రమంలోనే పార్టీ అధినాయకత్వ పోస్టుకు తొమ్మిది మంది బరిలోకి దిగారు. వీరిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. ఎల్‌డిపి పార్లమెంట్ సభ్యులతోపాటు దాదాపు 10 లక్షల మంది సభ్యులు ఈ ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. తర్వాత ఓట్ల లెక్కింపు నిర్వహించి ఇషిబా విజయం సాధించినట్లు ప్రకటించారు. ప్రస్తుత ప్రధానమంత్రి కిషిద, ఆయన మంత్రివర్గం వచ్చే నెల 1వ తేదీన రాజీనామా చేయ నుంది. తర్వాత షిగెరు ఇషిబా నాయకత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు కానుంది. తదుపరి ప్రధానమంత్రిగా ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు. వచ్చే యేడాది జపాన్‌లో సాధారణ ఎన్నికలు జరగనున్న వేళ ఈ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి.

ప్రస్తుత ప్రధాని కిషిద.. పార్టీ కార్యక్రమాలకు టికెట్లు విక్రయించి రాజకీయ నిధులను సేకరించి కుంభకోణానికి పాల్పడ్డారని, ఇందులో 80కుపైగా ఎల్‌డిపి సభ్యులు భాగస్వామ్యం ఉందంటూ గతంలో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ పరిణామాలతో పార్టీలో, ప్రజల్లో ఆయన గ్రాఫ్ పడిపోతూ వస్తోంది. ఈ నేపథ్యంలో కిషిద తన కేబినెట్‌లో పలువురు మంత్రులను, పార్టీ కార్యనిర్వాహక సభ్యులను పదవుల్లోంచి తొలగించారు. ఆపై రాజకీయ నిధుల నియంత్రణ చట్టాన్ని కఠినతరం చేస్తూ కొత్త చట్టాన్ని తీసుకొచ్చారు. అయినా కిషిదకు ప్రజాదరణ క్షీణించడంతో ఈ యేడా ప్రారంభంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో పార్టీ పరాజయం పాలైంది. దీంతో వచ్చే సాధారణ ఎన్నికల్లో కొత్త వారిని ఎన్నికల బరిలో దింపే అవసరం ఎంతో ఉందని ఎల్‌డిపి సభ్యులు ఆయనను కోరినట్లు సమాచారం.

**ఇషిబా నేపథ్యం..** 67 యేళ్ల ఇషిబా కెరీర్ మొదట్లో బ్యాంకింగ్ రంగంలో పనిచేశారు. తన 29 యేళ్ల వయసులో 1986లో తొలిసారిగా పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. ప్రభుత్వ విధానాలను బహాటంగానే వ్యతిరేకిస్తూ వార్తల్లో ఉండేవారు. ఈ క్రమంలో కిషద ప్రభుత్వంలో ఆయనను పక్కనబెట్టారు. గత ఎల్‌డిపి ప్రభుత్వంలో రక్షణ శాఖ మంత్రిగా సేవలందించారు. పార్టీ అధ్యక్ష పదవికి ఆయన పోటీ పడటం ఇది ఐదోసారి.




## ఇజ్రాయెల్‌తో సంబంధాలు తెంచుకోమంటున్న ఇరాన్

**టెహ్రాన్, సెప్టెంబర్ 27:** అనేక దేశాలు తమపై ఒత్తిడి చేస్తున్నా, హమాస్‌ని నిర్మూలించేంతవరకు దాడులు ఆగవని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. ఇరాన్ మద్దతుతో నడుస్తున్న ఉగ్రవాద వర్గాలు గాజా, లెబనాన్‌ల్లో విధ్వంసం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఆగని దాడుల ఫలితంగా హెజ్బొల్లా గ్రూప్ ముఖ్యమైన నాయకులను నష్టపోతోంది. ఇరాన్ – ఇజ్రాయెల్ మధ్య రాజీకి అమెరికా, ఫ్రాన్స్‌లు చేసిన ప్రయత్నం బూడిదలో పోసిన పన్నీరయింది. ఇజ్రాయెల్‌తో దౌత్యపరంగా ఎటువంటి సంబంధాలు పెట్టుకోవద్దని, వారి దౌత్యవేత్తలను కూడా అనుమతించవద్దని ఇరాన్ ముస్లిం దేశాలకు తెలిపింది. నెతన్యాహు ప్రభుత్వంపై ఆంక్షలు తప్పనిసరి అని ఇరాన్ రక్షణశాఖా మంత్రి బ్రిగేడియర్ జనరల్ అజీజ్ నాసిర్జాదేహ్ స్పష్టం చేశారు. యెమెన్‌కు చెందిన హూతీ చీఫ్ అబ్దుల్ మాలిక్ ఇజ్రాయెల్‌తో ఎటువంటి లొంగుబాటు ఉండకూడదని హెచ్చరించారు. అమెరికా, ఫ్రాన్స్, ఇతర దేశాల 21–రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదనను గురువారం నెతన్యాహు కొట్టిపడేశారు. లెబనాన్‌పై తీవ్రంగా దాడిచేయాలని సైన్యాన్ని ఆదేశించారు. "ఇజ్రాయెల్ అనుసరిస్తున్న విధానం సరైనదని, మా లక్ష్యాలను సాధించేంతవరకు దాడులు జరపటం ఆపమని చెల్లాచెదురైన ఇజ్రాయెల్ పౌరుల పునరావాసమే మా లక్ష్యం" అని నెతన్యాహు విశదీకరించారు.

## సంక్షోభం ఏదైనా యుద్ధం సమాధానం కాదు..

### వ్యాపారరీత్యా రష్యాకు ఆయుధాలు సరఫరా

### ఇరాన్ వైస్‌ప్రెసిడెంట్ జావేద్ జరీఫ్



**టెహ్రాన్, సెప్టెంబరు 27:** రష్యా–ఉక్రెయిన్‌ల మధ్య చాలాకాలంగా భీకర యుద్ధం కొనసాగుతోంది. ఈ యుద్ధంలో వేలాదిమంది మరణించారు. ఈ నేపథ్యంలో రష్యాకు ఇరాన్ ఆయుధాలు సరఫరా చేస్తుందనే విషయం విదితమే. ఈ క్రమంలో ఇరాన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జావేద్ జరీఫ్ మళ్లీ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. అయితే ఏ సంక్షోభానికైనా యుద్ధం సమాధానం కాదంటూనే రష్యాతో వ్యాపార సంబంధం కొనసాగిస్తున్నామని జరీఫ్ పేర్కొనడం గమనార్హం. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. 'ఏ సంక్షోభానికైనా యుద్ధం సమాధానం కాదని మేము విశ్వసిస్తాం. యుద్ధంలో అన్నీ కోల్పోవాల్సి వస్తుంది. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిన అగ్రరాజ్యం అమెరికా మాపై ఆంక్షలు విధించి వాణిజ్యపరమైన అవకాశాలు మూసేసింది. కష్టకాలంలో సాయం చేసేవారిని టెహ్రాన్ ఎప్పటికీ మరిచిపోదు. మేము వ్యాపార, వాణిజ్య సంబంధాలను పెంచుకుంటున్నాం. అందులో భాగంగానే రష్యాతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తాం. ఇరాన్‌లో అన్ని వ్యాపారాలను ఎందుకు మూసివేశారో యూరోపియన్లు సమాధానం చెప్పాలి. ఇరాన్ ఏమైనా ఒప్పందాలను ఉల్లంఘించిందా? అని జరీఫ్ ప్రశ్నించారు. ఇకపై ప్రతిఒక్కరూ తమతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి సమగ్ర ప్రణాళికల నుంచి అమెరికా వైదొలగడంతో ఏర్పడిన సంక్షోభాన్ని ముగించాలనే దానిపై తాము చర్చలకు సిద్ధంగా ఉన్నామని జరీఫ్ ప్రకటించారు. 2015నాటి ఇరాన్, అమెరికాకు మధ్య జరిగిన అణుఒప్పందాన్ని తోసిరాజని అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2018లో ఇరాన్‌పై కఠిన ఆంక్షలు విధించారు. దానివల్ల ఇరాన్ చమురు ఎగుమతులు, బ్యాంకులు, నౌకా రవాణా సంస్థలకు నష్టంవాటిల్లింది.

## మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు వచ్చే నెల భారత్ రాక

### ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోడీతో చర్చలు



**మాలె, సెప్టెంబరు 27:** మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు వచ్చే నెల రెండో వారంలో అధికారికంగా భారత్‌లో పర్యటించనున్నట్లు అక్కడి అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఉభయ దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ఆయన ప్రధాని నరేంద్రమోడీతో చర్చించనున్నట్లుగా ఆ వర్గాలు తెలిపాయి. ఇటీవల రెండు దేశాల మధ్య తలెత్తిన దౌత్య విభేదాల అనంతరం ముయిజ్జు భారత్‌కు రావడం ఇది రెండోసారి. ప్రధానిగా నరేంద్రమోడీ మూడోసారి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఇతర దేశాధినేతలతోపాటు ముయిజ్జు హాజరయ్యారు. అక్టోబరు 7–9 తేదీల్లో ఆయన భారత పర్యటనకు రానున్నారని, 8న ప్రధాని మోడీ, ఇతర అధికారులతో చర్చలు జరపనున్నారని సమాచారం.

## వాయుకాలుష్య నియంత్రణ విఫలంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27:** ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ ఢిల్లీలో వాయుకాలుష్య నివారణలో విఫలమైందని సుప్రీంకోర్టు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. పంటల ద్వారా వచ్చే వ్యర్థాలను కాల్చే విషయంలో ఏ కమిటీని ఏర్పాటు చేయలేదని, ఇదివరకు కమిషన్ చెప్పినవి కేవలం గాల్లో మాటలేనని సుప్రీంకోర్టు చురకలు వేసింది. కాలుష్యాన్ని అరికట్టేందుకు కమిషన్ తక్షణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నది. సిఏక్యూఎం చట్టం అమలు కావటం లేదు. ఇందుకు కమిటీల ఏర్పాటు ఏది? మీరు తీసుకున్న చర్యలు ఏవి? గతకాలపు మాటలు గాల్లో మాటలు అని సుప్రీంకోర్టు మండిపడింది. ఈ వైఖరి మీకు తగదని పేర్కొన్నది. దీనికి సమాధానంగా వాయుకాలుష్య నియంత్రణకు మూడు ఉపకమిటీలను వేశామని, మూడు నెలలకోసారి కమిటీ సమావేశాలు ఉంటున్నాయని సుప్రీంకోర్టుకు సిఏక్యూఎం ఛైర్ పర్సన్ వివరించారు. అప్పుడప్పుడు జరిగే సమావేశాల వలన ఏం ప్రయోజనం ఉందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఇన్ని చర్యలు తీసుకొన్నా కూడా సామర్థ్యలోపానికి కారణం ఏమిటని నిలదీసింది.



## ఎఫ్ఐసిసిఐ పరిశ్రమ సమావేశం

7వ పేజీ తరువాయి..

భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఏపీలో కెమికల్స్ అండ్ పెట్రో కెమికల్స్ పరిశ్రమను అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి పూర్తి మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. విశాఖపట్నంలో ఎంపి శ్రీభరత్ మాట్లాడుతూ ఏపీ సహజ వనరులు, పెద్ద చమురు శుద్ధి కర్మాగారం ఉనికి, క్రియాశీలమైన ఔషధ రంగం అర్హత కలిగిన యువత శ్రామిక శక్తి యొక్క పెద్ద సమూహా లభ్యత గురించి ప్రస్తావించారు. యుఎస్ఏ ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశం కొత్త ఔషధాల ఆవిష్కరణ ప్రక్రియను వేగవంతం చేయగల ఆర్ అండ్ బి కోసం నిధులకు మెరుగైన ప్రాప్యతను అందించాల్సిన అవసరాన్ని కూడా ఆయన వివరించారు. ఇక్కడ వాణిజ్య ఉత్పత్తి కోసం ఒక ఔషధాన్ని క్లియర్ చేయడానికి 10 సంవత్సరాలు వరకు పట్టవచ్చని తక్షణ శ్రద్ధఅవసరమయ్యే మరో అంశం ఏమిటంటే ,పెరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యల, మానవులతో సహా అన్ని రకాల జీవితాలలో మైక్రోప్లాస్టిక్ ఉనికికి దారి తీస్తుందని అన్నారు. తత్ఫలితంగా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. పరిశ్రమ ఆలోచిన వృద్ధిని దృష్టిలో ఉంచుకొని భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక అంచనాలకు తగ్గట్టుగా విద్య నాణ్యత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని కూడా ఆయన పేర్కొన్నారు. ఇతర విమానాశ్రయాల ద్వారా కార్గోరూటింగ్‌లో సమయం వృధా కాకుండా చూసేందుకు వైజాగ్‌లోని ఎయిర్ కార్గో సౌకర్యాలు వేగవంతంగా ఉండాలని అన్నారు. భారత ప్రభుత్వ కెమికల్స్ అండ్ పెట్రోకెమికల్స్ విభాగం సంయుక్త కార్యదర్శి దీపాంకర్ అరోన్ మాట్లాడుతూ రాబోయే ప్రవర్తన గురించి వివరించారు. సాంకేతికత బదిలీ అయినా లేదా తయారీ అయినా అందుబాటులో ఉండే అవకాశాలను పూర్తిగా ఉపయోగించుకోవాలని అందరూ ముందుకురా పాల్గొనాలని కోరారు.

## 41, 42వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీ

7వ పేజీ తరువాయి..

శివప్రసాద్ రెడ్డి, బిజెపి సౌత్ ఆత్తిలి శంకర్రావు కూటమి వార్డు అధ్యక్షులు మధుబాబు ఆంథోనీ శేఖర్, సంజీవరావు, నాగమణి, రమణ, ఖాదర్ బాబు, సాంబ లతో పాటు కూటమి శ్రేణులు జుబేర్ బానోజీరావు అలెక్య కృష్ణ గవర రమణ జోనల్ కమిషనర్ రాము, ఏపిడి వస్తు పాల్గొన్నారు. అనంతరం ద్వారకా నగర్ 2 వ లైన్‌లో కోరాయ మేకర్స్ నూతన ప్రీమియం మల్టీ బ్రాండెడ్ మెగా ఫుట్వేర్ షోరూమ్‌ను దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. డీకే, సునీల్, టీడీపీ ఇన్చార్జి సుధాకర్, నార్త్ ఇన్చార్జి ఉషాకిరణ్, సౌత్ ఇన్చార్జి శివప్రసాదరెడ్డి, బీజెపి సౌత్ ఆత్తిలి శంకర్రావు జోనల్ కమిషనర్ రాము పాల్గొన్నారు.

## సిఎంఆర్ షాపింగ్ మాల్ 35వ స్టోరు

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఒడిశా రాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సిఎంఆర్ టెక్స్‌టైల్స్ జ్యూయలర్ ప్రైవేట్ లిమిటెడ్ సిఎంఆర్ షాపింగ్ మాల్‌ను ఫులాంగ్ చౌరస్తా హైదరాబాద్ రోడ్డు నిజామాబాద్‌లో సెప్టెంబర్ 27వ తేదీన నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ ఘనంగా ప్రారంభించారు. సిఎంఆర్ ఫౌండర్ ఛైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ తమ సంస్థను గత 4దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని తెలుపుతూ 35వ షోరూమును నిజామాబాద్‌లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సిఎంఆర్ లో షాపింగ్ అంటే ప్రపంచ స్థాయి అనుభూతి కలిగేలా ఉంటుందన్నారు.ప్రజలు తమకు కావాల్సిన అన్ని రకాల వేడుకలకు సిఎంఆర్ తగు విధంగా అన్ని మోడల్స్‌లో కుటుంబమంతటికీ నచ్చే విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించడం తమ ప్రత్యేకత అన్నారు. తమ సొంత మగ్గాలపై నేయించిన వస్త్రాలను మార్కెట్‌లో మరెవ్వరూ ఇవ్వని ధరలకు సిఎంఆర్ అందిస్తున్నారన్నారు. సిఎంఆర్ మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ తన 35వ షోరూమును నిజామాబాద్ లో ప్రారంభించటం చాలా ఆనందంగా ఉందన్నారు. సిఎంఆర్ అంటే ది వన్ స్టాప్ షాప్ అంటే ఫ్యామిలీ అందరికీ నచ్చే విధంగా అన్ని రకాల వెరైటీలు డిజైన్లు లభిస్తాయన్నారు. తమ వద్ద అందరికీ అందుబాటులో ధరలలో లక్షలలో డిజైన్లు వేల్లో వెరైటీలు లభిస్తాయన్నారు. సినీ హీరో రామ్ పోతినేని సినితార పాయల్ రాజ్‌పుత్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు రామ్ పోతినేని మాట్లాడుతూ సిఎంఆర్ గత 40 సంవత్సరాలుగా వస్త్ర వ్యాపార రంగంలో క్వాలిటీకి డిజైన్స్‌కు ప్రత్యేకతగా నిలుస్తూ తెలుగురాష్ట్రాలలో అగ్రగామిగా నిలిచిందని కొనియాడారు. సిఎంఆర్ అంటే కుటుంబమంతటికీ మెచ్చే కంప్లీట్ పాయల్ రాజ్‌పుత్ అన్ని సెక్షన్లు తిరిగి పరిశీలించారు. సిఎంఆర్ అంటేనే క్వాలిటీతో రారాజన్నారు. ప్రస్తుత తరానికి అనుగుణంగా అన్ని రకాల వెరైటీలు ఉన్నాయన్నారు. ఇక్కడ అని రకాల వస్త్రాలు అందరికీ అందుబాటులో ధరలలో ఉన్నాయని కొనియాడారు. అదేవిధంగా అభిమానులతో అభివాదం చేస్తూ డ్యాన్సులు వేస్తూ నిజామాబాద్ ప్రజలను ఉర్రూతలూగించారు.

## శ్రీకనకమహాలక్ష్మీ దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా శోభారాణి బాధ్యతలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం బురుజుపేటలో వేంచేసి యున్న శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా ఉప కమిషనరుగా కె.శోభారాణి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక ఇంజనీరు సిహెచ్‌వి రమణ, సహాయ కార్యనిర్వహణాధికారి టి.తిరుమలేశ్వర రావు పర్యవేక్షకులు పద్మజ, ఎంవి రమణ, ఏ.తిరుపతిరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రావెల్ ఐక్యూ విజయవంతమైన జర్నీ

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ట్రావెల్ ఐక్యూ విజయవంతమైన జర్నీ వరుసగా అవార్డులతో టూరిజం అవార్డును అందుకున్న ఏకైక సంస్థ ట్రావెల్ ఐక్యూ టూరిస్టులకు యాత్రికులకు ట్రావెల్ గైడ్‌గా వ్యవహరిస్తూ వారికి ఆయా చోట్ల అవసరమైన సేవలను అందిస్తూ వారి అభిమానాన్ని చూరగొన్న సంస్థ విశాఖలోని ట్రావెల్ ఐక్యూ సంస్థ 2011లో చిన్న స్థాయి నుంచి తన కార్యకలాపాలను ప్రారంభించిన ఈసంస్థ అనతి కాలంలోనే పలువురి అభిమానులను తమ సేవల ద్వారా అందుకుంది ఈక్రమంలోనే ఏపీ ప్రభుత్వం ప్రతి ఏటా ఇచ్చే టూరిజం అవార్డులలో ఉత్తమ అవార్డేటూగా ట్రావెల్ ఐక్యూ సంస్థ గత ఐదుసార్లుగా దక్కించుకుంది. ఈసారి కూడా తమ ఉత్తమ సేవలకు గానూ ఈఅవార్డును సాధించింది రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ట్రావెల్ ఐక్యూ ఎండి ఉషా ప్రియ కొడాలి ఈ అవార్డును అందుకున్నారు. తాము అందిస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సాహం చడంపై ఎండి ఉషా ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమ కార్యకలాపాలు విశాఖ విజయవాడల నుంచి అందిస్తున్నామని దేశ వ్యాప్తంగా ప్రపంచ వ్యాప్తంగా టూరిజం ఆపరేట్లతో సమన్వయం చేసు కుంటూ తమ ఖాతాదారులకు ఉత్తమ సేవలను అందిస్తున్నామని ఉపసంహరించారు. త్వరలోనే తిరుపతిలో కూడా తమ కార్యాలయాన్ని ప్రారంభించి కార్యకలాపాలను మరింత విస్తృతం చేస్తామని చెప్పారు.

## రైల్వేశాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా సీఎం రమేష్

7వ పేజీ తరువాయి..

నియమించినందుకు ప్రధాని నరేంద్ర మోడీ స్పీకర్ ఓం బిర్లా అమిత్‌షా, జేపీ నడ్డాకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. తనను నమ్మి గురుతర మైన బాధ్యతలు అప్పగిస్తూ ఉన్నత స్థాయికి చేరుకునేలా ప్రోత్సహి స్తున్నందుకు ప్రధాని నరేంద్ర మోడీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. అలాగే అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా శుభాకాంక్షలు తెలియజేసిన కూటమి నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.


# CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

## CHANGE OF NAME

★ I, KRISHNAVENI BOYINA W/o BOYINA VENKATA RAMANA, previously called KRISHNAVENI ALIAS KEERTHI BOYINA R/O D.No. 1-91-19/2, PNo.16, MVP COLONY, VIZAG, now changed my name from KRISHNAVENI ALIAS KEERTHI BOYINA to KRISHNAVENI BOYINA Hence forth I will be called as KRISHNAVENI BOYINA for all purposes.
(Ro.No.25403)

★ I, KOTAGIRI VENKATA SATYA DEVI PRASAD S/o KOTAGIRI KRISHNA MURTY, previously called KOTAGIRI VENKATA SATYANARAYANA DEVI PRASAD R/o D.No.19/4, GARIVIDI, VIZIANAGARAM, now changed my name from KOTAGIRI VENKATA SATYANARAYANA DEVI PRASAD to KOTAGIRI VENKATA SATYA DEVI PRASAD. Henceforth I will be called as KOTAGIRI VENKATA SATYA DEVI PRASAD for all purposes.
(Ro.No.25443)

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




## రక్షణ రంగంలో ధ్వనిశాస్త్రం అత్యంత కీలకం : డిఆర్‌డిఓ డిజి శ్రీనివాసరావు

గోపాలపట్నం, సెప్టెంబరు 27, ప్రభాతవార్తః

భారత దేశ రక్షణ రంగ వ్యవస్థలో ధ్వనిశాస్త్రానికి అత్యంత కీలక భూమిక వుందని డిఆర్‌డిఓ డైరెక్టర్ జనరల్ (నావల్ సిస్టమ్స్ అండ్ మెటీరియల్స్) డాక్టర్ వై.శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. స్థానిక నావికా సమర శాస్త్ర మరియు ప్రయోగశాల(ఎన్ఎస్‌టిఎల్)లో రెండు రోజుల పాటు జరగనున్న జాతీయ ధ్వనిశాస్త్ర సదస్సు శుక్రవారం ప్రారంభమయ్యింది. సదస్సులో శ్రీనివాసరావు ప్రసంగిస్తూ సదరు అంశంలో పూర్తి స్థాయి పురోగతి సాధిస్తే తీర ప్రాంత రక్షణ వ్యవస్థ మరింత బలపడుతుందన్నారు. ఈ మేరకు రక్షణ రంగ శాస్త్రవేత్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డిజి (రిసోర్సస్ అండ్ మేనేజిమెంట్ డాక్టరు మను కొరుల్లా ప్రసంగిస్తూ ప్రస్తుతం ప్రపంచం ధ్వని కాలుష్యంతో పోరాడుతుందని, వైద్యపరంగా కూడా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. జల అంతర్భాగ రక్షణ వ్యవస్థలో ధ్వని తరంగాల పాత్ర ఎంతో ప్రత్యేకత సంతరించుకుని వుంటుందన్నారు. ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్ ప్రసంగిస్తూ ధ్వనిశాస్త్ర వ్యవస్థలో ఎన్ఎస్‌టిఎల్ చేపట్టిన పరిశోధనలను వివరించారు. డాక్టర్ డికె అస్వాల్, పివిఎస్.గణేష్‌కుమార్, డాక్టర్ వి.రామకృష్ణ, డాక్టర్ మహావీర్ సింగ్ తదితరులు ప్రసంగించారు. సదస్సులో దేశ నలుమూలల నుండి వచ్చిన వందలాది మంది నిష్ణాతులు పాల్గొన్నారు. 10 సంస్థలకు చెందిన ధ్వనిశాస్త్రానికి సంబంధించిన ఉత్పత్తులను ప్రదర్శించారు.

## ఆరిలోవ పోలీసుస్టేషన్‌కు పెద్ద దిక్కు కరువైంది

### నెల రోజులు గడుస్తున్న పోలీస్ స్టేషన్‌కు హాజరుకాని నూతన సీఐ - సీఐ లేకపోవడంతో పెట్రేగిపోతున్న ఆకతాయిలు

ఆరిలోవ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



గత నెల రోజులుగా ఆరిలోవ పోలీస్ స్టేషన్‌కు పెద్ద దిక్కు కరువైయింది. అసలే ఆరిలోవ.. నిత్యం గొడవలు, తగదాలు ఏ సమయాన ఏం జరుగుతుందో తెలియని ప్రాంతం. అలాంటి ఆరిలోవలో నెల గడుస్తున్న ఇప్పటికి కొత్త సీఐ రాకపోవడం బాధకరమే అని చెప్పవచ్చు. ఇప్పటికే ఆరిలోవ పోలీసు స్టేషన్‌లో సిబ్బంది కరువుతో అల్లరి ముఖాలు ఆగడాలు రోజు రోజుకు పెట్రేగిపోతున్నాయి. కేవలం ముగ్గురు ఎసైలతో పోలీసుస్టేషన్ నడుస్తుంది. గతంలో ఇక్కడ సీఐగా పనిచేసిన జి. గోవిందరావు బదిలీపై వెళ్లగా, తరువాత హెచ్. మల్లేశ్వరరావును నియమించినట్లు పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. కాని ఇప్పటివరకు ఆయన రాకపోవడంతో ఇంచార్జ్ సీఐగా వాసిమిశెట్టి శ్రీనివాసరావుపై బాధ్యతలు వేశారు. ప్రస్తుతం ఆయన కూడా రాకపోవడంతో పోలీసు స్టేషన్ ఎస్ఐలపై ఆధారపడి సాగుతుంది. ఎన్నో సమస్యలతో స్టేషన్‌కు వచ్చిన పిర్యాదుదారులు వెనక్కి తిరిగి వెళ్లే పరిస్థితి కనిపిస్తుంది. ప్రతి ఆదివారం రౌడీషీటర్ల కౌన్సిలింగ్ పోలీసు స్టేషన్ ప్రాంగణంలో జరుగుతున్న విషయం తెలిసిందే. కానీ ఇప్పుడు కౌన్సిలింగ్ జరుగుతున్న నామమాత్రంగానే జరుగుతుందని, అదే విధంగా చోటనాయకులు సెటిల్మెంట్లు స్టేషన్‌లో జోరుగా సాగుతున్నాయిని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ స్పందించి ఆరిలోవ పోలీసుస్టేషన్‌కు నూతన సీఐను నియమించాలని ఆ ప్రాంతా ప్రజలు ఆశగా కోరుతున్నారు.



## ముఖ్యమంత్రిని కలిసిన బొచ్చ వేదవ్యాస్

విశాఖపట్నం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ స్థాపన గురించి సవివరమైన చర్చలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుని బిజెపి నాయకులు బొచ్చ వేదవ్యాస్ కలిశారు. ఈ మేరకు విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పనాయుడుతో కలిసి అమరావతి వెలగపూడి లోని చంద్రబాబు నివాసంలో శుక్రవారం కలిశారు. విశాఖలో వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ స్థాపించడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. విశాఖపట్నానికి పచ్చదనం, సుస్థిర భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి దార్శనికతకు సుస్థిర భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి దార్శనికతకు దోహదపడాలనే లక్ష్యంతో వేదవ్యాస్ పలు ఆలోచనలు, ప్రతిపాదనలు ముఖ్యమంత్రికి సమర్పించారు.

## విశాఖకు ఐటి కంపెనీలను తీసుకురావాలి : మంత్రి నారాలోకేష్‌కు బొత్ససురేష్ కుమార్ విజ్ఞప్తి

విశాఖపట్నం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



విశాఖను ఐటి హబ్‌గా తీర్చిదిద్దేందుకు మంత్రి నారాలోకేష్ చేస్తున్న కృషి అభినందనీయమని బిజెపి నాయకులు బొచ్చ సురేష్ కుమార్ అన్నారు. విశాఖ పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్య, ఐటిశాఖల మం త్రి నారా లోకేష్ నిబొత్స సురేష్ కుమార్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో విశాఖలో ఐటి రంగం అభివృద్ధికి తీసుకున్న చర్యలు, ఏపిటిఏవ చేసిన సమన్వయ చర్యలు, గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన నష్టం తదితర అంశాలను సురేష్ కుమార్ లోకేష్‌కు వివరించారు. పర్యాటకంగా విశేషమైన గుర్తింపు అన్ని వసతులు వున్న దృష్ట్యా విశాఖకు ఐటి కంపెనీలను తీసుకువచ్చేందుకు ముమ్మర కృషి చేయాలని కోరారు. విశాఖకు ఐటి కంపెనీలు రావడం వల్ల యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు.



## మద్యంషాపుల్లో యాత కులానికి ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి

### ఐటీ శాఖ మంత్రి లోకేష్ కి వినతిపత్రం అందజేత

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన మద్యం షాపుల్లో ఉత్తరాంధ్ర ప్రాంతంలో అత్యంత వెనుకబడిన యాత కులానికి ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసి వినతి పత్రం సమర్పించిన ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజుగౌడ్ యాత యాతకులానికి అట్రాసిటీ యాక్ట్ , ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే కల్లుగీత కులాలకు పది శాతం మద్యం షాపుల్లో రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన యాత శెట్టిబలి. గౌడ ఈడిగా శ్రీశైన కులాల్లో అత్యంత వెనుకబడిన అత్యంత వెనుకబడినకులం మా యాత కులం ఇప్పటివరకు మా కులం చట్టసభల్లో గాని ఎమ్మెల్సీ గానిఎంపీ గాని జడ్పిటీసీ గాని ఎంపిటీసి గాని ప్రభుత్వంలో మాకు స్థానం కల్పించలేదని సామాజికంగా ఆర్థికంగా వెనుకబడి స్వతంత్రం వచ్చి 76సంవత్సరాలు కాలంలో రాజకీయంగా సామాజికంగా వెనుకబడి ఉన్నామని అన్నారు.

## బాలికకు న్యాయం జరిగింది

గోపాలపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మైనర్ బాలికకు న్యాయం జరిగింది తెలిసి తెలియని వయసులో వున్న బాలికను మాయమాటలతో పలుమార్లు యవకుడు లైంగింకంగా కలవడంతో గర్భవతి అయ్యింది ఏడునెలల గర్భంతో వున్న బాలికను పెళ్ళి చేసుకోవడానికి యువకుడు నిరాకరించడంతో బాలిక తల్లిదండ్రులు ఇది వరకు పోలీసుల నాశ్రయించారు. ఇరువురిని పిలిచి మానవీయ కోణంలో కౌన్సిలింగ్ ఇవ్వడంతో యువకుడు పెళ్ళికి అంగీకరించాడు. అయితే రోజులు గడిచే కొద్దీ పెళ్ళికి నిరాకరించడంతో సమస్య మళ్ళీ మొదలయ్యింది దీనిపై వార్తలో మైనర్‌బాలికపై అత్యాచారం శీర్షికన వార్త వెలువడంతో గోపాలపట్నం స్టేషన్ హౌస్ అధికారి కె సురేష్ ఇరువరితో పాటు బంధువులను కూడా శుక్రవారం స్టేషన్‌కు పిలిపించారు యువకుడిపై కేసు కట్టేందుకు సిద్ధమవడంతో బాలికను వివాహం చేసుకునేందుకు యువకుడు అంగీకరించాడు. దీనికి బాలిక తల్లిదండ్రులు కూడా అంగీకారం తెలపడంతో కథ సుఖాంతమయ్యాంది. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ కేసు నమోదు చేస్తే బాలిక జీవితం అంధకార మయిపోతుందన్న కోణంలో పరిస్థితులను వివరించామని తెలిపారు. కేవలం బాలికను అన్యాయం జరగకూడదన్న ఉద్దేశ్యంతో వారి కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు పెళ్ళి జరిగేలా కౌన్సిలింగ్ చేపట్టామని తెలిపారు రెండు మూడు రోజుల్లో పెళ్ళి చేస్తామని వారి కుటుంబీకులు ఈ సందర్భంగా అంగీకరించారన్నారు. మొత్తం మీద బాలికకు న్యాయం జరగడంతో కుటుంబీకులతో పాటు స్ధానికులు కూడా హర్షం వెలిబుచ్చుతున్నారు.

## యాన్యువల్ ధరల సర్దుబాట్లను ప్రకటించిన డీహెచ్‌ఎల్ ఎక్స్‌ప్రెస్

ఆరిలోవ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ప్రపంచంలోని ప్రముఖ ఇంటర్నేషనల్ ఎక్స్‌ప్రెస్ సర్వీస్ ప్రొవైడర్ డిహెచ్‌ఎల్ ఎక్స్‌ప్రెస్ ధరల సర్దుబాట్లను ప్రకటించింది. ఇది జనవరి 1, 2025 నుండి అమలులోకి వస్తుంది. భారత్‌లో సగటు పెరుగుదల 6.9 శాతంగా ఉండనుంది. లాజిస్టిక్స్ ల్యాండ్ స్కేప్‌పై భౌగోళిక రాజకీయ డైనమిక్స్, సప్లై చెయిన్ అంతరాయాల ప్రభావం కొనసాగుతున్నప్పటికీ ప్రపంచవ్యాప్తంగా స్థిరమైన, నమ్మదగిన సేవలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నామని ఆర్ ఎస్ సుబ్రమణియన్ ఎస్ వి పి దక్షిణాసియా, డీహెచ్‌ఎల్ ఎక్స్‌ప్రెస్ అన్నారు. వార్షిక ధరల సర్దుబాటుతో, దాని స్థిరత్వం, అడాప్టబిలిటీని పెంచడానికి మేము మా నెట్వర్క్లో పెట్టుబడి పెట్టడం కొనసాగించవచ్చు. బాహ్య పరిస్థితులతో సంబంధం లేకుండా మా వినియోగదారుల వ్యాపారులకు స్థిరమైన మద్దతును అందించవచ్చు. డిహెచ్‌ఎల్ ఎక్స్‌ప్రెస్ సేవలందించే 220కి పైగా దేశాలు, భూభాగాలలో జాతీయ అంతర్జాతీయ అధికారులు ఈ చర్యలను క్రమం తప్పకుండా అప్డేట్ చేస్తారు.

## పాపనివారణకు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పూజలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

తిరుపతి అడ్డూ కల్తీ నేపథ్యంలో పాప నివారణకై అచ్చుతాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు కూటమి నాయకులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గత ప్రభుత్వ హాయాంలో ఎంతో పవిత్రమైన తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి వారి లడ్డు ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించారన్నారు. పాప నివారణకై డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ స్ఫూర్తితో వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## విదేశీ పర్యాటకానికి చిరునామాగా విశాఖను తీర్చిదిద్దుతాం

విశాఖపట్నం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ ఉత్తమ సేవలను అందిస్తూ సకల సౌకర్యాలను కల్పిస్తూ విశాఖపట్నం నగరాన్ని విదేశీ పర్యటకానికి చిరునామాగా నిలుపుతామని దానికి తగ్గ అన్ని రకాల చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వి.ఎం.ఆర్‌డిఏ సహకారంతో అతి త్వరలోనే సైన్స్ మ్యూజియం కూడా ప్రారంభించి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ప్రపంచపర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం స్థానిక వి.ఎం.ఆర్‌డిఏ చిల్డ్రన్ ఏరినాలో జిల్లా యంత్రంగం, టూరిజం శాఖ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర ప్రముఖులు, విద్యార్థులు భాగస్వామ్యమయ్యారు. వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలలో ఏళ్లనాటి వారసత్వ పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, వాటి గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన భాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. విజ్ఞాన, వినోదాత్మక పర్యాటకం, విదేశీ పర్యాటకం అభివృద్ధికి ఇక్కడ పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని ఈ మేరకు యంత్రాంగం తరుపున చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు, ఉత్తమ ఫోటో గ్రాఫర్లకు కలెక్టర్ అవార్డులు అందజేశారు. అనతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కూచిపూడి, భరతనాట్యం ఇతర ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఎడ్యుకేషనల్ టూరిజం ఐటెనరీ ఆవిష్కరణ చేశారు.

## తీరనున్న కష్టాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేసే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోంది. రుణం సమకూర్చడం, భూముల విక్రయం వంటివి పరిశీలిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆర్థికంగా నష్టాల్లో ఉన్న రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (వైజాగ్ స్టీల్ ప్లాంట్)ను మరో ప్రభుత్వరంగ సంస్థ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో విలీనం చేసే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోంది. ప్రస్తుతం వివాఖ స్టీల్ ప్లాంట్ ఆర్థికంగా నిర్వహణ పరంగా నష్టాలను ఎదుర్కొంటోంది. దీన్ని అధిగమించేందుకు సెయిల్ విలీన అంశాన్ని ఒక ప్రత్యామ్నాయంగా కేంద్రం బావిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపారు. స్టీల్ ప్లాంట్‌కు చెందిన భూములను ఎన్ఎండీసీకి విక్రయం , బ్యాంకు రుణాలు వంటి ప్రత్యామ్నాయ అంశాలనూ కేంద్రం పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిసింది. ఇటీవల వైజాగ్ స్టీల్ ప్లాంట్ అంశంపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో కేంద్ర ఉన్నతాధికారులు ఈ మేరకు భేటీ అయ్యారు. వైజాగ్‌స్టీల్ ప్లాంట్ విషయంలో శాశ్వత పరిష్కారం కోసం కేంద్రం ప్రయత్నాలు చేస్తో ంది. ప్రస్తుతం ఉక్కు మంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్న రాష్ట్రయ ఇస్పాత్ నిగమ్ విమిటెడ్ సెయిల్‌ను విలీనం చేసే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోంది. ప్లాంట్‌ను రుణాలు అందించడం పెలెట్ ప్లాంట్‌కోసం 1500 నుండి 2 వేల ఎకరాల భూమిని విక్రయించే యోచన కూడా ఉంది అని సమాచారం నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించాలని కేంద్రం గతంలో నిర్ణయం తీసుకుంది. కనీస సామర్థ్యంతో పనిచేస్తుండమే నష్టాలు పెరిగిపోవడానికి కారణమని కేంద్రం అంచనాకు వచ్చింది. మరోవైపు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు కొన్ని నెలలుగా ఆందోళన చేస్తున్నారు. ఇతర ఉక్కు పరిశ్రమల మాదిరిగా సొంతంగా గనులు లేకపోవడమే విశాఖ స్టీల్‌ప్లాంట్ నష్టాలకు కారణమని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. సెయిల్‌లో విలీనం చేయాలన్న డిమాండ్‌ను కూడా కార్మిక సంఘాలు చేస్తున్నాయి. ఈ నేపద్యంలో స్టీల్ ప్లాంట్ మనుగడ కోసం సెయిల్‌లో విలీనం అంశాన్ని కేంద్రం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

## తోటాడలో ఇది మంచి ప్రభుత్వం

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మండలంలో తోటాడలో పంచాయితీ త్రిమూర్తులు వారి గుడి వద్ద మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం అధ్యక్షతన కూటమి ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ముగింపు సభ నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్నా ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో ఈ రాష్ట్రం ఈ వంద రోజుల్లో ఎన్నొ మంచి నిర్ణయాలు, ఎన్నొ కార్యక్రమాలు అమలు పరచటం ద్వారా ఈ రాష్ట్ర ప్రగతికి పురోగతికి ఎంతో దోహద పడుతుందన్నారు. నియోజకవర్గంలో ఈ వంద రోజుల్లో ఎన్నొ కాలువల్లో పూడిక తీయడం ద్వారా భారీ వర్షాలు నుంచి ముంపుకు గురి అవకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ఇటు ప్రజలకు అటు నివాసయోగమైన గ్రామాలకు ముంపు నుంచి రక్షించడం జరిగిందన్నారు. అభివృద్ధితో పాటు సంక్షేమ విషయంలో కూడా ఈ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ నియోజక వర్గంగా తీర్చిదిదద్దడంలో ఈ వంద రోజులలో ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. ఎంపీపీ మళ్ల జయలక్ష్మీ, పొలమరశెట్టి మురళి, దొడ్డి శ్రీను మాజీ సర్పంచ్ దాడి వీరమహాలక్ష్మీ మళ్ల నాయుడు, కొర్రపాటి వీర రాజశేఖర్ నాగశివ పాల్గొన్నారు.



## 3 నుంచి శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

జగదాంబ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

పెందుర్తి శ్రీరాంపురం పంచాయతీ సాధుమఠం పక్కన గల శ్రీశ్రీశ్రీ మహాకామేశ్వరి పీఠంలో మహర్షి యద్దనపూడి అయ్యన్నపంతులు ఆశీస్సులతో వచ్చేనెల అక్టోబర్ 3వ తేదీ నుంచి 13వరకుశ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగానిర్వహిస్తున్నట్టు మహాకామేశ్వరి పీఠం ఉత్తర పీఠాధిపతి మహ మహ శక్తిదేవి తెలిపారు. మధురానగరల్లో గల సంస్థ కార్యాలయ ప్రాంగణంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆచార్య వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి ఆవిష్కరించి ఆశీస్సులందించారు. శ్రీదేవి శరన్నవరాత్రి మహాశివ రాత్రి మహోత్సవాల సందర్భంగా ప్రతిరోజు పీఠంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటలవరకు కనకధారా మహా యజ్ఞము, ఛండీయాగము, కాలసర్పదోషనివారణ పూజ, నాగశాంతి మహాయజ్ఞము అంతేకాకుడా 4న బాలోపాసన, 6న అమ్మవారికి హరిద్రార్చన, 7న సరస్వతిపూజ, 9. సువాసిని పూజ, 13న లోకకళ్యాణార్థం విశ్వశ్రేయస్సును ఆకాంక్షిస్తూ శ్రీభూ నీలా సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహించడంతో ఉత్సవాలు ముగుస్తాయని అన్నారు. పత్రికావిష్కరణలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, పీఠం ప్రతినిధులు వి.రాజి, ఎ.లక్ష్మి పాల్గొన్నారు.


# SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

## అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత చిరునామా: శ్రీమతి ఆర్. ఉషా కుమారి, భర్త : రంగభట్ల వెంకట సాయి రఘు తుంబనాథం, డి.నెం. 1వ బొగ్గుల వీధి, సిటీ హాస్పిటల్ దగ్గర, బరంపూర్, గంజాం, ఒడిశా – 760001. శ్రీ ఆర్‌బి గురునాథ్, తండ్రి : రంగభట్ల వెంకట సాయి రఘు తుంబనాథం, డి.నెం. 1వ బొగ్గుల వీధి, సిటీ హాస్పిటల్ దగ్గర, బరంపూర్, గంజాం, ఒడిశా – 760001.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.05-01-2022న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.05-01-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.37,71,757/- (అక్షరాల ముప్పై ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల ఏడు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే) + తేది.06.01.2022 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.08.04.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 14-04-2022న (ఈనాడు : విశాఖపట్నం సిటీ ఎడిషన్ (తెలుగు) మరియు ది హిందూ : విశాఖపట్నం సిటీ ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.05-01-2022న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

### స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం జిల్లా, మధురవాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ యొక్క రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, ప్రస్తుతం గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, పోతినమల్లయ్యపాలెం గ్రామం, ఎస్.నెం.56/2 లోని 3555 చ॥గ॥లు లేదా 2972.44 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో, 2600 చ॥గ॥లు లేదా 2173.6 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో, 1060 చ॥గ॥లు లేదా 886.29 చ॥మీ॥ల మొత్తంలో 50 చ॥గ॥లు లేదా 41.80 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "బాబీ ఎన్‌కెఎమ్ అపార్ట్‌మెంట్స్" మొదటి అంతస్తు నందు 1410 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (25% కామన్ ఏరియాలతో కలిపి)తో మరియు సెల్లార్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.ఎఫ్-2 యావత్తు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.1909/2015, తేది.26.03.2015 ప్రకారం ఆర్.వి.ఎస్.ఆర్. తుంబనాథం గారి పేరున కలదు. స్థలం హద్దులు : తూర్పు : పుప్పాల తులసీరామ్ మరియు ఇతరులకు చెందిన స్థలం, దక్షిణం : 30 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : నెదురి శ్యామలరావు, గోపాలరావు, అనసూయమ్మ గార్లకు చెందిన స్థలం, ఉత్తరం : 80 అ॥ల వెడల్పు రోడ్డు. మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.ఎఫ్-2 హద్దులు : తూర్పు : ఓపెన్ స్పేస్, దక్షిణం: ఓపెన్ డక్ట్ మరియు ఫ్లాట్ నెం.ఎఫ్-3, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ స్పేస్.

తేది: 27-09-2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



# ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, 48-14-111, శ్రీ నిత్యా కాంప్లెక్స్,
విశాఖపట్నం-530013. ఫోన్: 0891-2567546 / 2505919, ఇ-మెయిల్ : iob2579@iob.in

## ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు కొరకు డిమాండ్ నోటీసు

చట్టం 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద

1. దిగువ సంతకందారు అయిన ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి గారు SARFAESI చట్టం ప్రకారం మరియు సదరు రూల్సులో రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారం లభించిన అధికారాలు వినియోగిస్తూ సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(2) ప్రకారం దిగువ ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులను నోటీసులో అందిన తేది నుండి 60 రోజులలోగా దిగువ తెలిపిన వివరాల ప్రకారం నోటీసులో తెలిపిన బకాయిలు చెల్లించమని కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేసినారు. (ఇప్పటి నుండి ఋణగ్రహీతలు అని పిలువలెను)
2. సదరు నోటీసును తపాలవారు బట్వాడా చేయలేకపోయినారు లేదా ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు సరిగా అక్నాలెడ్జ్‌మెంట్ పంపలేదు. అందుచే తిరిగి వచ్చినది. అందుచే ఎంతో జాగ్రత్తగా ఈ ప్రచురణ ద్వారా డిమాండ్ నోటీసు ప్రచురించినారు. సదరు యాక్ట్ ప్రకారం దిగువ సంతకందారు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు ఆఖరిసారి తెలిపిన చిరునామా పరిసరాలలో సదరు నోటీసును అతికించినారు. సదరు నోటీసు కాపీలు కావలసిన ఋణగ్రహీతలు /తనఖాదారులు/ హామీదారులు అన్ని పనిదినములలో, గంటలలో దిగువ సంతకందారు వద్ద వారి కార్యాలయంలో స్వీకరించవచ్చును.
3. పై కారణంగా మరొక్కసారి ఇందుమూలముగా సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ వారికి ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులులోగా బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ ఈ నోటీసు జారీచేయబడినది. లోను మరియు ఇతర పత్రాలు చెల్లించవలసిన / తెలిపిన సొమ్ములు అంగీకరించిన కాంట్రాక్ట్ రేటు & కాలపరిమితి ప్రకారం, చెల్లించవలసిన తేదీ నుండి పూర్తి చెల్లింపు వరకు అయిన వడ్డీ మొ॥నవి అన్నిటితో సహా వివరాలు దిగువ తెలుపబడినవి, బకాయి చెల్లించుటకు ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్‌కు ఋణగ్రహీతలు తనఖా / తాకట్టు ఉంచిన ఆస్థి వివరాలు దిగువ విధంగా ఉన్నవి.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా

1. మెసర్స్ శ్రీ వెంకటేశ్వర కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం. 48, త్రిమూర్తి కాలనీ, 7వ క్రాస్, మహేంద్ర హిల్స్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500026. లేదా మెసర్స్ శ్రీ వెంకటేశ్వర కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, 2-29, అర్తమూరు గ్రామం, మండపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. (ఋణగ్రహీత)
2) శ్రీ సత్తి శ్రీనివాస రెడ్డి, తండ్రి సత్తి కొండారెడ్డి, డి.నెం. 2-29, అర్తమూరు గ్రామం, మండపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా (పాత), డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా., ఏ.పి.-533308. లేదా శ్రీ సత్తి శ్రీనివాస రెడ్డి, ప్లాట్ నెం. 48, త్రిమూర్తి కాలనీ, 7వ క్రాస్, మహేంద్ర హిల్స్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500026.
3. శ్రీ కేత భాస్కర్‌కుమార్ బాబు, తండ్రి కెవిఎస్ శెట్టి, ప్లాట్ నెం. 09, మైత్రి ఎన్‌క్లేవ్, బ్లాక్ నెం. 03, జిహెచ్‌ఎమ్‌సి కప్రా, కప్రా సర్కిల్, కేసర మండలం, 500062, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ. లేదా శ్రీ కేత భాస్కర్‌కుమార్ బాబు, తండ్రి కెవిఎస్ శెట్టి, ప్లాట్ నెం.18, శ్రీ సాయిబాబా ఆఫీసర్స్ కాలనీ, సైనికపురి, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500094. (అడిషినల్ డైరెక్టర్).
4. శ్రీ సత్తి శ్రీనివాస రెడ్డి, తండ్రి కొండా రెడ్డి, ప్లాట్ నెం. 48, త్రిమూర్తి కాలనీ, ఈస్ట్ మారేడపల్లి, గ్రౌండ్ ఫ్లోర్, మహేంద్రహిల్స్ దగ్గర, రోడ్ నెం.7, హైదరాబాద్-500026. (హామీదారు / తనఖాదారు)
5. శ్రీ సత్తి కొండారెడ్డి, తండ్రి (లేటు) సత్యం, డి.నెం. 2-29, అర్తమూరు గ్రామం, మండపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా (పాత), డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా., ఏ.పి.-533308. (హామీదారు / తనఖాదారు)
6. శ్రీ చిర్ల రామకృష్ణారెడ్డి, తండ్రి వీరరాఘవరెడ్డి, డి.నెం. 3-33, అర్తమూరు గ్రామం, మండపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా (పాత), డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా., ఏ.పి.-533308. (హామీదారు / తనఖాదారు)
7. శ్రీమతి సత్తి అనురాధ, భర్త సత్తి శ్రీనివాసరెడ్డి, ప్లాట్ నెం. 503, మిలీనియం రెసిడెన్సీ, వెస్ట్ మారేడపల్లి, సికింద్రాబాద్, తెలంగాణ.(హామీదారు / తనఖాదారు)
8. శ్రీమతి సత్తి లక్ష్మీ, భర్త సత్తి కొండారెడ్డి, ఇన్ఫినెక్స్ టవర్స్, ప్లాట్ నెం. 130, డి.నెం. 2-29, అర్తమూరు గ్రామం, మండపేట మండలం, తూర్పు గోదావరి జిల్లా (పాత), డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా., ఏ.పి.-533308. (హామీదారు / తనఖాదారు)
9. శ్రీ డోకల బాబు శ్రీనివాసరావు, తండ్రి సన్యాసినాయుడు, డి.నెం. 11/12, రెండవ అంతస్తు, 3వ క్రాస్ చైతన్య లేఅవుట్, సౌత్ బెంగుళూరు, కర్ణాటక-560043. (హామీదారు / తనఖాదారు)

Cash Credit : 05290200002525, Demand Loan : 05290341000019

| తేది. 31-07-2024 నాటికి మొత్తం (రూ॥లలో) | డిమాండ్ నోటీసు తేది. |
|---|---|
| రూ॥ 36,26,35,114/- (అక్షరములా ముప్పై ఆరు కోట్ల ఇరవై ఆరు లక్షల ముప్పై ఐదు వేల నూట పద్నాలుగు రూపాయలు మాత్రమే) | 31-08-2024 |

సెక్యూరిటీ వివరాలు : 1) తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం మండలం, వెలుగుబంద గ్రామం, ఆర్.యస్ నెం. 525, ప్లాట్ నెం. 18లో 220 చ॥గ॥ల రెసిడెన్షియల్ ఏరియా, సత్తి శ్రీనివాసరెడ్డి గారికి చెందినది.
2) తూర్పు గోదావరి జిల్లా, మండపేట మండలం, అర్తమూరు గ్రామం, ఆర్.యస్ నెం. 370/1, డోర్ నెం. 1-171లో 2081.20 చ॥గ॥లలో ఖాళీ స్థలం చిర్ల రామకృష్ణారెడ్డి గారి పేరున కలదు.
3) తూర్పు గోదావరి జిల్లా, రావులపాలెం గ్రామం & పంచాయితీ, ఆర్.యస్ నెం. 312/1లో 1984.40 చ॥గ॥ల ఖాళీ స్థలం, సత్తి శ్రీనివాసరెడ్డి గారి పేరున కలదు.
4) తూర్పు గోదావరి జిల్లా, రావులపాలెం గ్రామం & పంచాయితీ & మండలం ఆర్.యస్ నెం. 312/1లో 992.20 చ॥గ॥ల ఖాళీ స్థలం, చిర్ల రామకృష్ణారెడ్డి గారి పేరున కలదు.
5) విశాఖపట్నం జిల్లా, పెందుర్తి (ఎస్ఆర్ఒ & మండలం), ఎస్.ఆర్.పురం గ్రామం, ఆర్.యస్ నెం. 98, ప్లాట్ నెం. 8 & 11, ఆరోగ్యనగర్ లేఅవుట్‌లో 310 చ॥గ॥ల ఖాళీ స్థలం సత్తి శ్రీనివాసరెడ్డి గారి పేరున కలదు.
6) తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం మండలం, పాలచర్ల గ్రామం & పంచాయితీ, ప్లాట్ నెం.5లో ఆర్.యస్ నెం. 443లో 300 చ॥గ॥లు మరియు ప్లాట్ నెం.8లో ఆర్.యస్ నెం.443 & ఆర్.యస్ నెం. 444లో 305 చ॥గ॥లు ఖాళీ ఇంటి స్థలం చిర్ల రామకృష్ణారెడ్డి గారి పేరున కలదు.
7) తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం మండలం, దివాన్‌చెరువు గ్రామ పంచాయితీ, పాలచర్ల రెవెన్యూ గ్రామం, ఆర్.యస్ నెం. 319/4 లో మొత్తం ఎకరా 0.60సెంట్లులలో ఎకరా 0.41 సెంట్లు, ఆర్.యస్ నెం. 319/5లో మొత్తం ఎకరా 1.24సెంట్లులలో ఎకరా 0.43 సెంట్లు, ఆర్.యస్ నెం. 319/6లో మొత్తం ఎకరా 0.29 సెంట్లులలో ఎకరా 0.16 సెంట్లు జిరాయితీ మెట్టు భూమి మొత్తం కలిపి ఎకరా 1.00 సెంట్లు సత్తి అనురాధ పేరున కలదు.
8) కర్ణాటక - ప్రస్తుతం BBMP లిమిట్ క్రింద, బెంగుళూర్ నార్త్ తాలుకా, కసబా హుబ్లీ, హెన్నూరు గ్రామం, అసెస్‌మెంట్ నెం. 7, కాతా ఇంటి జాబితా నెం. 219 భాగంలో స్థలం నెం. 23లో 2737 చ॥అ॥ల ఖాళీ స్థలం డి.బి.శ్రీనివాసరావు పేరున కలదు.
9) కర్ణాటక, బెంగుళూర్ జిల్లా, అనేకల్ తాలూకా, కసబా హుబ్లీ, కర్పూర్ గ్రామం, ఎస్ నెం. 77, అయిస్టర్స్ సిల్వర్ స్ప్రింగ్స్ లేఅవుట్‌లో స్థలం నెం. 10లో 1200 చ॥అ॥ల ఖాళీ స్థలం డి.బి.శ్రీనివాసరావు పేరున కలదు.
10) కర్ణాటక, బెంగుళూర్ జిల్లా, అనేకల్ తాలూకా, కసబా హుబ్లీ, కర్పూర్ గ్రామం, ఎస్ నెం. 77, అయిస్టర్స్ సిల్వర్ స్ప్రింగ్స్ లేఅవుట్‌లో స్థలం నెం. 37లో 1200 చ॥అ॥ల ఖాళీ స్థలం డి.బి.శ్రీనివాసరావు పేరున కలదు.
11) తూర్పు గోదావరి జిల్లా, మండపేట మండలం, అర్తమూరు గ్రామం & పంచాయితీ, వెంకటేశ్వరస్వామి గుడిదగ్గర, బ్లాక్ నెం.7, ఆర్.యస్ నెం. 381/8, డి.నెం. 7-5లో 186.97 చ॥గ॥ల గ్రౌండ్ & మొదటి అంతస్తు భవనంతో కూడిన రెసిడెన్షియల్ ఇల్లు సత్తి శ్రీనివాసరెడ్డి గారికి చెందినది.
12) తూర్పు గోదావరి జిల్లా, రాజోలు మండలం, నాగుల్లంక రోడ్డు, తాటిపాక గ్రామం, డి.నెం. 8-261, 8-324, 8-326, 8-327లో ఆర్.యస్ నెం. 199/5లో మొత్తం ఎకరా 0.52 సెంట్లులో దక్షిణం వైపున ఎకరా 0.48 1/4 సెంట్లు, ఆర్.యస్ నెం. 199/7, మొత్తం ఎకరా 6.51 సెంట్లులో పడమర వైపున ఎకరా 0.03 3/4 సెంట్లు మొత్తం ఎకరా 0.49 సెంట్లు మరియు ప్రస్తుతం ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ మొదటి మరియు రెండు అంతస్తుల షాపింగ్ కాంప్లెక్స్ కేత నాగమణి పేరున కలదు.
13) తాపేశ్వరం గ్రామం, ఆర్.యస్ నెం. 91/1, 2, 3 & 92/3, 94/1 & 2 లో ఎకరా 1.21 సెంట్ల వ్యవసాయ భూమి సత్తి కొండారెడ్డి పేరున కలదు.
14) అర్తమూరు వద్ద ఆర్.యస్ నెం. 57/5లో ఎకరా 0.30 సెంట్ల వ్యవసాయ భూమి సత్తి కొండారెడ్డి పేరున కలదు.
15) అర్తమూరు వద్ద ఆర్.యస్ నెం. 54/1లో ఎకరా 0.40 సెంట్ల వ్యవసాయ భూమి సత్తి లక్ష్మీ పేరున కలదు.

4. ఒకవేళ, ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ వారికి పైన తెలిపిన విధంగా బకాయిలు చెల్లించని యెడల ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ వారు పైన తెలిపినట్లుగా ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు వారు SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (4) ప్రకారం సదరు సెక్యూర్డు ఆస్థిపై చర్యలు తీసుకొందురు. దీనికి అగు ఖర్చులు & పరిణామాలకు, ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు బాధ్యులు
5. సెక్యూర్డు ఆస్థి విమోచనమునకు గల కాలపరిమితి గురించి సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ (8) నందలి నిబంధనలపై శ్రద్ధ వహించవలెను.
6. ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులు SARFAESI చట్టం ప్రకారం సెక్యూర్డు ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర పద్ధతులలో గాని ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ వారి అనుమతి లేకుండా బదిలీ చేయుటకు హక్కు లేదా. ఎవరైనా అట్లు చేయక విఫలమైనచో సదరు వ్యక్తులకు సదరు యాక్ట్‌లోని సెక్షన్ 29 ప్రకారం జైలు మరియు జరిమానా శిక్షలు విధించెదరు.

తేది. : 31-08-2024
ప్రదేశం : విశాఖపట్నం

అధీకృత అధికారి
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శనివారం, 28 సెప్టెంబరు, 2024


పార్లమెంటరీ కామర్స్ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా

# ఎంపీ శ్రీభరత్ నియామకం



విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ పార్లమెంటరీ కామర్స్ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ నియామకం గురువారం కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈసందర్భంగా ఎంపీ శ్రీభరత్ కార్యాలయం ఈ విషయాన్ని వెల్లడించింది. నియామకం అనంతరం జిల్లాలోని కూటమి నాయకులు సమాఖ్య ప్రతినిదులు ఎంపీ శ్రీభరత్‌కి తమ అభినందనలు తెలియజేశారు.

# గర్భిణులకు సామూహిక సీమంతాలు



11లో

# ట్రావెల్ ఐక్యూ విజయవంతమైన జర్నీ

## ఆరో ఏడాది టూరిజం అవార్డు అందుకున్న ఏకైక సంస్థ




6లో

# ఎఫ్ఐసీసీఐ పరిశ్రమ సమావేశం

విశాఖపట్నం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో కెమికల్స్ అండ్ ప్రెట్రోకెమికల్స్ విభాగం ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్ఐసీసీఐ) ఈ పరిశ్రమ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. 2024 అక్టోబర్ 17 నుండి 19వరకు ముంబైలో జరగనున్న ఇండియా కెమ్-2024 కోసం అవగాహన కల్పించడం పాల్గోనడాన్ని ఆహ్వానించడం కోసం ఇండ్రస్ట్రీయల్ మీట్ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అందుబాటులో ఉన్న పొడవైన తీరప్రాంతంతోపాటు దిగుమతి ఎగుమతిలో ముఖ్యమైన పాత్ర పోషించగల 6 ఓడరేవులు, 3 పారి శ్రామిక కారిడార్లు, భారీ ల్యాండ్ బ్యాంక్ గురించి వివరించారు. ఏపీ గుండా 900 కిలోమీటర్ల జాతీయ రహదారి, మంచి రైల్వే నెట్‌వర్క్ కూడా ఉందని అన్నారు. పిసిపిఐఆర్ టేకాఫ్ చేయడానికి మొత్తం ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న ఎమ్ఎస్ఎమ్ఈ రంగానికి ప్రత్యేక పార్కులను రూపొందించడానికి తగిన యాంకర్ పెట్టుబడిదారుని గుర్తించడంలో సహాయం చేయవలసిందిగా ఆయన మిగతా 6లో




# తీరనున్న కష్టాలు

## వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేసే యోచనలో కేంద్రం



6లో

# విదేశీ పర్యాటకానికి చిరునామాగా విశాఖను తీర్చిదిద్దుతాం

## చారిత్రక ప్రదేశాల గొప్పతనాన్ని ప్రాశస్త్యాన్ని భావితరాలు అందించాలి -ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



6లో

# తోటాడలో ఇది మంచి ప్రభుత్వం



6లో

## పాప నివారణకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ పూజలు 6లో

# 41, 42వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీ

విశాఖపట్నం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం సుబ్బలక్ష్మీ కళ్యాణ మండపంలో జరిగిన 41, 42 వార్డుల ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు కలిగిన లబ్ధిని అదేవిధంగా రాబోయే రోజులలో జరిగే అభివృద్ధి పై పలు అంశాలను ప్రజలకు వివరించారు. వంద రోజులలో ప్రజలకు వివరించారు. వంద రోజులలో ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరిచిన సీఎం డిప్యూటీ సీఎం కి ధన్యవాదాలు తెలిపారు. సంక్షోభంలో ఉన్నప్పటికీ అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నామని అన్నారు. అనంతరం ప్రజల వద్దకు స్వయంగా వెళ్లి కరపత్రాలను అందజేశారు.రానున్న కాలంలో దక్షిణ నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. మరిన్ని సంక్షేమ పధకాలు అమలు చేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేస్తుందని అన్నారు. అన్న క్యాంటీన్లు ప్రారంభం ఉద్యోగులకు జీతాలు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ పంచాయితీ అభివృద్ధి వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అతితక్కువ కాలంలో చేపట్టిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని అన్నారు. కార్యక్రమంలో సభా అధ్యక్షత జగదీష్ వహించగా టీడీపీ సౌత్ జెఎస్‌పి ఇన్చార్జి మిగతా 6లో



# 860 కేజీల గంజాయి పట్టివేత



11లో

నిందితుడు అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు.. ఇద్దరు నిందితులు పరార్

# గర్భిణులకు శ్రీమంతం



11లో

# అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఉప్పొంగిన ఉత్సాహం




11లో

# వెల్లంకి పంచాయితీ సందర్శనకు కేంద్ర బృందం రాక



11లో

## శ్రీకనకమహాలక్ష్మీ దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా శోభారాణి బాధ్యతలు



6లో

## సిఎంఆర్ షాపింగ్ మాల్ 35వ స్టోరు


# నిజామాబాద్‌లో ఘనంగా ప్రారంభం






6లో

# రైల్వేశాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా సీఎం రమేష్



అనకాపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ల నియామకంలో కేంద్ర ప్రభుత్వం పలు కమిటీలను ప్రకటించిన నేపధ్యంలో రైల్వేశాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్‌ని నియమిస్తూ గురువారం పార్లమెంట్ సెక్రటేరియట్ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై సీఎం రమేష్ స్పందిస్తూ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ల నియామకంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రాధాన్యత లభించిందని కీలకమైన రైల్వే శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఫైనాన్స్ కమిటీ సభ్యునిగా తనను మిగతా 6లో

# ఐటీడీఏలో కాల్ సెంటర్ ఏర్పాటు

### కాల్ చేస్తే అంబులెన్స్ ఏర్పాటు: ఐటీడీఏ పీవో వి అభిషేక్:



పాడేరు, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అత్యవసర వైద్య సేవలు పొందడానికి ఐటిడిఏ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి .అభిషేక్ శుక్రవారం ప్రకటనలో తెలియజేశారు. ఐటిడిఏ పరిధిలోని ఉన్న 120 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అత్యవసర సమయంలో వైద్య సదుపాయాలు కల్పించడానికి కాల్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. కాల్ సెంటర్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. కాల్ సెంటర్ ల్యాండ్ లైన్ నెంబర్ 08935 251 737, లేదా మొబైల్ నెంబర్ 63039 21374 ఫోన్ నెంబర్లలో సంప్రదించి అత్యవసర సమయంలో అంబులెన్సులు సౌకర్యం పొందాలని సూచించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, సహాయ గిరిజన సంక్షేమ అధికారులు కాల్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకొని గిరిజన విద్యార్థులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. కాల్ సెంటర్లో ఐదుగురు సిబ్బందిని నియమించడం జరిగిందని చెప్పారు.గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని చెప్పారు.

# మాకవరపాలెం డిప్యూటీ తహసిల్దార్‌గా సోమశేఖర్(1)



మాకవరపాలెం సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

మాకవరపాలెం మండల రెవెన్యూ డిప్యూటీ తహసీల్దారిగా పి.సోమశేఖర్ బదిలీపై వచ్చారు. ఈ మేరకు శుక్రవారం విధుల్లోకి హాజరైన డిటి సోమశేఖరను తాసిల్దార్ ప్రసాదరావు ఆర్ ఐ గ్రామ రెవెన్యూ అధికారులు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఇంతవరకు డిప్యూటీ తాసిల్దారిగా పనిచేసిన పి.శంకర్ రావు బదిలీపై రోలుగుంట మండలం వెళ్లగా రోలుగుంటలో పనిచేస్తున్న సోమశేఖర్ మాకవరపాలెం బదిలీపై వచ్చారు.

### ప్రపంచంలోనే మంచి పర్యాటక ప్రదేశాలు

# మన జిల్లాలోనే....

### పర్యాటకాభివృద్ధి మనందరి భాద్యత పాడేరులోపర్యాటక దినోత్సవ వేడుకలు:

సబ్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్:




పాడేరు, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

దేశంలోనే కాదు ప్రపంచంలోనే మంచి పర్యాటక ప్రాంతాలు మన జిల్లాలో ఉన్నాయని, వాటి అభివృద్ధికి మనందరం భాద్యత తీసుకోవాలని పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని కలక్టరేట్ సమావేశ మందిరంలో పర్యాటక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ముస్సోరిలో ఐఎస్ అకాడమీలో శిక్షణ పొందడం జరిగిందని, అక్కడి కంటే ఇక్కడ మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని, చుట్టూ పచ్చని చెట్లు, మంచు అందాలు, గిరిజన సంస్కృతీ, సంప్రాదాయాలు మంచి అనుభూతిని కలిగించాయని ప్రకృతి రమణీయత ఆకట్టుకుందని వెల్లడించారు. పర్యాటక అభివృద్ధికి ఇక్కడ అనుకూల వాతావరణం ఉందని, పర్యాటక అభివృద్ధి ద్వారా ప్రత్యక్ష, పరోక్ష ఉఫాది అవకాశాలు లభిస్తాయని అటువంటి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి మనందరం భాద్యత తీసుకోవాలని సూచించారు. డిఆర్ఓ బి. పద్మావతి మాట్లాడుతూజిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలు నిత్యమూ పర్యాటకులతో సందడిగా ఉంటున్నాయని, పర్యాటకులకు కనీస మౌలిక సదుపాయాలూ వసతి కల్పించడం ద్వారా వారిని మరింత ఆకర్షించ వచ్చని తెలిపారు. ప్రతి ఏటా సెప్టెంబర్ 27న పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ద్వారా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అతిధులను, ఆహుతులను అలరించాయి. అంతకు ముందు కలెక్టరేట్ ఆవరణలో ఉన్న అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

**అరకు - లంబసింగి టూరిస్ట్ డిస్టినేషన్ లోగో**

స్వదేశీ దర్శన్ 2.%ఉ% ప్రాజెక్ట్ లో భాగంగా అరకు – లంబసింగి టూరిస్ట్ డిస్టినేషన్ లోగో ను సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. లంబసింగి, అరకు గిరిజన సంప్రదాయాలను, కొండ ప్రాంతాలను, కాఫీ, ఇరియాలు, ఇతర వ్యవసాయ పంటలు, జలపాతాలు అడ్వంచర్ టూరిజం మొదలైన అంశాలు ప్రస్ఫుటించే విధంగా లోగోను రూపొందించిన టూరిజం ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్ కె. రతన్ రాజును పలువురు అభినందించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటోలు, ధ్రువపత్రాలు అందజేశారు. (జాబితా జతపరచడం జరిగింది.) ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ సభ్యులు కిల్లు వెంకట రమేష్ నాయిడు, ఎంపిటిసి విజయలక్ష్మి, అనంతగిరి సర్పంచ్ రమణమ్మ, జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్బిఎస్ నంద్, జిల్లా ఉద్యాన శాఖాధికారి పి. రమేష్ కుమార్ రాజు, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి అప్పారావు, టూరిజం ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్ కె. రతన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు చేరుతున్న జనవాణి వినతిపత్రాలు..



నక్కపల్లి, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన జనవాణి కార్యక్రమానికి అడుగడుగున స్పందన లభిస్తుంది నక్కపల్లిలో ఏర్పాటు చేసిన జనవాణి కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సివిల్ సప్లై రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు నాయకత్వంలో పలు వినతి పత్రాలు స్వీకరించారు. ఈ మేరకు స్వీకరించిన వినత పత్రాలు సమస్య వారిగా విడదీసి మండల స్థాయి అధికారులకు అందజేస్తున్నారు. ఈ మేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయానికి వినతి పత్రాలు అందజే ఎండిఓ దెందుకూరు సీతారామరాజు పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జనవాణి కార్యక్రమానికి వచ్చిన వినతి పత్రాల పై స్పందించిన అధికారులు విభాగాల వారీగా పరిష్కారానికి కృషి చేస్తున్నారు. జిల్లా పార్టీ కార్యదర్శి ఆకేటి గోవిందరావు, జిల్లా సహాయ కార్యదర్శి కురుందాసు అప్పలరాజు ,పాము గణేశ్వరరావు, ఎలమంచిలి చంద్రరావు ల ఆధ్వర్యంలో రెవిన్యూ అధికారులకు పంచాయతీరాజ్ అధికారులకు వచ్చిన వినత పత్రాలను అందజేస్తూ పరిష్కారం కృషి చేయాలని కోరారు.

# పర్యాటక కేంద్రంలో మాస ఉత్సవ ర్యాలీ





దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

పర్యాటక కేంద్రం చాపరాయి జలవిహారిలో మాసోత్సవ ర్యాలీని అంగన్వాడి కార్యకర్తలు చేపట్టారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పర్యాటక కేంద్రం చాపరాయి జలవిహారిలో నిర్వహించిన కార్యక్రమంలో సిడిపిఓ నీలిమ మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న పౌష్టికాహారాన్ని విధిగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందే విధంగా చూడాలని ఆమె సూచించారు. అనంతరం ఎంపీడీవో ఉషారాణి మాట్లాడుతూ ప్రకృతి అందాలు మన్యానికి మణిహారంగా వీరజిల్లుతున్నాయని చెప్పారు. పర్యాటక కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అందరం కృషి చేద్దామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మనఇల్లు మన గౌరవంపై మండలస్థాయి సమావేశం



రాజవొమ్మంగి సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల అభివృద్ధి అధికారి లోకుల యాదగిరేశ్వరరావు అధ్యక్షతన మండల ప్రత్యేకాధికారి జాన్ రాజు గృహ నిర్మాణ ప్రగతిపై సమీక్షా సమావేశాన్ని పంచాయతీ ప్రత్యేకాధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ తో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ 2016..17 సం. లో పి.ఎం. ఏ. వై గ్రామీణ పథకంలో మంజూరైన 107 గృహాలు, 2021..22 సం. లో మంజూరైన 222 గృహాల నిర్మాణ పనులు వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు పూర్తి అవ్వాలన్నారు. ఈనెల 28 తేదీన పంచాయితీ ప్రత్యేకాధికారులు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, పంచాయితీ కార్యదర్శులతో గ్రామాల్లో మన ఇల్లు మన గౌరవం పై లబ్ధిదారులతో అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ఇల్లు వేగంగా పూర్తి చేయించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జాన్ రాజు, ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, వెలుగు ఏ.పి.యం ఆదినారాయణ, ఉపాధి హామీ ఏ. పి. ఓ సురేష్ కుమార్, సి.డి.పి.ఓ ఎల్.దేవమణి, హౌసింగ్ ఏ. ఇ వెంకటరాజు, ఏ. ఇ.లు వీరభద్రరావు, రవితేజ, సీతారాం నాయక్, హౌసింగ్ వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# జడ్డంగి పిహెచ్‌సిలో ప్రత్యేకాధికారి తనిఖీలు



రాజవొమ్మంగి సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

శుక్రవారం జడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రికి మండల ప్రత్యేకాధికారి. జాన్ రాజు ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. రోగులు వార్డులు, మందులు గది, ల్యాబ్, అన్ని పరిశీలించారు. మందులు పూర్తిగా ఉన్నాయని డా.యామిని ప్రియ ప్రత్యేకాధికారికి తెలిపారు. ఈసందర్భంగా జాన్ రాజు ప్రభాతవార్త తో మాట్లాడుతూ పి.హెచ్.సి పరిధిలో 103 మంది గర్భవతులు ఉన్నారని, శుక్రవారం 32 మంది జ్వరపీడితులకు రక్త పరీక్షలను జరిపారన్నారు. మలేరియా కేసులు లేవన్నారు. ఈకార్యక్రమంలో జాన్ రాజు, డా.యామిని ప్రియ, స్టాఫ్ నర్స్ శిరీష, ఫార్మాసిస్ట్ అర్జున్, ఎల్.టి సత్యనారాయణ, రమణమ్మ పాల్గొన్నారు. రాజవొమ్మంగి అంగన్వాడీ.కేంద్రం..4ని కూడా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. జడ్డంగి సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలో సి.డి.పి.ఓ ఎల్ దేవమణి, వర్కర్ కలింకోట వెంకటలక్ష్మి, హెల్పర్ పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న అటవీ ఉద్యోగులకు సన్మానం



రాజవొమ్మంగి సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

రాజవొమ్మంగి ఆటవీశాఖాధికారి గా పని చేసి చింతూరు బదిలీపై రేంజర్ మదకం అబ్బాయిదొర సన్మాన కార్యక్రమం శుక్రవారం రేంజర్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. సబ్ డిఎఫ్.ఓ శ్రీరామారావు, అటవీ శాఖ ఉద్యోగులు అందరూ ఘనంగా సన్మానించారు. ఇదే వేదికగా రాజమండ్రి ఆకాడమీకి బదిలీ అయిన సబ్ డిఎఫ్ ఓ శ్రీరామారావు, రాజమండ్రి పరిశోధనా కేంద్రానికి వెళుతున్న రైటర్ మధు, దుచ్చర్తి కి బదిలీ అయిన సెక్షన్ ఆఫీసర్ శిల్ప లను కూడా ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా రేంజర్ అబ్బాయిదొర మాట్లాడుతూ అడవుల పరిరక్షణ కు తన విధులకు తోడ్పాటును అందించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సబ్ డిఎఫ్ ఓ శ్రీరామారావు మాట్లాడుతూ బదిలీలు సర్వ సాధారణమని అన్నారు. ఈకార్యక్రమంలో సబ్ డి.ఎఫ్ ఓ శ్రీరామారావు, రేంజర్ యం.అబ్బాయిదొర, సెక్షన్ ఆఫీసర్లు సుబ్బయ్యమ్మ, రాము, శిల్ప, బీట్ ఆఫీసర్స్ నరేష్, బాబు, నాగేశ్వరరావు, అప్పారావు, ఆనందబాబు, లక్ష్మి, సూర్యప్రసాద్, రైటర్ మధు, రాజేష్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్స్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి మనోహర్‌ను కలిసిన 'బోడపాటి'



నక్కపల్లి, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి జనసేన పార్టీ పిఎసిఎస్ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ కార్యదర్శి బోడపాటి శివ దత్తు మర్యాదపూర్వకంగా క్యాంప్ కార్యాలయంలో కలిశారు. తనకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో డైరెక్టర్గా బాధ్యతలు చెప్పిన సందర్భంగా ఆయన కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సమర్థవంతంగా పనిచేసేటట్లు కృషి చేయాలని ఈ సందర్భంగా బోడపాటికి మనోహర్ సూచించారు. పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన దీక్షకు మద్దతుగా 28వ తారీఖున పాయకరావుపేట పాండురంగ దేవస్థానం నుంచి ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు జరిగే 22 కిలోమీటర్లు పాదయాత్ర వివరాలను మనోహర్ కు శివ దత్తు వివరించారు.

# శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ ఈవోగా సుజాత



అనకాపల్లి, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం ఇంచార్జ్ ఈవోగా డిప్యూటీ కమిషనర్ ఎస్ సుజాత శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. డీసీ సుజాతను అనకాపల్లి జిల్లా ఏసి సుధారాణి, దేవస్థానం ఈవోలు, సిబ్బంది కలిసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# యుటిఎఫ్ స్వర్ణ ఉత్సవ పోటీలు



దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 27, ప్రభాతవార్త



:యుటిఎఫ్ స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని కిల్లోగూడ ఆశ్రమ పాఠశాల గ్రౌండ్ లో శుక్రవారం క్రీడా పోటీలు నిర్వహించారు. నగేష్ మాస్టారు ముఖ్యఅతిథిగా పాల్గొని జండా ఊపి ఆటల పోటీలను ప్రారంభించారు. క్రీడా పోటీలలో వాలీబాల్, క్రికెట్, షటిల్ బ్యాట్మింటన్, మహిళా ఉపాధ్యాయులకు కబాడీ మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్, క్యారం బోర్డ్, క్రీడలను నిర్వహించారు . పొందిన ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయుల చేత బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి మహేశ్వర రావు మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులు క్రీడలలో భాగస్వాములు కావడం ఆనందదాయకమని, ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఆనందదాయకమన్నారు. కుల,మత ప్రాంత భేదం లేకుండా క్యాడర్ లతో సంబంధం లేకుండా అన్ని వర్గాలను ఐక్యం చేసుకుంటూ సర్కారు పాఠశాలలను కాపాడే లక్ష్యంతో యుటిఎఫ్ పనిచేస్తుందని అదేవిధంగా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ బాలకృష్ణ, అధ్యక్షులు కే రాజారావు, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కన్నయ్య, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎల్ నారాయణ, సీనియర్ ఉపాధ్యాయ నాయకులు ఎం బాబురావు, కార్యదర్శులు దుక్కు ,ప్రసాద్, మల్లికార్జున్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హుకుంపేట మండలం తడిగిరిలో అంబేద్కర్ పార్కు ప్రారంభం



పాడేరు, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం,తడిగిరి పంచాయతీ, కంబిడిమామిడి గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్కులను శుక్రవారం ప్రారంభించారు. తడిగిరి సర్పంచ్ పెనుమల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ వై ఎస్ ఆర్ టి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ఉ%వైస్సార్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తేడబరికి సురేష్ కుమార్ (టీఎస్ఆర్) ఆధ్వర్యంలో తడిగిరి గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ శృతివనం లో సందర్శకులు కూర్చోడానికి బెంచులను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా సేవా భావంతో ఉండాలని అంబేద్కర్ భావజాలం కలిగి ఉండాలి అన్ని మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ అల్లూరి జిల్లా వ్యవసాయ శాఖ సలహా కమిటీ సభ్యులు ఎం. విశ్వేశ్వరరావు, బాలురాజుగారు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### పాడేరు ఎమ్మెల్యే,వై సీ పీ నూతన అల్లూరి జిల్లా అధ్యక్షుడు

# విశ్వేశ్వర రాజుకు అభినందనలు వెల్లువ



పాడేరు, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

వైయస్సార్ సిపి అల్లూరి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ని పార్టీ అధిష్ఠానం ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం పాడేరులోని తన క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు వెంట నడిచి పార్టీ పటిష్టతకు పని చేస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో అత్యధిక ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకునేందుకు పనిచేస్తామని శ్రమిస్తామన్నారు. ఎమ్మెల్యేను సన్మానించి వారిలో పెదబయలు మండల జెడ్పిటిసి సభ్యుడు కూడా బొంజుబాబు, మాజీ ఎంపీటీసీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లంగి ఉమామహేశ్వరరావు, వైఎస్ఆర్సీపీ అల్లూరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తడబారికి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత సేవాహే కార్యక్రమంపై అవగాహన..






నక్కపల్లి, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

స్వచ్ఛత సేవాహే కార్యక్రమంపై నక్కపల్లి –కాగిత టోల్ ప్లాజా నిర్వహణ యాజమాన్యం శుక్రవారం మండలంలోని పలుచోట్ల అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. టోల్ ప్లాజా పరిసరాల్లో శుభ్రత పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టిన అనంతరం రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు పలు జాగ్రత్తలు పాటించాలని తల్లిదండ్రులు మాటలు గౌరవించాలని కోరారు. ప్రాణం చాలా విలువైనదని ఆ విలువను గుర్తించి బాధ్యతగా భద్రత విషయంలో ముందడుగు వేసినప్పుడు ఎటువంటి ప్రమాదానికి గురికావాల్సిన అవసరం ఉండదని అన్నారు. చదువులు చదువుకొని సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా స్వచ్ఛత సేవా కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ నాగేశ్వరరావు, ఏజీఎం శ్రీనివాస్ , సత్తిబాబు, సేఫ్టీ మేనేజర్ అశోక్ రాహుల్, అజయ్ కుమార్ టోల్ ప్లాజా మేనేజర్ కృష్ణ ,ఐఎంటి మేనేజర్ సత్యనారాయణ, పవన్ కుమార్, ప్రేమ్ లు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో మంచి ఆరోగ్యాన్ని పొందగలుగుతామని అన్నారు. రోడ్డు దాటేటప్పుడు నిబంధనలను పాటించాలని పిలుపునిచ్చారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మాట్లాడుతూ నక్కపల్లి– కాగితా టోల్ ప్లాజా యాజమాన్యం ఇటువంటి కార్యక్రమాలు చేయడం వలన సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

# నేడు జనసేన నాయకులు "బోడపాటి"
# పాదయాత్ర జయప్రదం చేయండి

నక్కపల్లి, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా పాయకరావుపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు 20 కిలోమీటర్లు పాదయాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు సహాయ కార్యదర్శి కుర్రందాసు అప్పలరాజు జనసేన పార్టీ నాయకులు పాము గణేష్ పిక్కి స్వామి లు సంయుక్తంగా పిలుపునిచ్చారు ఈ మేరకు నక్కపల్లి పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం స్థానిక విలేకరులతో మాట్లాడుతూమన మతాన్ని ప్రేమిస్తూ పర మతాన్ని గౌరవించాలి అనే పవన్ కళ్యాణ్ సిద్ధాంతంతో ఈ పాదయాత్ర పెట్టెందుకు సిద్ధమయ్యామని చెప్పారు ఈనెల 28 శనివారం ఉదయం 8.30 గంటలకు పాయకరావుపేట పాండురంగ స్వామి ఆలయంలో శివ దత్తు ప్రత్యేక పూజలు అనంతరం పాండురంగస్వామి ఆలయం నుండి నక్కపల్లి మండలం ఉప్మాక టీటీడి దత్తత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వరకు 20 కిలోమీటర్లు పాదయాత్ర, జరుగుతుందని తెలిపారు. జనసేన పార్టీ కార్యకర్తలు వందలాది మంది నడుమ భారీగా జనసైనికులు ఈ యాత్రలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన, టీడీపి, బీజేపీ కూటమి శ్రేణులకు శివదత్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి చంద్రరావు, దవరసింగి రాజా, బంగారి రాజు, అర్జెల్లి శ్రీను, ఎరిపల్లి చిన్నా, చేపల మాధవ, తులసి, సుంకర సాయి, యజ్జల నాగరాజు, సూర్య, రాము తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లోకి చేరిన ఎంపిహెచ్ఏలు

రాజవొమ్మంగి సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

హైకోర్టు ఉత్వర్థులు మేరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కు చెందిన 186 మంది ఎం. పి. హెచ్.ఏ ( మేల్) 2002 సం. అభ్యర్థులకు కండిషనల్ ఉద్యోగ నియామకాల ఉత్వర్థులను డి.యం.అండ్ హెచ్.ఓ జె. నరసింహ నాయక్ గురువారం కాకినాడ లో అందజేశారు. రంపచోడవరం పరిధిలోని వారు శుక్రవారం ఆడిషినల్. డి.యం. అండ్.హెచ్.ఓ శిరీషను కలవడం జరిగింది. వీరిలో రాజవొమ్మంగి మండలంలో మూడు పి.హెచ్.సి లకు ఏడుగురు నూతనంగా వచ్చారు. బడదనాంపల్లికి జి.శ్రీనివాసరావు , రాజవొమ్మంగి కి మీరాసాహెబ్, దూసరపాముకు షేక్ అబ్దుల్ గఫూర్, తంటికొండకు అధికారి సత్యనారాయణ, లాగరాయి పి. హెచ్.సి పరిధిలో లాగరాయికి పసగడుగుల రాంబాబు, జడ్డంగి పి.హెచ్.సి పరిధిలో అమినాబాద్ కు టి.బాబ్జి, వాతంగికి రాంబాబు నూతనంగా వచ్చి సంభందిత పి.హెచ్.సి.లో విధుల్లోకి చేరారు. శనివారం నుండి గ్రామాల్లో విధులు నిర్వహణకు వీరంతా హాజరవుతారు..

# సీఎం రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన బుద్ద



అనకాపల్లి, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

రైల్వే శాఖ స్థాయి సంఘం చైర్మన్ గా నియమితులైన అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కు శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీష్, తెలుగు దేశం పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుద్ద మాట్లాడుతూ రైల్వే శాఖ నుండి అనకాపల్లి పార్లమెంటులో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ముఖ్యమైన ట్రైన్ లకు అనకాపల్లి రైల్వే స్టేషన్ లో హాల్టులకు అవకాశం కలుగుతుందని తెలిపారు. విశాఖ రైల్వే జోన్ కూటమి ప్రభుత్వ%శీ%లో సఫలీకృతం కాబోతుందని ఇటువంటి తరుణంలో స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా ఎంపిక కావడం శుభపరిణామని, విశాఖ అనకాపల్లి జిల్లాలకు భవిష్యత్తులో మంచి జరగబోతుందని అన్నారు. సీఎం రమేష్ కార్యదీక్షపరుడు, చెప్పిన పని పట్టుదలతో చేస్తారని కూటమి కి మంచి రోజులు రాబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం రమేష్ కి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కేకేవిఏ నారాయణరావు, ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ, పార్లమెంటు ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్, బీసీ నాయకులు బోడి వెంకటరావు, గుడాల సత్యనారాయణ ముదిరాజ్, కాంద్రేగుల సత్యనారాయణ, బొడ్డేడ మురళి, దొడ్డి జగదీష్, కర్రి మల్లేశ్వరరావు, విల్లూరి రమణబాబు, మల్ల గణేష్, పొలిమేర నాయుడు, దూలం ప్రసాద్ తదితరులు సీఎం రమేష్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏనుగు తునిలో ఉచిత వైద్య శిబిరం

కశింకోట సెప్టెంబర్, 27, ప్రభాతవార్త



కసింకోట మండలంలోని ఏనుగు తుని గ్రామంలో ప్రజల ఇబ్బందులను గ్రహించి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గొంతిని చిరంజీవి ఆధ్వర్యంలో మెడికొవర్ హాస్పిటల్ వారిచే ఉచిత మెగా హెల్త్ చెకప్ క్యాంప్ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె సాయి చందు. డాక్టర్ ఎం ఎస్ ఎల్ రాజు పర్యవేక్షణలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం చేశారు. ఈ మెడికల్ క్యాంపులో కళ్ళు గుండె బి పి షుగరు కాళ్ల నొప్పులు ఒళ్ళు నొప్పులు జ్వరము జలుబు దగ్గు తెల్ల మచ్చలు మరియు అన్ని రకాల వ్యాధులను చెక్ చేసి ఉచితంగా రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి జెర్రిపోతుల నూకునాయుడు, ఉప్పులూరి అప్పలనాయుడు, మలసాల నానాజీ, అందే సన్యాసిరావు, అందే రమణ, పాల సంఘం అధ్యక్షులు బండా చిట్టిబాబు, మారిశెట్టి సత్యనారాయణ, నిమ్మదాల నూకు నాయుడు, మారిశెట్టి ప్రకాష్, మారిశెట్టి కన్నారావు, సేనాపతి మాణిక్యం, యాదగిరి అప్పలనాయుడు, మారిసెట్టి నాగేశ్వరరావు మరియు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

# రోడ్డు నిర్మాణానికి జిల్లా కలెక్టర్ శంకుస్థాపన



అనకాపల్లి, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

అనకాపల్లి మండలంలో కోడూరు గోపాలపురం రోడ్డు నుండి పీతపాలెం గ్రామానకు తారు రోడ్డు నిర్మాణానికి జిల్లా కలెక్టర్ శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద దాదాపు 100 లక్షల రూపాయలు నిధులతో రెండు కిలోమీటర్లు రోడ్డును నిర్మించడం జరుగుతుందని తెలిపారు. అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పక పాటించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ %డ% ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, అనకాపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి చిన్ని కృష్ణ, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరం నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అరకు - లంబసింగి పర్యాటక లోగో ఆవిష్కరణ

పాడేరు, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా ఖ్యాతి చెందిన దృష్ట్యా ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో అరకు – లంబసింగి 'లోగో'ను పాడేరు సబ్ కలెక్టర్ సౌ పటేల్,రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ సభ్యులు కి వెంకట రమేష్ నాయుడు,డిఆర్ఓ పద్మావతి,టూరిజం ప్రాజెక్టు కో ఆర్డినేటర్ కె.రతన్ రాజు చేతుల మీదుగా లోగో ను విడుదల చేసారు.ఈ కార్య క్రమంలో ఎంపీటీసీ విజయలక్ష్మి,కోడా సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో
# వైఎస్ఆర్సిపి ప్రత్యేక పూజలు..

నక్కపల్లి, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త



తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాద విశిష్టతను, వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను, రాజకీయ దురుద్దేశ్, కావాలని అబద్ధాలాడి, జంతువుల కొవ్వుతో కల్తీ జరిగినది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారంతో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న తిరుమలను, తిరుమల లడ్డూను, వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేసినందుకు, చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సెప్టెంబరు 28వ తేదీన (శనివారం) పాయకరావుపేట నియోజకవర్గం, నక్కపల్లి మండలం, ఉప్మాక గ్రామంలో టీటీడీ – శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం: 9.00 గంటలకు మన పాయకరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసన సభ్యులు శ్రీ కంబాల జోగులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు శు క్రవారం పిలుపునిచ్చారు.

# విజయ 'సాధన' తోనే డిఎస్సీ

## అభినందించిన పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్:



పాడేరు, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

విజయ సాధన తోనే డిఎస్సీ లో ఉపాధ్యాయ పోస్టులు సాధ్యమని పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ పిలుపు నిచ్చారు. అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా కేంద్రంలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ పోటీ పరీక్షల నిపుణులు శాసనమండలి సభ్యులు కే.ఎస్ లక్ష్మణరావు రూపొందించిన (విద్యా మనోవిజ్ఞాన శాస్త్రం) టెట్ %డ% డీఎస్సీ ఉచిత మెటీరియల్ పంపిణీ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు ధర్మన్నపడాల్ అధ్యక్షతన జరిగింది. డీఎస్సీ ఉచిత మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాడేరు రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ పాల్గొని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పల నరస, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సురేంద్ర తో కలిసి ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ విజయ సాధన కు ఇష్టపడి చదివితే డిఎస్సీ లో ఉపాధ్యాయ పోస్టులు సాధించవచ్చని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో నిరుద్యోగులు ప్రణాళిక ప్రకారం కృషి చేయాలని, టీచర్ పోస్టులు సాధానవే లక్ష్యం చేసుకొని టెట్ %డ% డిఎస్సీ పరీక్షలకు సన్నద్ధం కావడం అవసరం ఉందని అన్నారు. మానసిక, శారీరక ఒత్తిడి జయించే స్టడీ ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ప్రతిభ ఎవరికీ సొంతం కాదని తెలిపారు.గెలుపు ఓటములు సహజమేనని అదే సందర్భంలో విజయ సాధన కోసం నిత్యం కృషి చేయడం మంచిది అని తెలిపారు ఆదివాసీ గిరిజన సంఘంజాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పలనర్స మాట్లాడుతూ పోటీ పరీక్ష పై అవగాహన చేసుకుంటే విజయం సాధించవచ్చని, జనరల్ డిఎస్సీ లో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ,ఆదివాసీ ప్రత్యేక డిఎస్సీ సాధన కోసం ఉద్యమం చేయాల్సి ఉందని యూత్ కి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో వివిధ శాఖల్లో ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు.జిల్లా కార్యదర్శి పి. బాల్ దేవ్,మరియు 5వందల మంది ఆదివాసీ నిరుద్యోగులకు ఉచితంగా టెట్ %డ% డిఎస్సీ పుస్తకాలు పంపిణీ చేశారు. ఆదివాసీ మాతృ భాష విద్య వాలంటరీ సంఘం జిల్లా అధ్యక్షుడు మర్రి శ్రీను, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జీవన్, వరహాల బాబు ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు చిట్టిబాబు,సత్యనారాయణ, కృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మన ఇల్లు- మన గౌరవం కార్యక్రమం

## హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన సదస్సులు- జయప్రదం చేయండి "కొప్పిశెట్టి"

నక్కపల్లి, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం "మన ఇల్లు మన గౌరవం" అనే కార్యక్రమం శనివారం ఒక్కరోజే ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలను దృష్టిలో ఉంచుకొని జయప్రదం చేయాలని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. రాష్ట్ర హోమ్ శాఖ మాత్యులు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం హౌసింగ్ లబ్ధిదారులకు మన ప్రభుత్వం చేసే మంచి పనిని ప్రజలకు తెలియజేయడం హౌసింగ్ లబ్ధిదారులు వారి యొక్క ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొనుటకు చైతన్య పరచడం కార్యక్రమం పై అవగాహన కల్పించాలని పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు అన్ని గ్రామాల్లో ప్రభుత్వం భరోసాను వారికి తెలియజేసే విషయంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

# నేడు శ్రీ గౌరీ పిఎసిఎస్ మహాజన సభ

అనకాపల్లి, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

శ్రీ గౌరీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గవరపాలెం మహాజన సభ శనివారం 3 గంటలకు జరుగుతుందని , సంఘం ఇన్చార్జ్ డి వి వి రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులందరూ విధిగా సమావేశం కు హాజరు అవ్వాలని ఆయన కోరారు.

# పెన్షన్ల పంపిణీపై సచివాలయ ఉద్యోగులతో సమీక్ష...

నక్కపల్లి, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త



అక్టోబర్ ఒకటో తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పంపిణీ చేస్తున్న పింఛన్ల పంపిణీ విషయమై ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా నూటికి నూరు శాతం పంపిణీ చేసేటట్లు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు సచివాల సిబ్బందికి పిలుపునిచ్చారు. పెంచల పంపిణీ విషయమై శుక్రవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. బ్యాంకుల నుంచి సొమ్ము డ్రా చేసే దగ్గర నుంచి పింఛన్దారులకు సొమ్ము అందజేసే వరకు ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని ఎండిఓ సూచించారు. గతంలో పంపిణీ విషయం ఏ విధంగా చేసాం ఇంకా కొత్త తరహాలో ఏ విధంగా వేగవంతంగా అందజేయగలరు అనేది ప్రణాళిక ప్రకారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఈఓపీఆర్డి సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ మూర్తి ,పంచాయతీ కార్యదర్శులు పివిపి రాజశేఖర్, మజ్జి శ్రీను, నరసింగరావు ,సాయి లక్ష్మి, అప్పలరాజు కిరణ్ తదితరులు ఉన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

కొయ్యూరు, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త



ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన మండలంలోని కొమ్మిక స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ముగ్గురు ఉపాధ్యాయులను శుక్రవారం కొమ్మిక ఆశ్రమ పాఠశాలలో ఘనంగా సన్మానించారు. కొమ్మిక స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో గల ఎ.కన్నారావు, వి.తలుపులు, ఎస్. శకుంతల ఇటీవల జరిగిన గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. వీరిలో ఇద్దరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు, ఒకరు మండల స్థాయి అవార్డు అందుకున్నారు. కాగా వీరికి కొమ్మిక స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఎస్. సంధ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు అసోసియేట్ ప్రెసిడెంట్ నేతల నారాయణరావు, అలాగే ఏపీటీఎఫ్ నుంచి మండల సెక్రెటరీ జి.సత్యనారాయణ అలాగే కాంప్లెక్స్ పరిధిలో గల ఉపాధ్యాయులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను కొనియాడారు. వారు మున్ముందు మరిన్ని ఉత్తమ పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

# విద్యార్థుల సామర్థ్యం పెంపునకు క్రీడలు దోహదం : తోట నగేష్



నక్కపల్లి, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

విద్యార్థులు సామర్థ్యం మరింతగా రెట్టింపు చేసుకునేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ అన్నారు. పాయకరావుపేట మండలం ఎస్. నరసాపురం ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ పోటీలను శుక్రవారం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, గొర్ల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, చించరపు పద్మ, కాశీ విశ్వనాథ్ , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
# అల్లూరి జిల్లా ఎస్ఈగా జి.ఎన్.ప్రసాద్

## బాధ్యతలు స్వీకరణ:

పాడేరు, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ అల్లూరి సీతారామరాజు జిల్లా ఆపరేషన్స్ ఎస్.ఈ గా జి.ఎన్.ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కొత్త పాడేరులోని ఎస్.ఈ కార్యాలయంలో జి.ఎన్ ప్రసాద్ ఎస్ ఈ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం విద్యుత్ శాఖ పాడేరు డివిజన్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సేవలకు ఎక్కడా అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు.అంతకుముందు నూతనంగా అల్లూరి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ కార్యాలయం ఏర్పాటుతో అధికారులు,ఉద్యోగులు ఎస్ ఈ ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# యధావిధిగా విధుల్లోకి వైద్యాధికారులు....!

## పీహెచ్సీల్లో మళ్లీ కొనసాగుతున్న వైద్య సేవలు

కొయ్యూరు, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త



పది రోజులుగా సక్రమంగా విధుల్లోకి రాని వైద్యాధికారులు శుక్రవారం నుండి యధావిధిగా తమ విధులకు హాజరై పిహెచ్సీ ల్లో వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ మేరకు మండలం లోని రాజేంద్రపాలెంతో పాటు పలు పీహెచ్సీలు , అలాగే ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అన్ని పిహెచ్సీల్లో ప్రభుత్వ వైద్యులు శుక్రవారం నుండి హాజరై రోగులను పరీక్షలు చేస్తున్నట్లు వైద్య అధికారిణి మన్మోజ్ఞ తెలిపారు. ప్రస్తుతం పనిచేస్తున్న వైద్యులకు నష్టం కలిగేలా (పి జి సీట్లు తగ్గే విధంగా )రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.85 విడుదల చేసిన సంగతి తెలిసిందే.పిహెచ్సీ ల్లో పనిచేసే వైద్యులు దానిని వ్యతిరేకిస్తూ తక్షణమే ప్రభుత్వం విడుదల చేసిన ఆ జీవోను వెనక్కి తీసుకోవాలంటూ శాంతియుతంగా నిరసనలు తెలియజేసారు. దీనితో 26న విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీ ఎం.మరియు వైద్య ఆరోగ్యశాఖమంత్రి తో వైద్యులంతా సంప్రదించినట్టు ఆమె తెలిపారు.వారి చర్చల్లో 85జీవో రద్దుకు సానుకూలంగా స్పందించినట్టు ఆమె వివరించారు. అలాగే 17నుండి 26 వరకు సమ్మె చేసిన తాముతా రాష్ట్రవాప్తంగా 27 నుండి తమ విధుల్లోకి చేరి యధావిధిగా డ్యూటీ చేస్తూ పేషెంట్స్ ను పరీక్షలు చేస్తున్నట్లు రాజేంద్రపాలెం పిహెచ్ సీ వైద్యాధికారిణి మన్మోజ్ఞ తెలిపారు.

# విలువలు జోడింపుతో మెరుగైన ఆర్థిక లబ్ది

## జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్




పాడేరు, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

ముడి వస్తువులకు విలువలు జోడింపు ద్వారా నాణ్యత పెరగడమే కాకుండా మెరుగైన ఆర్థిక లబ్ది చేకూరుతుందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం న్యూ ఢిల్లీలోని ది పార్క్ హోటల్ లో స్పైసెస్ బోర్డు మరియు ఐక్యరాజ్యసమితి ఆహార మరియు వ్యవసాయ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన వర్క్ షాప్ కు కలెక్టర్ హాజరయ్యారు. వర్క్ షాప్ లో కలెక్టర్ మాట్లాడుతూ, సమర్థవంతమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించడం, మంచి పరిశుభ్రత పద్ధతులతో సుగంధ ద్రవ్యాలైన మిరియాలను సరైన పక్వ స్థితిలో సేకరించాలని, సేకరించిన మిరియాలను ఆదివాసీలు అమ్మడం కాకుండా దానికి అదనపు విలువలు జోడించాలని సూచించారు. రైతులకు ఎటువంటి శాస్త్రీయ బ్యాకప్ లేక పోవడం వల్ల ఎక్కువగా దళారులపై ఆధారపడుతున్నారని చెప్పారు. మిరియాలను గ్రేడింగ్ చేయడం, ఆకర్షణీయంగా పేక్ చేయడం, ఒక బ్రాండ్ పేరు ముద్రించడం, తదితర విలువలు జోడించడంతో వాటి మార్కెట్ సులభతరం కావడమే కాకుండా చిన్న-స్థాయి ఉత్పత్తిదారులకు, ముఖ్యంగా మన గిరిజన వర్గాలకు ప్రయోజనం చేకూరుస్తుందని, వినియోగదారుల ఆరోగ్యం మరియు జీవనోపాధిని మెరుగుపరుస్తుందని, ఇన్పుట్ ధరను తగ్గిస్తుందని, ఎగుమతి మార్కెట్లను ప్రోత్సహిస్తుందని, ఓవర్హెడ్లను తగ్గిస్తుందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో తెలికుంటోనే మిరియాలు కోట్ల రూపాయలలో వ్యాపారం జరుగుతున్నందున మిరియాల కోసం స్పైస్ బోర్డు ద్వారా ఎండ్ టు ఎండ్ సంస్థాగత మద్దతు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు ప్రాంతీయ కార్యాలయం ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో స్విట్జర్లాండ్ నుండి వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ ఎకనామిక్ అఫైర్స్ అధికారి పాల్హో జెన్సిన్ , స్పైస్ బోర్డ్ రిసెర్చ్ అండ్ ఫైనాన్స్ డైరెక్టర్ డా. ఎ.బి రేమా శ్రీ , జిల్లా నుండి స్పైస్ బోర్డ్ సీనియర్ క్షేత్రాధికారి బి. కల్యాణి, రైతులు దిప్పల దేవి, కే. రాజారత్నం, జి. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సహజ పుట్టగొడుగులు జీవనోపాధిగా గిరిజనుడు




రాజవొమ్మంగి సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

ప్రస్తుత వర్షాలు సీజనులో పొలాల్లో. పుట్టలు పై మొలిచే పుట్టగొడుగులను సేకరించి వాటిని తీసుకొని వచ్చి నిర్ణీత ధరకు అమ్మి గిరిజనుడు జీవనోపాధిని పొందుతున్నాడు. అడ్డతీగల మండలం గవరయ్యపేట కు చెందిన కోసూరి లక్ష్మనరావు పుట్ట నొక్కులు( పుట్ట గొడుగులు)తో తాత్కాలికంగా జీవనోపాధి పొందుతున్నాడు.. పుట్ట గొడుగులు ఆహారంగా తీసుకొంటే చాలా ఉపయోగాలు ఉన్నాయని అంటున్నారు. పుట్ట గొడుగుల్లో పోషక విలువలు ఉన్నాయని, బి.విటమిను, రక్తపోటు అదుపులో ఉంటుందని అంటున్నారు. వ్యాధులతో పోరాడే సామర్థ్యాలను పెంచుతుందని, అనారోగ్య సమస్యలు దరిచేరవని అంటున్నారు. శరీరంలో కొవ్వు తగ్గడానికి పుట్టగొడుగులు దోహదపడతాయిని పలువురు అంటున్నారు.

### గర్భిణులు, బాలింతలు

## పోషకాహారం తీసుకోవాలి

### టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్




నక్కపల్లి, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం చిన దొడ్డిగల్లు గ్రామంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఎం.శ్రీవిద్య ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని, అదే విధంగా బాల సంజీవిని తప్పనిసరిగా తీసుకోవాలని తెలియచేసారు. అలాగే గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పోషకాహారం యొక్క నాణ్యతను పరిశీలించి పలు సూచనలు చేశారు. సర్పంచ్ బొల్లం చంద్రరావు మాట్లాడుతూ రక్తహీనత కలగకుండా గర్భిణీ స్త్రీలు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలను వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 24 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం జరిపించి, నలుగురు చిన్నారులకు అన్నప్రాసన జరిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు, ఎంపీటీసీ తోట సత్తిబాబు, మాజీ సర్పంచ్ వెలగా శ్రీనివారావు నాయకులు నాయుడు నానాజీ, వెలగా బాబ్జి, అంగన్వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## అరకులోయలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం

### అరకు ను అందంగా ఉంచుదాం - అందాలను ఆస్వాదిద్దాం

అరకులోయ, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త




ఆంధ్ర ఊటీ అందాల అరకులోయలో ప్రపంచ పర్యాటక దినోత్సవం ఘనంగా జరిగింది . దీనిలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అరకు సందర్శిత ప్రాంతాలైన గిరిజన మ్యూజియం , పద్మాపురం విద్యాన మన కేంద్రం నిర్వాహకులు , కళాకారులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాకారులు , విద్యార్థులు దింస్సా నిత్యాలు చేసి అందర్నీ అలరించారు. ఆంధ్ర ఊటీ అందాల అరకు లోయను అందంగా ఉంచుదామని , ఇక్కడి అందాలను పర్యాటకులు ఆస్వాదించేలా చేద్దామని ఈ సందర్భంగా నిర్వాహకులు పిలుపునిచ్చారు. దేశ విదేశీ పర్యాటకులను తన అందచందాలతో ఇట్టే ఆకర్షించే అరకులోయను చూపరులను కనువిందు చేసే విధంగా అందంగా ఉంచుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం డెవలప్ మేనేజర్ మురళి, టూరిజం ఇంచార్జ్ గణపతి , గిరిజన మ్యూజియం మేనేజర్ మణికుమార్ , పద్మాపురం విద్యానవన కేంద్రం మేనేజర్ లకే బొంజు బాబు, యూనిట్ మేనేజర్ సుమన్ , చాపరాయి ఇంచార్జ్ అప్పారావు ,. స్థానిక తహసీల్దార్ వేణుగోపాలరావు, డిగ్రీ కళాశాల అధ్యాపకులు వై విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలను తనిఖీ చేసిన 'టాస్క్ ఫోర్స్'

కొయ్యూరు, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త



ఈనెల 27 శుక్రవారం మండలంలోని కాకరపాడు గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలను టాస్క్ ఫోర్స్ అధికారి కె.సురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకులం నుండి విచ్చేసిన ఆయన కళాశాలను తనిఖీ చేసి కళాశాలలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే కళాశాలలో విద్యార్థులకు అందుతున్న భోజనదీరు, మెనూ అమలు తీరును ఆయన ప్రత్యేకంగా ఆరా తీశారు. అలాగే సిబ్బంది, విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకుని, కళాశాల పరిసరాలను కూడా ఆయన పరిశీలించారు. కళాశాల తీరుపట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.జగన్నాధరావు, పలువురు అధ్యాపకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సిఎం వైఎస్ జగన్ ప్రత్యేక కృతజ్ఞతలు

### ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి:

పాడేరు, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త



వైఎస్ఆర్ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలుగా,పిసిసి సభ్యురాలుగా పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని వైసిపి అధినేత వై ఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి బ తన వంతు కృషి చేస్తానని రాష్ట్రంలో ఉన్న ఎస్టీ అసెంబ్లీ నియోజక వర్గాల్లో పార్టీ పటిష్టతకు తన వంతు శ్రమిస్తానని ఆమె అన్నారు. తనపై నమ్మకంతో పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలిగా భాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కి పార్టీ పెద్దలకు అధిష్టానం కు భాగ్యలక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.






## నక్కపల్లిలో ఊహించని వర్షం

నక్కపల్లి, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

ఊహించని విధంగా శుక్రవారం తెల్లవారుజాము నుంచి రెండు గంటలపాటు కురిసిన భారీ వర్షానికి అన్నిచోట్ల మీరు చేరి చెరువులు తలపిస్తున్నాయి. ఉదయం 5 గంటల నుంచి 7:00 గంటల పడిన వర్షానికి నక్కపల్లి మండలంలోని పలుచోట్ల పంట పొలాలు నీటిమునగా ఉపమాక జగనన్న కాలనీ చేనేత కాలని నీట మునిగింది పైనుంచి వచ్చిన వర్షపు నీరుకి కింది ప్రాంతం అంతా నీటితో నిండిపోయింది. చేరిన నీటి కారణంగా ఉపమాక పెద్ద చెరువు ,రాజీవ్ నగర్ కాలనీ చెరువు ప్రమాద స్థాయిలో కనిపిస్తున్నాయి. ఉపమాక జగనన్న కాలనీ చుట్టూ చేరి నీరు వలన కాలనీవాసులు నాన్న అవస్థలు పడుతున్నారు.

### 15వ రోజుకు జనవాణి..

## ఈ స్పందన ఊహించినది- "బోడపాటి"

నక్కపల్లి, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త




ప్రతిష్టాత్మంగా పాయకరావుపేట నియోజకవర్గ స్థాయిలో నక్కపల్లి మండల కేంద్రంలో జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమం 15వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పలు సమస్యలపై నియోజకవర్గ నలుమూలల నుంచి వస్తున్న ప్రజల నుంచి వినతి పత్రాలను రాష్ట్ర కార్యదర్శి సివిల్ సప్లై కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బోడపాటి శివ దత్తు స్వీకరిస్తున్నారు. స్వీకరించిన వినతి పత్రాలను సమస్యల వారిగా ఆయా మండల కార్యాలయాలకు రాష్ట్ర కార్యాలయాలకు బట్వాడ చేస్తున్నారు. ఈ సందర్భంగా శివ దత్తు మాట్లాడుతూ ఈ స్పందన ఊహించినదని వస్తున్న ప్రజల వల్ల ఎన్నో విషయాలు తెలుసుకుంటున్నామని గ్రామస్థాయిలో ప్రజల కోసం ఏ విధంగా పనిచేయాలనేది వారి సమస్యలపై ఎటువంటి నిర్ణయాలు తీసుకోవాలి అనేది గుర్తించామని ఇది ఒక మంచి కార్యక్రమాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, సహాయ కార్యదర్శి కురం దాసు అప్పలరాజు, పాము గణేష్, పిక్కి స్వామి, ఎంపీటీసీ చంద్రరావు తదితరులు ఉన్నారు.

## నర్సీపట్నం ఎంపీడీవోగా ఉషశ్రీ బాధ్యతల స్వీకరణ

నర్సీపట్నం సెప్టెంబర్, 27, ప్రభాతవార్త



నర్సీపట్నం నూతన ఎంపీడీవోగా కె.ఉషశ్రీ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం ఎంపీడీవోగా పని చేసి నర్సీపట్నం బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయం సూపరింటెండెంట్ రమణ బాబు, సిబ్బంది ఆమెకి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఇంతవరకు ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన జయమాధవి రాంబిల్లి ఎంపీడీవో గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు.

## భగత్ సింగ్ జయంతి సందర్భంగా వ్యాసరచన, డిబెట్ పోటీలు




నర్సీపట్నం సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

నర్సీపట్నం నర్సీపట్నం ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఎస్ఎఫ్ ఐ ఆధ్వర్యంలో వ్యాసరచన, డిబెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రెసిడెంట్ జి. గీతాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో అవగాహన కల్పించడానికి ఈ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. డ్రగ్స్, మద్యం, సిగరెట్, ఇతర మత్తు పదార్థాలకు ఎందుకు అలవాటు పడుతున్నారని, ఇటువంటి పోటీల ద్వారా ఈ అలవాట్లకు దూరం కావచ్చునన్నారు.. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అడిగర్ల రాజు, ఐద్వా నాయకులు ఎల్.గౌరీ, జనవిజ్ఞాన వేదిక నాయకులు రెడ్డి, యుటిఎఫ్ యూనియన్ నాయకులు చిట్టి, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు రాజు, భూషణ్, మోహన్ సాయి, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## మోతుగూడెం ఎస్ఐగా శివనారాయణ

మోతుగూడెం, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త



చింతూరు సర్కిల్ మోతుగూడెం పోలీస్ స్టేషను సబ్ ఇన్స్పెక్టర్ గా శివనారాయణ ను నియమిస్తు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేయటంతో శు క్రవారం నాడు ఆయన బాధ్యతలు చేపట్టారు.16 నెలల పాటు ఇక్కడ విదినిర్వహణ అందించిన బి.గోపాలరావు ను అరకు పోలీస్ స్టేషన్ కు బదిలి చేసారు. ఈ సందర్భంగా ఏఎస్సైలు సూర్యనారాయణ రాజేశ్వరరావు రైటర్ రవిచంద్ర కానిస్టేబుల్ శ్రీను తదితరులు భాధ్యతలు చేపట్టిన ఎస్సై కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ

పాడేరు, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త



పాడేరు శ్రీ మోదకిరణ్ మణికంఠ అన్నదాన ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్ కుమార్ ఆర్థిక సహాయంతో చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో శుక్రవారం శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించారు. విగ్రహ దాతలు స్వర్గీయ శివరాత్రి కిరణ్ మణికంఠ జ్ఞాపకార్థం వారు తల్లిదండ్రులు శివరాత్రి శ్రీనివాస్ కుమార్ వరలక్ష్మి దంపతుల కు సన్మానం చేసారు. విగ్రహ ఆవిష్కరణ డా ...ఎం. విజయ భారతి , ప్రిన్సిపల్ కాలేజ్ డా..ఎం శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్ డాక్టర్. తాంగులరాయి ల్యాబరేషన్ చింతపల్లి కాలేజ్ బోనంగి రమణ, మరియు శ్రీ మోద కిరణ్ మణికంఠ అన్నదాత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు టూరిజం అవార్డు




పాడేరు, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త

ప్రభాతవార్త: అత్యుత్తమ శాస్త్రీయ నిర్వహణ గమ్యం కేటగిరిలో ట్రైబల్ మ్యూజియం టూరిజం అవార్డుకు ఎంపికైంది. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఈ అవార్డును విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగుతున్న పర్యాటక దినోత్సవం వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా సంయుక్త కలెక్టర్ డాక్టర్ ఎం జె. అభిషేక్ గౌడ తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి జిల్లా టూరిజం అధికారి జి. దాస్ పాల్గొన్నారు.

## వివాహాది శుభకార్యాలకు సంప్రదాయ వస్త్ర ప్రదర్శన

విజయవాడ, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త



: దసరా పండగ సరదాగా జరుపుకునేందుకు అద్భుతమైన వస్త్రాలు మరియు రానున్న వివాహాల వేడుకల కోసం భారతీయత ఉట్టిపడే సంప్రదాయ వస్త్రాలు అందించాలని అందరి అభిరుచులకు అనువైన వస్త్రాలను నేషనల్ సిల్క్ ఎక్స్‌పో %-% వస్త్ర ప్రదర్శన మరియు అమ్మకాలను సెప్టెంబర్ 27 నుండి సెప్టెంబర్ 30 వరకు %ూ%-కన్వెన్షన్ సెంటర్, లబ్బీపేట , విజయవాడ వద్ద నిర్వహిస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వేర్వేరు రాష్ట్రాలకు చెందిన అన్ని రకాల మగ్గం ఉత్పత్తులు మీకు ఒకేచోట లభిస్తాయి. నేషనల్ సిల్క్ ఎక్స్‌పో ను సందర్శించటమంటే భారతదేశంలోని అన్ని ప్రాంతాల సాంప్రదాయ వస్త్రాలను చూసినట్లే అవుతుంది.. దేశం నలుమూలల నుండి తమ విశిష్ట ఉత్పత్తులతో నేత కార్మికులు అందరు ఒకేచోట మీకు కావలసిన వస్త్రాలు అందిస్తారు. అంతేకాక వేలాది రకాల సిల్క్ మరియు కాటన్ డిజైన్ వస్త్రాలను, డిజైనర్ బ్లౌజులు మరియు కుర్తీలు మొదలైన వాటిని 50% వరకు తగ్గింపు ధరలకు ఒకేచోట మీకు లభిస్తాయి. నేషనల్ సిల్క్ ఎక్స్‌పో లోకి ప్రవేశించగానే ఒక అద్భుతమైన పండుగ వాతావరణ అనుభూతిని పొందుతారు. మహారాష్ట్ర వారి చూడముచ్చటైన పైథాని సిల్క్ చీరలు, కర్ణాటకకు చెందిన బెంగుళూరు సిల్క్, సాఫ్ట్ సిల్క్ మరియు కాషిదా సిల్క్ చీరలు, మధ్యప్రదేశ్ ప్రసిద్ధ చందేరి & మహేశ్వరి సిల్క్ చీరలు, పశ్చిమ బెంగాల్ వారి బలూచారి, జమదని, టాంగైల్, ధకాయ్ మస్లిన్ సిల్క్, లినెన్ కాంతా వర్క్ స్టిచ్ చీరలు వంటి అన్నింటిని ఈ నేషనల్ సిల్క్ ఎక్స్ పో నందు ఒకేచోట సందర్శించ వచ్చును. ఇవన్నీ కూడ నేరుగా తయారీదారుల నుండి సేకరించి తెచ్చినవి. బీహార్ వారి టస్సార్, మట్కా, భాగల్పూర్ సిల్క్ వస్త్రాలు, గుజరాత్ వారి సాంప్రదాయ బంధిని, కచ్ ఎంబ్రాయిడరీ %ు% పటోలా వస్త్రాలు, తమిళనాడు నుండి కంజీవరం పట్టు చీరలు మరియు జమ్మూ %ు% కాశ్మీర్ నుండి ఎంబ్రాయిడరీ సిల్క్ చీరలు , తాబీ సిల్క్ చీరలు మీకు లభిస్తాయి ఈ ఎక్స్‌పోలో చీరలు, దుపట్టాలు మరియు సల్వార్ మెటీరియల్‌లు యొక్క వివిధ డిజైన్‌లు కూడ లభిస్తాయి. అలాగే ఉత్తరప్రదేశ్ నుండి వచ్చిన బెనారస్ పట్టు చీరలు, జమ్దాని, షిఫాన్ చీరలు, లక్నవి చికన్ వర్క్ చీరలు మరియు రాజస్థాన్ నుండి బంధిని, బంధేజ్, హ్యాండ్-బ్లాక్ ప్రింట్లు వస్త్రాలు కూడ మీరు పొందవచ్చును. ఈ నేషనల్ సిల్క్ ఎక్స్‌పో 30 సెప్టెంబర్ 2024 వరకు మాత్రమే %ూ%-కన్వెన్షన్ సెంటర్, లబ్బీపేట నందు ఉదయం 11 నుండి రాత్రి 9 గంటలు వరకు ఉంటుంది. ప్రవేశం ఉచితం, అన్ని డెబిట్ %ు% క్రెడిట్ కార్డులు స్వీకరించబడతాయి.

## తప్పిపోయిన బాలికను తల్లితండ్రుల చెంతకు చేర్చిన విశాఖ పోలీసులు

### అభినందించిన సీపీ శంఖబ్రత

విశాఖక్రైమ్, సెప్టెంబర్, 27, ప్రభాతవార్త



ఇంటి నుండి తప్పిపోయిన బాలికను విశాఖ పోలీసులు సురక్షితంగా తల్లితండ్రుల చెంతకు చేర్చారు. శుక్రవారం ఉదయం 8. 30 గంటల సమయంలో వడ్లపూడి హెచ్.పి పెట్రోల్ బంక్ వద్ద సుమారు ఐదేళ్ల బాలిక తన ఇంటి నుండి తప్పిపోయి వీధిలో తిరుగుతూ ఏడుస్తూ ఉంది. అదే ప్రాంతానికి చెందిన సత్యనారాయణ అనే వ్యక్తి తన చెల్లెలి తో పాటుగా సదరు బాలికను చేర దీశారు/ చుట్టు ప్రక్కల ఎంత వెదికినా ఆమె తల్లిదండ్రులు, బంధువులు దొరక్కపోవడంతో అతను డయల్ 100 కు సమాచారం అందించారు. దీంతో అక్కడికి దువ్వాడ పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ కే.ఉమా మహేశ్వర రావు ,కే.గోవింద లు అక్కడికి చేరుకొని సుమారు రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న గణేష్ నగర్ లో సదరు బాలిక తల్లిదండ్రులను గుర్తించారు . విచారణ జరిపిన అనంతరం బాలికను ఆమె తల్లి కి అప్పగించారు. తప్పిపోయిన తన కూతురును అప్పగించిన నగర పోలీసులకు బాలిక తల్లి తన ధన్యవాదాలు తెలిపారు. తప్పిపోయిన బాలికను గుర్తించి సహాయం అందించిన నగర పౌరుడు సత్యనారాయణను నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి అభినందించారు. తక్షణ సమాచారం అందించిన కంట్రోల్ రూమ్ సిబ్బందికి, శ్రమించి బాలికను తల్లితండ్రుల వద్దకు చేర్చిన దువ్వాడ పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్స్ ను అభినందించారు.



## గర్భిణులకు సామూహిక సీమంతాలు

ఆనందపురం సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం భీమిలి నియోజక వర్గ స్థాయిలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సతీమణి గంటా శారదమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు చేసి కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా గర్భిణీలు ప్రతి నెలలో తీసుకోవాల్సిన పోషకాహారాలు, జాగ్రత్తలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యాం ప్రసాద్, ఎంపీడీవో జానకి, సిడిపిఒ, ఐసిడిఎస్ పీవో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బమ్మిడి ఉమా, భీమిలి మాజీ ఎంపీపీ కురిమిన లీలావతి, ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక, ఎంపిటీసీ సభ్యురాలు కొట్యాడ రమాదేవి పాల్గొన్నారు.

## 860 కేజీల గంజాయి పట్టివేత

### బొలెరో వాహనం, ద్విచక్ర వాహనంతోపాటు గంజాయి సీజ్ -నిందితుడు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు -ఇద్దరు నిందితుల పరార్ -గంజాయి సాగుచేసిన, అక్రమ రవాణాకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తప్పవు : పాడేరు ఏఎస్పీ కె.ధీరజ్

ముంచంగిపుట్టు సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో ఆంధ్ర నుండి ఒడిశాకు బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న రూ.43 లక్షల విలువచేసే 860 కేజీల గంజాయిని ఆసరాడ జంక్షన్ వద్ద గురువారం సాయంత్రం ముంచంగిపుట్టు పోలీసులు పట్టుకున్నారు. అందుకు సంబంధించి పాడేరు ఏ ఎస్పీ కె.ధీరజ్ శుక్రవారం ముంచంగిపుట్టు పోలీస్ స్టేషన్‌లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని మారుమూల వణుకుమ్మ పంచాయతీలో గంజాయి అక్రమ రవాణా జరుగుతుందన్న పక్కా సమాచారం మేరకు ముంచంగిపుట్టు ఎస్సై కే రవీంద్ర ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గురువారం సాయంత్రం వన గుమ్మ పంచాయతీ ఆసరాడ జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఒక ద్విచక్ర వాహనం దాని వెనకాల మరో బొలెరో పికప్ వాహనం వస్తుండగా వాటిని ఆపి తనిఖీ చేస్తున్న క్రమంలో పోలీసులను చూసిన బొలెరో నడుపుతున్న ఇద్దరు వ్యక్తులు వాహనాన్ని వదిలి పరారయ్యారని ద్విచక్ర వాహనం నడుపుతున్న మరో వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగిందని అనంతరం బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 43 మూటల్లో 860 కేజీల గంజాయిని గుర్తించడం జరిగిందన్నారు. దీని విలువ సుమారు రూ.43 లక్షల ఉంటుందన్నారు. గంజాయి అక్రమ రవాణాకు ఉపయోగించిన బొలెరో వాహనాన్ని మరో ద్విచక్ర వాహనాన్ని గంజాయిని సీట్ చేసి పైలెట్‌గా వ్యవహరించిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. పట్టుబడ్డ నిందితుడు మాకవరం పంచాయతీ కుంబిరిపడా గ్రామానికి చెందిన చెండా ఆనందరావుగా గుర్తించామని, పరారీలో ఉన్న మరో ఇద్దరిని త్వరలోనే పట్టుకుంటామన్నారు. గంజాయి అక్రమ రవాణాకు సహకరిస్తూ పట్టుబడ్డ నిందితుడిని విచారించగా పట్టుబడ్డ గంజాయి కుమ్మిరిపడా గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తుల దగ్గర నుంచి తీసుకున్నట్లు నిందితుడు అంగీకరించారన్నారు. ఈ గంజాయిని ఒడిశా మల్కాన్‌గిరి జిల్లా నుంచి తీసుకువచ్చి జోడిగుమ్మ వద్ద బొలెరో వాహనంలో లోడ్ చేసుకుని వణుగుమ్మ మీదుగా జోలా పుట్టులో గంజాయి వ్యాపారులకు ఇవ్వడానికి తరలిస్తున్నట్లు తెలిసిందన్నారు. వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఎవరైనా గంజాయిని సాగు చేయడం, కలిగి ఉండడం, అక్రమ రవాణాకు పాల్పడడం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తప్పవని ఏఎస్పీ ధీరజ్ హెచ్చరించారు. జీ మాడుగుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. వెంకటరావు, ముంచంగిపుట్టు ఎస్సై కే.రవీంద్ర, పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి : ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయ రాజు

మాధవధార, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



విశాఖపట్నం ఏపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మాధవధారలో ఒక ప్రైవేట్ హోటల్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. రాష్ట్ర అధ్యక్షులు జి.హృదయ రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) ఆవిర్భవించి ఎనభై ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా అక్టోబర్ 6,7, 8 తేదీల్లో విజయనగరంలో 80వ ఓక్ జూబ్లీ వేడుకలు, 20వ రాష్ట్ర విద్యా- వైజ్ఞానిక మహాసభలు విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయ రాజు తెలిపారు. రాష్ట్ర మహాసభల గోడ పత్రికల (పోస్టర్స్) ను జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఏపీటీఎఫ్ 80 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ఓక్ జూబ్లీ వేడుకలు, 20వ రాష్ట్ర విద్యా-వైజ్ఞానిక మహాసభలు విజయనగరం లోని పూల్ బాగ్ రోడ్ లో గల జే -కన్వెన్షన్ మరియు బాలకృష్ణన్న ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ మహాసభల్లో రాష్ట్ర మంత్రులు,విద్యావేత్తలు,మేధావులు పాల్గొంటారని పేర్కొన్నారు. విద్యా,ప్రగతి, ఉపాధ్యాయుల సంక్షేమం, సమాజ శ్రేయస్సు, మహిళా సాధికారిత,పెన్షన్లు,నూతన విద్యా విధానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందని. ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ ప్రగతి సంపాదకవర్గ సభ్యులు ఏ.యస్. నాయుడు మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లా నుండి కార్యకర్తలు,ఉపాధ్యాయులు,విద్యాభిమానుల అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరారు.జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ధనుంజయ రావు,జాకబ్ నేవియర్, అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వీరభద్ర రావు,నాయకులు జోజ్ బాబు,పట్నాయక్ కృష్ణారావు, అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పై జానకి రామ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పోర్ట్ ఆసుపత్రిని పీపీపీ పద్ధతిలో ప్రైవేట్ పరం చెయ్యొద్దు

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ,ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు

మాధవధార, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



విశాఖ పోర్ట్ హాస్పిటల్ ప్రైవేటీకరణ ఆపాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు.పోర్ట్ హాస్పిటల్ పోర్ట్ సొంత నిధులతో అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రస్తుతం పోర్ట్ ఆసుపత్రి 80 పడకలతో పోర్ట్, డాక్ యార్డ్ అధికారులకు, ఉద్యోగులకు,కార్మికులకు,ఫ్యామిలీ పెన్షనర్లకు, పూల్ కలాసీలకు,సిహెచ్‌డి కాజువల్ కార్మికులకు,సిఐఎస్ఎఫ్ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు సుమారు 35,000 కుటుంబాలకు దశాబ్దాలుగా సేవలందిస్తుంది. ఇటువంటి ఆసుపత్రిని పీపీపీ పద్దతిలో మల్టీ డిసిప్లేనరి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా 300 పడకలతో ప్రైవేటు పరం చేయడం న్యాయం కాదు. ఈ విధంగా చేస్తే ఉద్యోగుల వారి కుటుంబాల ఆరోగ్య భద్రతను ప్రైవేట్ చేతులలో పెట్టడమే అవుతుంది. కార్మిక లోకం ప్రమాదానికి గురి అవుతుంది. 90 ఏళ్లుగా విశాఖ పోర్ట్ ఉన్నతికి ప్రత్యక్షంగా,పరోక్షంగా చెమటోడ్చి,కష్టించి అంతర్జాతీయ స్థాయికి తీసుకువచ్చిన కార్మికులకు, ఉద్యోగుల కుటుంబాలకు నష్టం కలిగించే ఆలోచన మంచిది కాదు అని అన్నారు. ఉద్యోగులు,కార్మికులు పొందే వైద్యాన్ని లాభనష్టాలతో బేరీజు వేయడం మంచిది కాదు.పోర్టు ఆసుపత్రుల విషయంలో ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు అన్ని సంఘాల అభిప్రాయాల్ని పరిగణలోకి తీసుకుంటామని గతంలో చెప్పిన హామీని పోర్టు యాజమాన్యం తప్పింది. ఈ కొత్త ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంస్థలను చాప కింద నీరులా ప్రైవేటుపరం చేస్తుంది.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కూడా ఆసుపత్రి విషయంలో కార్మిక సంఘాల అభిప్రాయాలు తీసుకోవాలని గతంలో చెప్పింది. కావున ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు పూర్తిగా దృష్టి సారించి పోర్ట్ ఆసుపత్రిని పూర్తిగా ప్రభుత్వం ఆధీనంలో ఉంచి ఎంతోమంది కార్మికులు,ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు మీరు ఇరువురు తోడ్పడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ,ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరుచున్నారు.

## జివిఎంసి 3వ జోన్‌లో వేలంపాట నిర్వహణ

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 3వ జోన్ పరిధిలో వివిధ వాణిజ్య సముదాయాలలో ఖాళీగా ఉన్న దుకాణాలను 3సంవత్సరములు కాలానికు గుత్తకు ఇచ్చుటకుగాను శుక్రవారం బహిరంగ వేలం నిర్వహించగా గుత్తదారులు ఎవరు సదరు వేలంపాటలో పాల్గొన లేనందున తిరిగి వేలంపాటను అక్టోబర్ 4వ తేదీ ఉదయం 11 గంటలకు విశాఖపట్నం ఆశీలు మెట్ట జోన్-3 కార్యాలయ వద్ద బహిరంగ వేలంపాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ శివప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా శుక్రవారం తెలిపారు. కావున ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు నిబంధనలు లోబడి ఈ వేలంపాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది. పూర్తి వివరాలకు జీవీఎంసీ జోన్-3 కార్యాలయం పని వేళల్లో సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.


## రక్షా ప్లాజా షాపు లీజుకై బహిరంగ వేలంకు ఆహ్వానం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో రక్షా ప్లాజాలో ఉన్న షాపు నెం:25 (12 చ.అ × 23 చ.అ) లీజు నిమిత్తం నిబంధనలకు లోబడి బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పరిపాలన విభాగపు అదనపు సహాయ పోలీస్ కమిషనర్ ప్రకటన ద్వారా తెలిపారు. సదరు షాపు అద్దెను, డిపాజిట్ ను పెట్టుబడి పెట్టాలి ఏదైతే 10 శాతం అద్దె పెంచబడునని పేర్కొన్నారు. కావున ఆసక్తి గల వారు30వ తేదీ ఉదయం 11 గంటలకు పోలీస్ బ్యారక్స్‌లో ఉన్న కాన్ఫరెన్స్ హాల్లో జరగబోయే బహిరంగ వేలంలో పాల్గొంటారని తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న వీఎమ్మార్డీయే కార్యదర్శి కీర్తికి సత్కారం

(విశాఖపట్నం - ప్రభాత వార్త)



ఇటీవల ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా విజయనగరం ఆర్డీఓగా బదిలీపై వెళ్తున్న వీఎమ్మార్డీయే కార్యదర్శి దాట్ల కీర్తిని మెట్రోపాలిటన్ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ శుక్రవారం పుష్పగుచ్ఛం ఇచ్చి దుశ్శాలువాతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేసే ఉద్యోగం పట్ల దాట్ల కీర్తి చూపించే విధానం ఆదర్శనీయమన్నారు. వీఎమ్మార్డీయే అభివృద్ధికి సహాయసహకారాలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కమిషనర్ రమేష్, ముఖ్య ప్రణాళికా అధికారి శిల్పా, ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, డీఎఫ్‌ఓ శాంతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా ఫ్రేషర్స్ డే వేడుకలు

మాధవధార సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం ఫ్రేషర్స్ డేను వేడుకలను సీనియర్ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విజియనగరం జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.కృష్ణారావు, కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్, మాజీ పార్లమెంటు సభ్యురాలు డా.బొత్స ఝాన్సీలక్ష్మీ, కళాశాల సంచాలకులు డా.ఎం.శశి భూషణరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలనతో గావించారు. అనంతరం సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులు తమ కళాశాల అనుభవాలును, కళాశాలలో వారు పొందిన ప్రయోజనాలను తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డా.ఎంవి సాయి దేవ మణి కళాశాలలో అందిస్తున్న సౌకర్యాల గురించి, విద్యార్థులు మూడేళ్లలో ఏ విధంగా తమ కెరీర్ ను అభివృద్ధి చేసుకోవాలో వివరించారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీవి రామమూర్తి విద్యార్థులు బాగా చదివి జ్ఞానవంతులు గాను విలువలతో కూడిన విద్య నేర్చుకొని తేజోవంతులు గా తయారు కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ మూడు సంవత్సరాలలో ఎంత నేర్చుకొని బయటకు వెళ్తే అంత వారి కెరీర్ బాగుంటుందని, ఇప్పటినుంచే ఒక గోల్ సెట్ చేసుకుని దానికి అనుగుణంగా ప్రిపేర్ అవ్వాలని కోరారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ విద్యార్థులు ఏటువంటి ఇతరమైన అలవాట్లకు లోనూ కాకుండా వారి కెరీర్ పైన దృష్టి నిలపాలని, మొబైల్ ద్వారా ప్రయోజనం పొందాలి గాని దాని వలన నష్టం లేకుండా చూసుకోవాలని, చాలా యాప్స్ వుంటున్నాయనీ, వాటితో జాగ్రత్తగా వుండాలని, చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుకోవాలని, ఏ పని చేసినా అంకిత భావం తో చేసినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. అనంతరం సత్య విద్యా సంస్థల ట్రైనింగ్, ప్లేస్మెంట్ డీన్ శ్రీ షాజీ నాయర్ మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ తరువాత ఏంటి అనే దానికి ఫస్ట్ ఇయర్ నుంచే కృషి చేసి మంచి ప్లేస్మెంట్ లను పొందాలని అన్నారు.తరువాత స్పోర్ట్‌లో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. అతిధులకు సత్కరించారు. తదనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

## వెల్లంకి పంచాయితీ సందర్శనకు కేంద్ర బృందం రాక

ఆనందపురం సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



మండలంలోని వెల్లంకి పంచాయితీని సందర్శించడానికి కేంద్ర బృందం రానుందని ఎంపీడీవో జానకి తెలిపారు. ఆమె శుక్రవారం వెల్లంకి పంచాయితిని సందర్శించారు. ఆమె మాట్లాడుతూ ఈ నెల 30న కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు పరిశీలన నిమిత్తం రానున్నారని చెప్పారు. గతంలో పంచాయతీని సంసిద్ద ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారనితెలిపారు. పంచాయితీలో సిమెంట్ కాలువలు, రొడ్లు నిర్మించారు. వాటినన్నింటినీ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు పరిశీలించనున్నారు. ఎంపీడీవో వెంట కార్యదర్శి శ్రీరామమూర్తి, సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణ రావు, ఉప సర్పంచ్ కంచరాపు శ్రీనువాసరావు తదితరులు ఉన్నారు.

## తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఉప్పొంగిన ఉత్సాహం

భీమునిపట్నం సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



ప్రెషర్స్ డే వేడుకలలో ప్రో.డా. జి.జయ సుమ, రిజిస్ట్రార్, జె.ఎన్.టి.యు - జి.వి., విజయనగరం తగరపువలస అవంతి ఇంజనీరింగ్ నాక్ ఏం, స్వయంప్రతిపత్తి కలిగిన కళాశాలలో ఘనంగా ప్రెషర్స్ డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి అవంతి కళాశాల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి కృషి, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అందుకోగలమని, అలాగే ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. తోటి విద్యార్థులుతో మంచి స్నేహ బంధం ఏర్పాటు చేసుకొని ఆధునిక సాంకేతిక నైపుణ్యాలపై దృష్టి పెట్టాలిని హితువు పలికారు. అలాగే సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గనిర్దేశాలుగా ఉండాలని ఆకాంక్షించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆకళింపు చేసుకొని నూతన ఆవిష్కరణలను రూపొందించాలని అభిప్రాయము వ్యక్తం చేశారు. అవంతి శ్రీనివాసరావు కాలేజీ మాస పత్రిక " ప్రజ్ఞ"ను ఈ కార్యక్రమంలో ప్రారంభించారు. ముఖ్యఅతిధిగా ప్రో.డా.జి.జయ సుమ, రిజిస్ట్రార్, జె.ఎన్.టి.యు- జి.వి., విజయనగరం, మాట్లాడుతూ ప్రతి విద్యార్థి టెక్నికల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రాక్టికల్ నాలెడ్జ్ పై దృష్టి పెట్టాలని, చెడు వ్యసనాలకు దూరంగా, మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకొని ఎంతో మందికి ఆదర్శంగా ఉండాలని అలాగే కష్టపడేతత్వం ఉండాలని అభిప్రాయ పడ్డారు. ప్రస్తుత ప్రపంచములో అభివృద్ధికి అనుగుణంగా కంప్యూటర్ రంగంలో అధునాతన కోర్సులు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, ఇంటర్నెట్ అఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో ఉద్యోగ అవకాశములు ఎక్కువుగా ఉన్నాయని వాటిని అంది పుచ్చుకోవాలని విద్యార్థులకు ఉపదేశించారు. మరో ముఖ్య అతిధిగా విశాఖపట్నం జి.వి.మనోజ్ కుమార్ ఎన్.ఎస్.టి.ఎల్. ఎడిషనల్ డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో మంచి ఆలోచనలు కలిగి ఉజ్వల భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేసారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని నిరంతరం శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మరో అతిధిగా కృష్ణ చైతన్య భాసురు, వైస్ ప్రెసిడెంట్, ఇన్స్పిరెడ్జ్ ఐ.టి. సొల్యూషన్స్, విశాఖపట్నం మాట్లాడుతూ జీవితంలో అంచె, లంచెలుగా కష్టపడుతూ పైకి ఎదగాలని అభిప్రాయం పడ్డారు. సక్సెస్ అనేది నిరంతర ప్రక్రియగా ఉండాలని విద్యార్థులకు ఉపదేశించారు. కాలానుగుణంగా వస్తున్న మార్పులను స్వీకరిస్తూ విద్యార్థులు ముందుకు వెళ్లాలని కోరారు. విద్యార్థులకు షీల్డులను, ప్రశంసా పత్రాలను అందచేశారు. విద్యార్థులు చేసిన నృత్యాలను, కేరింతలను చూసి సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమములో వైస్ ప్రెసిడెంట్ ముత్తంశెట్టి శివ నందీష్, ప్రిన్సిపాల్ డా.బి.మురళీకృష్ణ, డైరెక్టర్ డా.చంద్రశేఖర్, కన్వీనర్గా బేసిక్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి జె.ఆర్.జి. పట్నాయక్ పర్యవేక్షణ వహించారు, అధ్యాపకులు, భోదన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగకు సంకెళ్లు.. 46 గ్రాముల బంగారం స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



బంగారం దొంగతనం చేసిన మహిళను శుక్రవారం రెండవపట్టణ క్రైం విభాగపు పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరంలోని కొత్తవలసకు చెందిన ఆళ్ళ లత గురువారం తన ఇద్దరి తోటికోడళ్ళతో సంపత్ వినాయకుని గుడి సమీపంలో వున్నా వైశ్యరాజు బంగారు దుకాణంలో 46 గ్రాముల బంగారం కొనుగోలు చేశారు. అనంతరం దుకాణదారులు ఇచ్చిన చిన్న పర్సులో కొనుగోలు చేసిన బంగారంతోపాటు బిల్లు పెట్టి తాను తెచ్చుకున్నా పెద్ద బ్యాగులో వుంచి ఆటో ఎక్కి ఆర్.టి.సి కాంప్లెక్స్ వద్ద దిగి 12డి బస్సు ఎక్కి చూసుకోగా చిన్న పర్సు కనిపించలేదు. దీంతో ఆళ్ళ లత రెండవ పట్టణ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదునసరించిన ఎస్.ఐ.సునిల్ ఆ ప్రాంత సీసీ ఫూటేజిని పరిశీలించగా కొత్తవలస 202కాలనీకి చెందిన మరో మహిళ గంటా తులసి దొంగలించినట్టు గుర్తించి, ఆమె ఇంటికి వెళ్ళి విచారించగా నిందితురాలు ఆమె అని తెలింది. ఆమె వద్ద నుండి 46గ్రాముల బంగారు చైన్‌ను స్వాధీనం చేసుకొని నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కి పంపినట్టు తెలిపారు. ఒక్కరోజులో నిందితురాలిని పట్టుకున్నా ఎస్.ఐ సునిల్‌ని క్రైం డీసీపీ లతా మాధురి అభినందించారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల వేడుక

గాజువాక,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త



జీవీఎంసీ 76వ వార్డు గాంధీనగర్‌లో గాంధీనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 03 తేది గురువారం నుండి జరగనున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఉదయం గాంధీనగర్ బాపూజీ పార్క్‌లో రాట వేడుక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు వాసుదేవ శర్మ పూజ కార్యక్రమాలతో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు తెంటు సత్య నారాయణ, కమల దంపతులచే రాట వేయడం జరిగింది. వక్తలు మాట్లాడుతూ కమిటీ సభ్యులు అందరూ సమిష్టి కృషితో ఈ శరన్నవరాత్రి వేడుకలు భక్తి ప్రపత్తులతో ద్విగ్విజయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం అనంతరం భక్తులు అందరికి అల్పాహారం అందించడం జరిగింది. గాంధీనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు గొర్లి రామునాయుడు, పీవీటి రమణారావు, బాసంగి తిరుపతి రావు, కోలని పెద్దలు యడ్ల అప్పలనారాయణ, రోణంకి నారాయణ మూర్తి, కల్లూరి సింహాచలం, గొర్లి పాపినాయుడు, రాజాం మన్మధరావు, జి.అన్వేష్, భీంరెడ్డి శ్రీనివాస రావు, బగ్గాం రామచంద్రరావు, జి.ఎస్.నాయుడు, వారణాసి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌స్టాగ్రామ్‌లో మహిళను వేధించిన నిందితుడు అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఇన్‌స్టాగ్రామ్‌లో మహిళను వేధించిన నిందితుడిన సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నగరానికి చెందిన ఒక మహిళకు ఒక గుర్తు తెలియని ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ నుంచి రిక్వెస్ట్ వచ్చింది. దీంతో ఆమె ఆ రిక్వెస్ట్ యాక్సెప్ట్ చేసిన తర్వాత అవతల నుంచి కవించే మాటలతో మెసేజ్లతో మంచిగా పరిచయం చేసుకొని తర్వాత ఫోన్ నెంబర్ అడిగి తెసుకొని తర్వాత ఫోన్లో కూడా మాట్లాడి మంచి మాటలతో తనని కలవాలనుకుంటున్నానని చెప్పాడు. తర్వాత ఆమెను బయట కలిసికొన్ని ఫోటోలు తనతో పర్సనల్‌గా ఉన్నట్టు తీసుకున్నారు. తర్వాత తనకి ఒక ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ క్రియేట్ చేసి ఆ అకౌంట్‌తో కలిసి తీసుకున్న ఆ ఫోటోలు అందరకి పంపించాడు. దానికి బాధితురాలు భయనకి గురై సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు జాయింట్ సీపీ డా.కే. ఫక్కీరప్ప ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ పోలీసు నిందితుడు చింతగుంటి చిన్నారావు(22)ను కేసు దర్యాప్తులో బాగంగా గుంటూరు నుండి పట్టుకొని విశాఖ తెసుకువచ్చి రిమాండ్‌కు తరలించారు. అపరిచిత వ్యక్తుల నుంచి సోషల్ మీడియాలో ముఖ్యంగా టెలిగ్రామ్, ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్, వాట్సప్ నందు రిక్వెస్ట్ వచ్చిన యాక్సెప్ట్ చేయకుండా ఉండాలని ఈ సందర్భంగా పోలీసులు సూచించారు. అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో సాంగత్యం పనికి రాదని, తెలియని లింక్‌పై క్లిక్ చేయవద్దని సైబర్ క్రైమ్ పోలీసులు పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ పిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సైబర్‌క్రైం.జివోవి.ఇన్ లేదా టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్: 9490617917కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.



## గర్భిణులకు శ్రీమంతం

గాజువాక,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త

పౌష్టిక ఆహార మహోత్సవాలు కార్యక్రమంలో భాగంగా విశాఖ అర్బన్ ఐసీడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గర్భిణులకు శ్రీమంతాలు, చంటి పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం 58వ వార్డు వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి.గణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికహారాన్ని క్రమం తప్పకుండ తీసుకోవాలని,అప్పుడే ఆరోగ్యవంతమైన బిడ్డ పుడతారని, గర్భిణీలు నిర్లక్ష్యంగా ఉండవద్దని అన్నారు. ఐసిడిఎస్ సిడిపిఓ కుమారి, అడిషనల్ సిడిపిఓ, సూపర్‌వైజర్స్ అంగన్వాడీ టీచర్లు, చంటి పిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలు, తెదేపా శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కలిగిన ఇద్దరు అరెస్ట్

### ఎస్.కోట నుండి గంజాయి కొనుగోలు -చిన్న పొట్లాలుగా చేసి విక్రయిస్తున్న వైనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

గంజాయి కలిగిన ఇద్దరు అరెస్ట్ నేరస్తులను పీఎంపాలెం పోలీసులు అరెస్ట్ చేసారు. పోలీసుల సమాచారం మేరకు శనివారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంల ఎండాడ, పనోరమా హిల్స్ ప్రాంతంలో కొందరు అక్రమంగా గంజాయి కలిగి ఉన్నట్టు దాంతో పాటుగా గంజాయి సేవిస్తునట్టు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పీఎంపాలెం సిఐ బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎస్సై భాస్కర్ రావు తన సిబ్బందితి కలిసి ఆ ప్రాంతంలో దాడి చేసారు. ఈ మేరకు శ్రీకాకుళంకు చెందిన హనుమంతు జగదీష్ (23), మిథిలాపురి కోలానికి చెందిన ఇనుగంటి శ్రీకాంత్(37) వద్ద గంజాయిని గుర్తించి అదుపులోకి తీసుకొన్నారు. ఎస్.కోటలో గుర్తు తెలియని వ్యక్తి నుంచి గంజాయిని కొనుగోలు చేసి చిన్న పొట్లాలుగా మార్చి విక్రయించడంతో పాటుగా సేవిస్తునట్టు నిందితులు విచారణలో తెలిపారు. ఈ మేరకు వారి నుండి 200 గ్రాముల గంజాయిని మారుతీ సుజుకి బ్రెజ్జా కారు, వెస్పా మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకొన్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## విశాఖను సందర్శించిన నేపాల్ ట్రైనీ డీఎస్పీలు, ఎస్సైలు

### సీపీ శంఖబ్రత ఆధ్వర్యంలో ఉన్నతాధికరులతో కలిసి సమావేశం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నేపాల్‌కు చెందిన నార్త్ ఈస్ట్ పోలీస్ అకాడమీ (ఎన్‌ఈపిఏ ) ట్రైనీ డీఎస్పీలు, ఎస్సైలు భారత్ దర్శన్ అధ్యయన పేరిట విశాఖను సందర్శించారు. నగరంలోని పోలీస్ విభాగానికి చెందిన పోలీసు కంట్రోల్ రూం, 3వ పట్టణ పోలీసు స్టేషన్, ఫింగర్ ప్రింట్ బ్యూరో, పలు అధ్యయన కేంద్రాలు, చారిత్రాత్మక, పురావస్తు ప్రదేశాలను సందర్శించారు. ఈ మేరకు శుక్రవారం పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి నగర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి బీచ్ రోడ్‌లో గల పోలీసు ఆఫీసర్స్ మెస్‌లో సదరు 15 మంది డీఎస్పీ, ఎస్సైలు ట్రెయినీలతో సమావేశం నిర్వహించారు. పలు అనుభవాలను, మెళుకువలను పంచుకొన్నారు, దేశ, రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన విధులపై అవగాహన కల్పించారు.

## చింతలపూడి సెక్టార్లో పోషణ వేడుకలు...!

కొయ్యూరు సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



శుక్రవారం మండలంలోని చింతలపుడి ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని ఎం.మాకవరం, చింతలపూడి అంగన్వాడి కేంద్రాల్లో కొయ్యూరు సిడిపిఓ విజయ కుమారి ఆధ్వర్యంలో పోషణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐదు గురు గర్భవతులకు సీమంతం నిర్వహించి, 6నెలలు నిండిన బాబుకు అనుబంధ పోషకాహారం మొదలు పెట్టటం కోసం అన్న ప్రాసన చేసారు. గర్భవతులు 9 నెలలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషణ, సమతుల్య ఆహారం గురించి వివరించారు. ప్రతీ ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకోవాలని, హెచ్‌బి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హై రిస్క్ గర్భవతి హెూం విజిట్ (గృహ సందర్శనం) చేసి ఆమె తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి వివరించారు. ఈ సందర్భంగా పోషణ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ టీం ఆశ, ఏఎన్ఎం,సచివాలయ సిబ్బంది, ఎమ్మెస్కే కళ, 23 మంది అంగన్వాడీ కార్యకర్తలు,గ్రామ పెద్దలు,గ్రామ సర్పంచ్ కోడ చినతల్లి, గ్రామస్తులు, గర్భవతులు, బాలింతలు, పిల్లలు, సూపర్‌వైజర్ సునీత, కొండమ్మ, మహలక్ష్మి, బాలామణి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుడి లాంటి బడిలో.. క్షుద్ర పూజలు

### ఏఎల్ పురం హైస్కూల్లో ఆందోళనకు గురైన విద్యార్థులు

గొలుగొండ సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



మండలంలో ఏఎల్ పురం హైస్కూల్లో క్షుద్ర పూజలు జరిపిన సంఘటన శుక్రవారం ఉదయం వెలుగు చూసింది. ఉదయం పాఠశాలకు వెళ్లిన విద్యార్థులు స్టేజ్ పై ఉన్న పూజా సామాగ్రిని చూసి ఆశ్చర్యాన్ని గురయ్యారు. పూజలు నిర్వహించి నట్లు స్పష్టంగా అర్థమవుతుంది. ముగ్గేసి మధ్యలో నిమ్మకాయలు కోసి పూలు అందుకు అవసరమైన సామాన్లు వినియోగించారు. ఈ పూజలపై మండలంలో విస్తృతంగా చర్చించుకుంటున్నారు. ఎవరు చేశారు ఈ పని, ఎందుకు చేశారు అనే కోణంలో అందరూ ఆలోచనలో పడ్డారు. స్కూల్ ప్రారంభం నుండి ఇప్పటివరకు ఇటువంటి సంఘటనలు ఏవి చోటు చేసుకోలేదని ఇలా క్షుద్ర పూజలు నిర్వహించడం ఇదే మొట్టమొదటిసారి కావడం హై స్కూల్ చుట్టుపక్కల ఉన్న ఇళ్లవారు ఆశ్చర్యతులయ్యారు. ఈ సంఘటనపై కృష్ణా దేవి పేట పోలీసులు కూడా విచారణ ప్రారంభించారు. గురువారం రాత్రి పూజలు జరిగినట్లుగా అక్కడ ఆడవాళ్ళని బట్టి అర్థమవుతుంది. గుడి లాంటి బడిలో క్షుద్ర పూజల అంటూ పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు విద్యార్థుల్లో అభద్రతా భావాన్ని కలిగించేలా ఉంటాయని పూర్తి విచారణ చేసి దోషులను చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఏఎల్ పురం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి వరద బాధితుల పాలాభిషేకం

వి.ఆర్.పురం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి శుక్రవారం వడ్డిగూడెం గ్రామంలో వరద బాధితులు పాలాభిషేకం చేశారు. ఇటీవల సంభవించిన గోదావరి వర దలకు వడ్డిగూడెం గ్రామంతోపాటుగా, పలు గ్రామాలు నీట మునగగా, చాలా గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్న విషయం పాఠకులకు విధితమే. కూటమి ప్రభుత్వం వరద బాధితుల పట్ల చెలించి, ప్రతీ కుటుంబానికి సహాయ నిధిగా రూ.10వేల జీవన భృతి క్రింద రూ.4.800 చొప్పున బాధితుల ఎకౌంట్లలో జమచేసింది. దీంతో వడ్డిగూడెం, ధర్మతాళ్ళగూడెం, శ్రీరామగిరి, వి.ఆర్.పురం, చింతరేవుపల్లి, పోచవారం తదితర గ్రామాల్లోని వరద బాధితులు ముఖ్యమంత్రి చొరవపట్ల హర్షం వ్యక్తం చేశారు. సిబిఎన్ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ కుమార్, ముత్యాల రామారావు, బొర్రా సూరి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దోమతెరలు పంపిణీ..

గొలుగొండ సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మండలంలో పాత మల్లంపేట, ఏటిగైరంపేట పంచాయతీ ల్లో ఉన్న గిరిజన గ్రామాల్లో దోమతెరలను సర్పంచులు మామిడి ఆదిలక్ష్మి, బిడిజాన రామకృష్ణ ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ పంపిణీ చేపట్టారు. మండలంలో ఉన్న అన్ని గిరిజన గ్రామాల్లో దోమల తెరలు ప్రభుత్వం సరఫరా చేసిందని వీటిని వినియోగించుకొని దోమ కాటు నుంచి ఉపశమనం పొందాలన్నారు. దోమ కాటు వల్ల పని రోగాలు వ్యాప్తి చెందుతున్నాయని వీటిని నివారించేందుకే దోమతెరలు పంపిణీ చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చింతల సూర్యకాంతం, కార్యదర్శులు అప్పారావు ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా పి.శ్రీనివాసరావు బాధ్యతలు

గొలుగొండ సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



మండల రెవెన్యూ అధికారిగా పి.శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. బుచ్చయ్యపేట మండలం నుంచి బదిలీపై వచ్చిన తహశీల్దార్ పి.శ్రీనివాసరావు శుక్రవారం గొలుగొండ తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ సిబ్బంది అందరూ ఆయనకి స్వాగతం పలికారు. తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో ఉన్న భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే మండల సర్వేయర్‌గా వి.సత్యనారాయణ బాధ్యతలు చేపట్టారు.

## కల్లేపల్లి బాబ్జి రాజును పరామర్శించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర నేత 'వీసం'

నక్కపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

టిడిపి సీనియర్ నాయకులు మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు కల్లేపల్లి బాబ్జి రాజును రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు వీసం రామకృష్ణ శుక్రవారం పరామర్శించారు. అనారోగ్యంతో విశాఖపట్నం సెయింట్ జోసెఫ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాబ్జి రాజును వీసం కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఆ దేవుడు కోరుకునేటట్లు చేసి అందరి మధ్యకి రావాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నామని బాబ్జి రాజుకు ధైర్యం చెప్పారు. ఆయనతోపాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు బాబ్జి రాజును పరామర్శించారు.

## బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా సీనియర్ జడ్జి



శృంగవరపుకోట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలికల వసతి గృహాన్ని శుక్రవారం జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడిజ కె.విజయ కల్యాణ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల వసతి గృహంలో విద్యార్థినీలు అస్వస్థత గురైనట్లు పత్రికలలో వచ్చిన వార్తలను చూసి ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి జిల్లా న్యాయ సేవాదికారి సంస్థ ఛైర్మన్ బి.సాయి కల్యాన్ చక్రవర్తి ఆదేశాల మేరకు వసతి గృహంలో తనిఖీలు చేపట్టారు. వసతి గృహంలో విద్యార్థినీలకు ఎటువంటి సదుపాయాలు చేస్తున్నారో ఆమె ఆరా తీశారు. విద్యార్థినీలు అస్వస్థతకు గురవ్వడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థినీలకు వైద్య సదుపాం అందించిన స్థానిక ప్రభుత్వ వైద్యాధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ విషయంపై ఏం చర్యలు చేపట్టారని స్థానిక తహశీల్దార్ అరుణకుమారిని ఆమె ప్రశ్నించారు. ఇంతవరకు సమీకరించిన వివరాలను సంబందిత అధికారులకు తెలిజేస్తామని భవిష్యత్‌లో ఇటువంటి పరిస్థితులు ఏర్పడకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వసతి గృహం సిబ్బందిని జిల్లా జడ్జి విజయ కల్యాణి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవా సంస్థ ఛైర్మన్ సబ్బవరపువాణి, వైద్యాధికారులు, రెవెన్యూ అధికారులు, వసతి గృహ సిబ్బంది, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి



చీపురుపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : చంద్రబాబునాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు వైసిపి అదిష్టానం పార్టీ పిలుపు మేరకు చంద్రబాబు తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టడానికి ఈ నెల 28న చీపురుపల్లిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రక్షాళన పూజలు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సిపి జిల్లా పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసు నాయుడు తెలిపారు. శుక్రవారం చీపురుపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. చంద్రబాబునాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు తిరుమల పవిత్రతను కాపాడుట కోసం వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆన వివరించారు. రాజకీయ దుర్బుద్ధితోనే స్వామి వారి ప్రసాదంలో క్తీ జరిగిందంటూ టిటిడి పేరు ప్రఖ్యాతులను దెబ్బతీయటానికి రాజకీయంగా కుట్ర చేస్తున్నారన్నారు. మండలంలోని వైసిపి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు అభిమానులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ పాల్గొని పూజలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్‌తో పాటు జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కూడా హాజరవుతారని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

## శాశ్వత అమృత హస్తంకి సహకరిద్దాం : మాజీ ఎమ్మెల్యే



చీపురుపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : శాశ్వత అమృత హస్తం పేరుతో చీపురుపల్లిలోని మానవీత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న అన్నదాన పథకానికి మంచి మనషుతో ప్రతి ఒక్కరూ సహకరిద్దామని పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గద్దేబాబూరావు అన్నారు. ఈ పథకం ద్వారా నిత్యం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు వద్ద సహాయకులుగా పని చేస్తున్న వారికి నత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. పథకాన్ని అమలు చేసి 300 రోజులు గడుస్తున్న సందర్భంగా శుక్రవారం నాడు గద్దేబాబూరావు చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం 30 మంది వరకు పంపిణీ చేస్తునన ఈ భోజన పథకాన్ని వంద మంది వరకు అందజేయుటకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. ఒక్కరోజు అన్నదానానికి 12వందల రూపాయలు వితరణ జరిపి జ్ఞాపకార్థాలు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు నాయక్, డాక్టర్ తిరుపతిరావు, సంస్థ అధ్యక్షుడు బి.వి గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాయాచ్ఛిత్త దీక్షకు మద్దతుగా ఎమ్మెల్యే జగదీశ్వరి



కురుపాం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ చేపడుతున్న ప్రాయాచ్ఛిత్త దీక్షకు మద్దతుగా కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మద్దతు తెలిపి పూజలు నిర్వహించారు. శుక్రవారం జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి కద్రక మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే చిన్న తిరుపతిగా పిలవబడే తోటపల్లిలో గల శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో దీక్షలో పాల్గొన్నారు. స్వామి వారికి పసుపు కుంకుమ, గందంతో గల పూర్ణ కలశలతో స్వామి వారిని శుద్ధి చేసి అలంకరించి ప్రాచాచ్ఛిత్తం చేయమని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో గల మూడు పార్టీ కూటమి సీనియర్ నాయకులు మండల అధ్యక్షుడు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు జనసైనికులు, వీర మహిళలు, తదితరులు వెంకటేశ్వరస్వామి దర్శించుకుని వేడుకున్నారు.

## ఆరోగ్య పరిరక్షణకే గర్భిణీలు ప్రాధాన్యతనివ్వాలి



గరివిడి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని బొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని ఎం.దుగ్గివలస అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు ప్రతి తలి పాటుపడాలన్నారు. ఆరోగ్య జాగ్రత్తలు తీసుకుంటూనే చిన్నారులకు మెరుగైన పోషకాహారం అందివ్వాలని సూచించారు. రక్తహీనత ప్రొటిన్ లోపం లేకుండా బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్రక్రమంలో ఎం.దుగ్గివలస సర్పంచ్ కొత్తవలస పద్మావతి, మాజీ సర్పంచ్ బోర రమణమూర్తి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, కార్యదర్శి సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. వివిధ రకాల పౌష్టికాహార ప్రదరశన స్టాల్స్ ఆహూతులను ఆకట్టుకున్నాఇ. ఆహార ప్రదర్శనలో ఆహార పదార్థాలు ఆమోఘమని వక్తలన్నారు.

## ఎల్‌డ్రాక్ ఇండియా కె-12 అవార్డులకు ఎన్నికైన పోర్ట్‌సిటీ పాఠశాల



విజయనగరం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : బెంగుళూరులోని ఎల్‌డ్రాక్ ఇండియా కె-12 అవార్డులు -2024 భాగంగా ఈ నెల 25,26 తేదీల్లో విజయనగరంలో ఉన్న పోర్ట్‌సిటీ పాఠశాలకు ఇన్నోవాటీవ్ టీచింగ్ మెథడ్స్ అంశంలో భాగంగా అవార్డు లభించించింది. ఈ అవార్డును పోర్ట్‌సిటీ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రోయినాఖాన్ బెంగుళూర్‌లో అందుకున్నారు. ఈ అవార్డులకు 14 నుంచి 15 రాష్ట్రాలకు సంబందించి పాఠశాలలను 10 నుంచి 12 అంశాల్లో ఎన్నిక చేసి ఇవ్వడం జరిగింది. పాఠశాల ఛైర్మన్ కె.ఎ.పి .రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయనగరం జిల్లాలో ఉన్న పోర్ట్‌సిటీ పాఠశాలకు ఇన్నోవేటివ్ టీచింగ్ మెథడ్స్ అంశంలో అవార్డు రావడం చాలా గర్వకారణమన్నారు. మా పాఠశాల ఉపాధ్యాయులు కొత్త మెథడ్స్ ఉపయోగిస్తూ విద్యార్థులను నిరంతరం మెరుగు పరించేందుకు కృషి చేస్తున్నారన్నారు. మా పాఠశాల ఉపాధ్యాయులు అంకిత భావమే ఈ అవార్డు మా పాఠశాలకు రావడానికి నిదర్శనంగా చెప్పవచ్చున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్‌తో పాటు వైస్ ఛైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ డాక్టర్ రోయినాఖాన్, మధు, అశోక్, నీలిమ, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 'ఆడబిడ్డను రక్షిద్దాం' అంశంపై విద్యార్థులకు పోటీలు



గజపతినగరం, సెప్టెంబరు 27 ప్రభాతవార్త : గజపతినగరంలో శుక్రవారం పలు పాఠశాలలకు చెందిన విద్యార్దులకు 'ఆడబిడ్డను రక్షిద్దాం' అనే అంశంపై మండల స్థాయిలో డ్రాయింగ్, వ్యాసరచన, వకృత్వం పోటీలు నిర్వహించారు. మండల విద్యా శాఖాధికారులు ఎస్.విమలమ్మ,సాయిచక్రధర్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. న్యాయనిర్ణేతలుగా ఉపాధ్యాయులు సిహెచ్.నాగసింహాచలం, ఈ.సంతోష్, సిహెచ్,అరుణకుమారి,కృష్ణ తదితరులు వ్యవహరించారు.

## మత్తు పదార్థాలకు బానిస అయితే అదోగతి పాలు




గుర్ల, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : మత్తు పదార్థాలు బానిసైతే జీవితం అదోగతి పాలవుతుందని యువత గ్రహించాలని చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘువులు అన్నారు. స్థానిక ప్రభుత్వజూనిర్ కళాశాలలో శుక్రవారం పోలీసుశాఖ ఆద్వర్యంలో సంకల్పం కార్యక్రమంతో మత్తు పదార్థాల నిషేధం నిషా రహిత బారత్ నిర్మాణం అవగాహన కార్యక్రమం జాతీ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు అవడం ద్వారా వారి భవిష్యత్‌ని ఏ విధంగా నాశనం చేసుకుంటున్నారో విద్యార్థులకు వివరించారు. అదేవిదంగా మత్తు పదార్థాలను దూరంగా ఉండటం ద్వారా దేశాభివృద్ధిలో యువత ప్రదాన పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సిఐ శంకరరావు, ఎస్.ఐ నారాయణరావు, కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణ నిమిత్తం మంత్రిని కలిసిన ఎమ్మెల్యే బోనెల



పార్వతీపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : మండలంలోని పెదబొండపల్లిలో టిడిపి ఆధ్వ ర్యంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దివ్యక్షేత్రం నిర్మాణం విషయమై దేవాదాయశాఖ మంత్రిని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర కలిశారు. నియోజక వర్గంలోని పెదబొండపల్లిలో టిడిపి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దివ్య పుణ్యక్షేత్రం నిర్మాణం గత కొన్ని సంవత్సరాలుగా వాయిదా పడుతున్న విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం నెల్లూరు ఎమ్మెల్యే దేవాలయ శాఖమంత్రి అనం రామనారాయణరెడ్డిని అతని నివాసంలో కలిసి ఆలయ నిర్మానానికి ప్రభుత్వ తరపున సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రితో ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రాంతంలో టిటిడి ఆధ్వర్యంలో పుణ్యక్షేత్రం నిర్మాణం జరిగినట్లయితే తమ చుట్టుపక్క ఉన్న ప్రాంతాల ప్రజలకు స్వామివారిని దర్శించుకోవడానికి సౌకర్యంగా ఉంటుందని, ఈ ఆలయ తమ ప్రాంతానికి ఎంతో అవసరమని తమ ప్రాంతంలో ఉన్న మారుమూల గిరిజన ప్రేఆంతాల ప్రజలకు కూడా పుణ్యక్షేత్రంగా నిలుస్తుందని మంత్రికి వివరించారు. అదేవిధంగా గ్రామస్తులకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు కృత నిశ్చయంతో పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## టిడిపిని గ్రామ గ్రామాన బలోపేతం చేయాలి

- రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు

- జరజాపుపేటలో 30 కుటుంబాలు టీడీపీలో చేరిక



నెల్లిమర్ల,సెప్టెంబరు 27 ప్రభాతవార్త : తెలుగు దేశం పార్టీని గ్రామ గ్రామాన మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్,టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో పార్టీనాయకులు అవనాపు సత్యనారాయణ, కాళ్ల సత్యవతి,కాళ్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో సుమారు 30 వైసిపి కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా గ్రామంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగారాజు ముఖ్య అతిధిగా హాజరై పార్టీలో చేరిన వారికి టిడిపి కండువాలు వేసి పార్టీలోనికి ఆహ్వానించారు. పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ అధ్యక్షతన జరిగిన సభలో బంగార్రాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ గల పార్టీ అని పేర్కొన్నారు. ఈ పార్టీలో ప్రతి కార్యకర్తకు గుర్తింపు,ఆదరణ ఉంటాయన్నారు. పార్టీ పటిష్టతకు కష్టపడిన ప్రతి వాడిని అధిష్టానం గుర్తింపు పదవులు కల్పిస్తుందని అన్నారు. అందుకు తానే ఉదాహరణ అని అన్నారు. తాను ఈ స్థితికి చేరడానికి పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆశీస్సు లేనని అన్నారు.తెలుగుదేశం పార్టీ అభిమానులు ఎక్కువగా ఉన్న జరజాపుపేటలో పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు తాను భాగస్వామిని అవుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జరజాపుపేట 19వ వార్డు మొండివీధి, బిసి కాలనీలకు చెందిన వైసిపి నాయకుడు రాయి త్రినాధరావు,కిల్లంపల్లి చిన్న, గాడు వరహాల రాజు, సాసుబిల్లి దుర్గాప్రసాద్, బోని అప్పలరాజు, చెల్లూరి ప్రసాద్, రాయి దుర్గారావు తదితరులతో పాటు సుమారు 30 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్,పార్టీ నాయకులు గేదెల రాజారావు, లెంకఅప్పలనాయుడు, అట్టాడ శ్రీధర్ (బుజ్జి), అవనాపు సత్యనారాయణ, కాళ్ల సత్యవతి, కాళ్ల రాజశేఖర్, మద్దిల సూరిబాబు,మద్దిల శ్రీను, పోలుబోతు సత్యనారాయణ, బొలే కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాల వేగవంతానికి చర్యలు



గరుగుబిల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : మండలంలో గృహ నిర్మాణాలు వేగవంతానికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని మండల ప్రత్యేక అధికారి ఓ ప్రభాకర్ తెలిపారు. గురువారం స్థానిక మండల గృహ నిర్మాణశాఖ కార్యాలయంలో ఆయన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆన మాట్లాడుతూ నిర్మాణాలు వేగవంతానికి ఈ నెల 28న లబ్దిదారులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి నెలకరుకల్లా ఇల్లు పూర్తి చేయకుంటే రద్దయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. గృహ నిర్మాణాలకు యూనిట్ ధర ఒక లక్షా 80 వేల లక్షల రూపాయలతో పాటు స్వయం సహాయక సభ్యులకు 30 వేలు రూపాయలు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడివో ఈ పైడితల్లి, విద్యుత్‌శాఖ ఏఈ శంకరరావు, గీహ నిర్మాణశాఖ జెఈ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టుకున్న పోలీసులు



పాచిపెంట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : మండలంలో జాతీయ రహదారి పి.కోనవలస చెక్‌పోస్టు వద్ద శుక్రవారం ఉదం పాచిపెంట ఎస్.ఐ వెంకట్‌సురేష్, పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక కేజి గంజాయి ఇద్దరు వ్యక్తుల నుంచి లభ్యమైనట్లు ఎస్.ఐ వెంకటేష్, సురేష్ తెలిపారు. ఒడిసా నుంచి ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిల్ రావడం చూసి ఆ వ్యక్తిని ఆపే సోదా చేయగా అనతి వద్ద ఒక కేజి గంజాయి స్వాదీనం చేసుకుని ద్విచక్రవాహనంతో పాటు ఇద్దరు వ్యక్తుల్ని అదుపులో తీసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు. ఇద్దరు వ్యక్తులు శ్రీకాకుళం వాసులని తెలిపారు.

## అక్రమ మద్యం స్వాదీనం



వేపాడ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : మండలంలోని వావిలపాడు గ్రామంలో శుక్రవారం వల్లంపూడి పోలీసులు ఆకస్మిక తనిఖీలు జరిపారు. ఈ తనిఖీల్లో ఒక మహిళ అక్రమంగా ఆరు మద్యం బాటిల్స్ నిల్వ ఉంచడంతో తాము స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వల్లంపూడి ఎస్.ఐ బి.దేవి తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా మద్యం నిల్వ చేసినా, నాటు సారా తయారు చేసిన, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## నన్నయ యూనివర్సిటీ నేషనల్ సెమినార్‌కు గౌరినాయుడు



లక్కవరపుకోట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : రాజమహేంద్రవరంలోని ఆదికవి నన్నయ్య విశ్వ విద్యాలయం అలాగే స్పూర్తి కుటుంబం ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో 28వ తేదీన నిర్వహిస్తున్న జాతీయ సదస్సులో పాల్గొనాలని కిత్తన్నపేట గ్రామానికి చెందిన యువ సాహితీవేత్త రచయిత, రాచకొండ నర సింహశర్మ, సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కిలారి గౌరినాయుడుకి ఆహ్వానం లభించిందని శుక్రవారం విలేకర్లకు తెలిపారు. ఈ జాతీయ సదస్సులో శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి రచనలు వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై ప్రసంగించి పత్ర సమర్పణ చేస్తానని తనను నన్నయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ఆచార్యులు ఈ సదస్సు కన్వీనర్ డాక్టర తరపట్ల సత్యనారాయణ ఆహ్వానించినట్లు గౌరినాయుడు తెలిపారు. కవులు, కళాకారులు, సాహితీవేత్తలు అభినందనలు తెలిపినట్లు గౌరునాయుడు తెలిపారు.

## పెదమానాపురంలో ఉచిత వైద్య చికిత్సలు



దత్తిరాజేరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : మండలంలోని పెదమానాపురం గ్రామంలో శ్రీ సాయి సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ దీపిక 200 మంది రోగులకు చికిత్సలు చేశారు. బి.పి, సుగర్ ఎముకలు నరములు కీళ్ళు ముడుకునొప్పులకు నడుమ నొప్పులకు స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు జనరల్ సర్జరీ ఫైల్స్ హెర్నియా హైడ్రోసిన్ జ్వరం దగ్గు ఆయాసం ఉపిరితిత్తులకు సంబంధించి వ్యాధులు పక్షపాతం తదితర వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అవసరమైన రోగులకు రక్త పరీక్షలు చేసి ఎక్స్‌రే స్కానింగ్ ఆపరేషన్ ఉచితంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొటివాడ దాసు కనిమెరక తిరుపతినాయుడు, గాడి అప్పలనాయుడు, రామ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా మందుగుండు అమ్మితే చర్యలు

- ఎస్‌ఐ వెలమ ప్రసాద్ హెచ్చరిక



రామభద్రపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : మండలంలో అక్రమంగా మందుగుండు సామాగ్రి తయారు చేసిన నిల్వ ఉంచిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్.ఐ వెలమల ప్రసాద్ హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతంలో కొట్టక్కి, మిర్తివలస, ఏరుకులపాకల్లో సంబందించి ఐదుగురు వ్యక్తులు మందుగుండు సామాగ్రి ఉండటంతో అప్పుడు వారిపై బైండవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు. మందు సామాన్లు ఇళ్లల్లో ఎక్కువగా నిల్వ వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉందని ప్రతి ఒక్కరూ పోలీసులు అనుమతి తీసుకోవాలని విక్రయాలు జరపాలని సూచించారు. వీటిపై గ్రామాల్లోనిగా ఏర్పాటు చేశామని మహిళా పోలీసులు సహకారంతో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## శ్రీరాముని చరిత్రను మరింత ఇనుమడింపజేయాలి

- ఎమ్మెల్యే లోకం నాగమాధవి

- శ్రీరాముని సుప్రభాతం ఆడియో సీడీ ఆవిష్కరణ



నెల్లిమర్ల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త : శ్రీరాముని చరిత్ర, గొప్పతనం మరింత ఇనుమడించేలా కార్యక్రమాలు చేపట్టాలని ఎంఎల్‌ఎ లోకం నాగమాధవి అన్నారు. సింగపూర్‌కు చెందిన పొగరు రామచంద్రరావు, మంజుల దంపతులు ప్రముఖ సినీ సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్ సంగీత నిర్వహణలో తయారు చేయించిన శ్రీరామతీర్థ రఘుపుంగవ సుప్రభాతం ఆడియో సిడిని ఎంఎల్‌ఎ నాగమాధవి, విశాఖకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త నాటేరి కాళిదాసు శుక్రవారం రామతీర్థంలో లాంఛనంగా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా దేవస్థానం ఇఒ వై.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రిటైర్డు ప్రిన్సిపాల్ శ్రీనివాస రామానుజం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌ఎ నాగమాధవి మాట్లాడుతూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారిదేవస్థానంలో సుప్రభాతం వేయించేందుకు కృషి చేసిన రామచంద్రరావు, మంజుల దంపతులు అభినందనీయులు అని అన్నారు. చరిత్ర కలిగిన రామతీర్థం దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అందుకు తాను కృషిచేస్తానని అన్నారు.ఈ సుప్రభాతం ఆడియో సిడి మాధవపెద్ది సురేష్ నిర్వహణలో పవన్‌కుమార్, నిత్య సంతోషి గానం చేశారు. అతిధులకు రామచంద్రరావు దంపతులు దుశ్శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా ప్రముఖ గాయకుడు బి.ఎ.నారాయణ, గాయని సురభి శ్రావణి పలు కీర్తనలు గానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఒ వై.శ్రీనివాసరావుతో పాటు మిరాకిల్ విద్యా సంస్థల అధినేత ,జనసేన నాయకులు నాగేంద్ర వరప్రసాద్, ఎపి మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, జనసేన నాయకులు చనమల్లు వెంకటరమణ, నెల్లిమర్ల నగర పంచాయితీ ఛైర్‌పర్సన్ బంగారు సరోజిని, టిడిపి నాయకులు సువ్వాడ రవిశేఖర్, గేదెల రాజారావు, కోటపాటి తిరుపతిరావు, తాడ్డి సత్యనారాయణ, నవుగట్ల పైడిరాజు, అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, గొడవర్తి నరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధికి 73 లక్షల చెక్కు అందజేత



బొబ్బిలి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : బొబ్బిలి నియోజకవర్గ అభిమానులు సహాయంతో కూబబెట్టిన మొత్తాన్ని చంద్రబాబుకు బొబ్బిలి నియోజకవర్గం తరపున మాజీ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు, ఎమ్మెల్యే బేబినాయన, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు సీఎంకు అందజేశారు.

## ఎమ్మెల్యేని కలిసిన గృహ నిర్మాణ శాఖ ఏఈ



లక్కవరపుకోట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : మండలంలో గల ఎమ్మెల్యే కార్యాలయంలో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారితో ఎల్.కోట మండల హౌసింగ్ ఏఈ సత్యనారాయణ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యూఐడిస్కీం కింద బి1 స్టేజ్ నుంచి ఆర్.సి స్టేజ్‌వరకు సకాలంలో పూర్తి అవ్వకుండా ఉండిపోయిన ఇళ్లలనిన మన ఇల్లు మన గౌరవం ప్రొగ్రాం కింద త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించినట్లు తెలిపారు. ఈ ఇల్లు మార్చి 31వ తేదీలో పూర్తి చేయకపోతే తరువాత ఇళ్లలు పూర్తి చేసిన కూడా బిల్లులు రాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల.కోట మండల మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఫోక్సో యాక్ట్‌పై విద్యార్థులకు అవగాహన



కురుపాం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : ఫోక్స్ యాక్ట్ కోసం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఎల్విన్‌పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హరి అన్నారు. శుక్రవారం మండలంలో నీలకంఠాపురం బాలికల గిరిజన సంక్షేమం ఉన్నత పాఠశాలలో ఫోక్స్‌యాక్ట్ సైబర్ క్రైం బాల్య వివాహాలు, డ్రగ్స్ వినియోగించడం వలన కలిగే నష్టాలు, రోడ్ సేఫ్టీ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువుకునే సమయంలో ఒక ప్రణాళిక రూపొదించుకోవాలని అప్పుడే ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నీలకంఠాపురం ఎస్.ఐ నీలకంఠం, ట్రైనీ ఎస్.ఐ బాషా, తదతరులు పాల్గొన్నారు.

## సాలూరు కొత్త కమిషనర్ బాధ్యతలు స్వీకరణ



సాలూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : పట్టణ పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా సి.హెచ్. సత్యనారాయణ శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకముందు ఇక్కడ కమిషనర్‌గా ఉన్న ప్రేమ ప్రసన్నవాణి బదిలీపై వెళ్లగా బొబ్బిలి పట్టణ అభివృద్ధి సంస్థలో పాలనాధికారిగా ఉన్న సత్యనారాయణ సాలూరు కమిషనర్‌గా వచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పట్టణ వార్డుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధిపై దృష్టి పెడతానని స్థానిక విలేకర్లకు తెలిపారు. డిఈ శ్రీరామూర్తి, మేనేజర్ రాఘువాచర్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన



గరుగుబిల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : ఉల్లిభద్ర జిల్లా పరిషత్ హైస్కూల్‌కి వెళ్లి విద్యార్థినీ విద్యార్థులతో శుక్రవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌పై ఆడవారిపై జరుగుతున్న నేరాలపై సైబర్ క్రైమ్ తదితర అంశాలపై విద్యా ర్థులకు ఎస్.ఐ పి.రమేష్‌నాయుడు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పోలీస్ కానిస్టేబుల్ కృష్ణమోహన్, ఉల్లిభద్ర మహిళాపోలీస్ మహేశ్వరి పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సీపీని వీడి జనసేనలోకి చేరిక



బలిజిపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : మండలంలో పలు గ్రామాలు వైఎస్సార్‌సిపిని వీడి జన సేన పార్టీలోకి చేరారు. పి.చకరపల్లి గ్రామం నుంచి గ్రామం నుంచి సుమారు 200 కుటుంబాలు వైఎస్సార్‌సిపి ప్రభుత్వ విప్ కూటమి సభ్యురాలు లోకం మాధవి ఆధ్వర్యంలో జన సేన కండువా వేసుకుని సభ్యత్వాన్ని పొందారు. నారం నాయుడు వలస గ్రామం నుంచి పలు కుటుంబాలు జనసేన పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్‌నాయుడు, జి.సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.


## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : సీఐ



చీపురుపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త : మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తీవ్ర నేరంగా పరిగణించబడుతుందని చీపురుపల్లి సిఐ శంకరరావు అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సంకల్పం కార్యక్రమం నిర్వహణలో భాగంగా శుక్రవారం చీపురుపల్లిలో విద్యార్థులు, ఆటోడ్రైవర్లు వ్యాపారస్తులు యువతకు మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చీపురుపల్లి సర్కిల్ కార్యాలయం నుంచి విద్యార్థులతో ఆటో డ్రైవర్లతో కలిపి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమణ, పట్టణంలో గల పలు కళాశాలలల విద్యార్థులు, ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల గొడవపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విచారణ

గజపతినగరం, సెప్టెంబరు 27 ప్రభాతవార్త : మండలంలోని కె.ఎస్.ఆర్.పురం గ్రామంలోని 100వ నంబర పోలింగ్ కేంద్రంలో గడచిన సార్వత్రిక ఎన్నికల సమయంలో తలెత్తిన గొడవలపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.మురళీకృష్ణ శుక్రవారం విచారణ చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ అధికారిగా నియమించబడ్డ మురళీకృష్ణ ఈ గొడవల్లో భాగస్వాములైన వ్యక్తులను విచారణ చేశారు.



# అచ్చెన్నాయుడుకి దిమ్మ తిరిగే కౌంటర్ ఇచ్చిన విజయసాయిరెడ్డి

శ్రీకాకుళం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :
అచ్చెన్నాయుడూ! దేముడు నిన్ను పుట్టించేట ప్పుడు మెదడు, బుద్ధి, జ్ఞానం 0.1 శాతం మాత్రమే ఇచ్చాడాయె..! చిన్నప్పుడు మీ ఫ్రెండ్స్ అచ్చి.. బుచ్చి.. కచ్చి.. అని ఆట పట్టించేవారట కదా! దేహం పెరిగినట్టుగా మెదడు వృద్ధి చెందక పోవడం వల్ల మీ చేష్టలు, మాటలు అన్నీ వింతగా ఉంటాయి.

మోకాలికి బోడి గుండుకు లంకె పెడుతుంటావు. నా విధేయత, కమిట్మెంట్, నిబద్ధతలపై జోకులు పేలుస్తు న్నావు... విజయసాయిరెడ్డి అనే నేను టీడీపీ అనే కుల పార్టీలో చేరేందుకు ప్రయత్నించానా? అచ్చెన్నా... నువ్వు ఎంత గట్టిగా అనుకున్నా ఈ జన్మకి నీ కోరిక తీరదయ్యా! భ్రమల లోకంలో గెంతులేయాలనుకుంటే గో..ఆన్.. నిన్ను ఆపేదెవరు? జత ఎద్దులకుండే బలం ఉంది నీ ఒక్కడికి. మేథో శక్తికి, అడ్డం-నిలువుకు మధ్య ఉండే తేడా తెలియకపోవడం వేల్ల మీతో ఈ సమస్యంతా అంటూ చురకలంటించారు.

## ఆర్థిక బకాయిలు విడుదల చేయాలి



వీరఘట్టం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :
ఆర్థిక బకాయిలు విడుదల చేయాలని, ఉన్నత పాఠశాలకు బోధనేతర సిబ్బందిని నియమించాలి, కెజిబివి సిబ్బందికి ఎంటిఎస్‌ను వర్తింపజేయాలని యుటిఎఫ్ ప్రతినిధులు అన్నారు. యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా రెండో రోజు శుక్రవారం వివిధ పాఠశాలల్లో పర్యటించిన సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ జెడ్పీహెచ్ఎస్ వండువ, తూడి, పీవీఆర్‌పురం, చిదిమి, యువిపేట, కెజిబివి, వీరఘట్టం, రేగులపాడు, కొంచ, హుస్సేన్‌పురం, ఎంపీపీఎస్ కత్తులకవిటి, జెడ్పీహెచ్ఎస్ కత్తులకవిటి పాఠశాలలను సందర్శించారు. జెడ్పీపిఎఫ్, ఎపిజిఎల్ఐ, ఈఎల్ బకాయిలు వెంటనే చెల్లించాలి. బోధనేతర సిబ్బంది లేని ఉన్నత పాఠశాలలకు బోధనేతర సిబ్బందిని నియమించాలి. కెజిబివి సిబ్బందికి ఎంటిఎస్‌ను వర్తింపజేయాలి. కెజిబివికు వార్డెన్‌ను నియమించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మజ్జి పైడిరాజు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనంగి దుర్గాప్రసాద్, కురమాన గోవిందరావు, కార్యవర్గ సభ్యులు కమ్మవలస గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహ నిర్వహణకు నిధులు మంజూరు



### - ఏఎస్‌డబ్ల్యూఓ సుజాత

ఆమదాలవలస, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :
ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహానికి నిధులు మంజూరయ్యాయని ఈ నిధులు మౌళిక సదుపాయాల కల్పనకు వినియోగించినట్లు ఎఎస్‌డబ్ల్యుఓ ఎన్.సుజాత తెలిపారు. శుక్రవారం సాంఘిక సంక్షేమశాఖ ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలను సందర్శించారు. విద్యార్థులతో హాస్టళ్లలో భోజన సదుపాయాలు, వసతులు గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు చదువు నేర్చు మాస్టర్లకు పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు. రికార్డులు పరిశీలించారు. విద్యార్థుల హాజరు పట్టీల నిర్వహణ పరిశీలించారు. బాలురవసతి గృహంలో రన్నింగ్ వాటర్ మరమ్మతులు, లావెట్రీ, డోర్లు, విండోలతో పాటు దోమల మెస్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. తన డివిజన్ పరిధిలో ఆమదాలవలస పొందూరు, రణస్థలం, శ్రీకాకుళం పరిధిలో 11 వసతి గృహాలు ఉన్నాయని వివరించారు. ఆమదాలవలస, రణస్థలం, శ్రీకాకుళం వసతి గృహాలకు నిర్వహణ నిధులు మంజూరైనట్లు తెలిపారు. మెట్టెక్కివలస బాలికల వసతి గృహంలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించే సమయంలో పరిశీలన చేశారు. నాణ్యతలు పాటించాలని దీంతో పాటు ప్రభుత్వ మెనూ అమలు చేయాలని, వార్డెన్, మెట్రిన్‌లకు ఆదేశించారు. గతంలో నాడు నేడు పనుల కింద వంట గదిలో టైల్స్ వేశారని, అలాగే ఉమ్మడి మరుగుదొడ్లు నిర్మించినట్లు తెలిపారు. ఆమెతో పాటు వార్డెన్ ఎస్.కె.భాషా, మెట్రిన్ నళిని తదితరులు ఉన్నారు.

## 124 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు



కొత్తూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :
కొత్తూరు మండలం మెట్టూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పారాపురం మండల ప్రాథమిక పాఠశాలకు చెందిన 124 మంది విద్యార్థులకు శుక్రవారం ప్రముఖ ఆప్తాలమిక్ అధికారి ఇప్పిలి జానకిరామయ్య కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కంటి పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులకు దృష్టి లోపం ఉన్నట్లు ఆయన గుర్తించారు. దృష్టి లోపం కలిగిన ఇద్దరు విద్యార్థులకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా కళ్లద్దాలు ఉచితంగా అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే 15 మంది విద్యార్థులకు ఇతర సాధారణ కంటి సమస్యలతో బాధ పడుతున్నట్లు గుర్తించారు. వీరికి పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ చిట్టి రవి చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆప్తాలమిక్ ఆఫీసర్ ఇప్పిలి జానకి రామయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కంటికి సంబంధించిన వ్యాధులు, తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు నీరు ఎక్కువగా త్రాగక పోవడం వలన, సెల్‌ఫోన్లు ఎక్కువగా చూడడం వలన తలనొప్పి బారిన పడుతున్నారన్నారు. తద్వారా కంటి సంబంధిత సమస్యలకు గురయ్యే ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయని ఆయన విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రముఖ ఆప్తాలమిక్ అధికారి ఇప్పిలి జానకిరామయ్య, పాఠశాల ఉపాధ్యాయులు కె.చంద్రకాంత్, ఉషా రాణి, రమేష్, గోవిందరావులతో పాటు పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్‌పర్సన్ చిట్టి రవి, వైద్య సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పి జి.నీలవేని, హెల్త్ అసిస్టెంట్ జగదీష్, ఆశా కార్యకర్త అరుణకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం




కోటబొమ్మాళి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :
లింగ వివక్షత అన్నది గర్భస్థ శిశువు నుంచి ఉండరాదని, అందుకే వైద్యులు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదని అది చట్ట రీత్యా నేరమని అటువంటి నేరానికి జైలు శిక్షతో పాటు అధిక మొత్తంలో జరిమానాలు వేయడం జరుగుతుందని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి మండల న్యాయసేవా సంఘం అధ్యక్షురాలు బిఎంఆర్ ప్రసన్నలత అన్నారు. ఆమె స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం లింగ వివక్షత విరోదం అంశంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.సంతోషి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ ప్లెక్సీని చించడం

## ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజుపై ఫిర్యాదు



రాజాం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్లెక్సీలను చించిన ఎమ్మెల్యే రఘు రామకృష్ణంరాజును వెంటనే అరెస్ట్ చేయాలని విజయ నగరం జిల్లా రేగిడి ఆమదాలవలస పోలీస్‌స్టేషన్‌లో అతనిపై దళిత సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ ఈ రోజు అసెంబ్లీలో అడుగు పెట్టడానికి కారణం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పెట్టిన బిక్ష అని తెలిపారు. ఈ విషయం తెలుసుకోక ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు అంబేద్కర్ ప్లేక్సీలను చించి వేయడంతో దళితులు మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయంటూ పేర్కొన్నారు. కుల అహంకారంతో ఉన్న ఎమ్మెల్యేని తక్షణమే అరెస్ట్ చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంత నానాజీ అనే దళిత వైద్యుడిని బూతులు తిట్టడం అన్యాయమని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పందించి దళితుల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజాం నియోజకవర్గం దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

### పురుషుల ఆభరణాలను పునర్నిర్వచించడం

## ఎంఎస్ ధోని సిగ్నేచర్ కలెక్షన్‌ను ప్రవేశపెట్టిన మెన్ ఆఫ్ ప్లాటినం

టెక్కలి సెప్టెంబర్ 27, ప్రభాత వార్త :
ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ (PGI) ఇండియా మెన్ ఆఫ్ ప్లాటినం ఎంఎస్ ధోని సిగ్నేచర్ కలెక్షన్‌ను ఆవిష్కరించింది. ఇది క్రికెట్ లెజెండ్ ఎంఎస్ ధోని స్ఫూర్తిదాయకమైన విలువలను చిరస్థాయిగా నిలిపింది. ఈ ప్రత్యేకమైన కలెక్షన్ ధోని నిష్కళంకమైన శైలి, అద్భుతమైన ప్రయాణాన్ని మాత్రమే కాకుండా అతని అసమానమైన పాత్ర, గొప్పతనాన్ని ప్రతిబింబించే డిజైన్‌లను కలిగి ఉంది. అరుదైన ప్లాటినంలో పోత పోయబడి, ధోనీకి ఉన్నటువంటి లొంగిపోని స్ఫూర్తితో నింపబడి, ఈ కలెక్షన్‌లోని ప్రతి భాగం కూడా ఎంఎస్ ధోని చెరిగి పోని వారసత్వానికి నివాళిగా ఉపయోగపడుతుంది. దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం, ధైర్యం, వినయం, సంయ మనం ఇవన్నీ ధోనిని సూచిస్తాయి. ప్రతి ఆభరణం కూడా అతను కలిగి ఉన్న ఈ లక్షణాల కథను చెబుతుంది. నిజమైన 'మ్యాన్ ఆఫ్ ప్లాటినం' మరియు ఈ తరహాలో మొదటిదైన లిమిటెడ్ ప్లాటినం జ్యాయలరీ కలెక్షన్‌కు తగిన ప్రేరణ ఇది. ఈ కలెక్షన్‌ను కొనేవారిలో అదే గొప్పతనాన్ని ప్రేరేపించాలని ఇది ఆకాంక్షిస్తుంది.

## తమ్మినేనికి సత్కరించిన మున్సిపాలిటీ నాయకులు



ఆమదాలవలస, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :
ఆమదాలవలస మున్సిపాలిటీ 23 వార్డుకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంకు అభినందనలు తెలియజేశారు. ఇటీవల శ్రీకాకుళం జిల్లా పార్లమెంటరీ పార్టీ పరిశీల కులుగా నియమితులైన తమ్మినేని సీతా రాంను తన నివాసం వద్ద మున్సిపాలిటీకి చెందిన నాయకులు, కార్యకర్తలు దుశ్శాలువతో సత్కరించి శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డేపల్లి రమేష్‌కుమార్, అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, దుంపల శ్యామలరావు, పొడుగు శ్రీను, బిట్టు, దుంపల చిరంజీవి, బొడ్డేపల్లి రాజు, పొన్నాడ చిన్నారావు, కుసుమంచి శ్యాంప్రసాద్, సిల్ల మల్లి, గుడ్ల బాబు, కుప్పిలి సత్యనారాయణ, పొదిలాపు తిరుపతిరావు, బొడ్డేపల్లి రమణమూర్తి, తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వసప అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాసోత్సవాలు



కొత్తూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :
కొత్తూరు మండలం వంశధార నదీతీర గ్రామమైన వసపలో కొత్తూరు ప్రాజెక్ట్ పరిధిలోని నివగాం సెక్టార్‌లో శుక్రవారం పోషణ మాసోత్సవాలు ఘనంగా జరిగాయని కొత్తూరు సిడిపిఓ ఉప్పాడ విమలాకుమారి తెలిపారు. వసప గ్రామంలో నిర్వహించిన పోషణ మాసోత్సవాల కార్యక్రమానికి వసప సర్పంచ్ వలురౌతు ఆఫీసురావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా పలువురు గర్భిణీలకు సీమంతాలు జరిపినట్లు సీడీపీఓ విమలకుమారి తెలిపారు. పోషణ మాసోత్సవాల కార్యక్ర మంలో వసప సర్పంచ్ వలురౌతు ఆఫీసురావు, కొత్తూరు సీడీపీఓ ఉప్పాడ విమలాకుమారి, వసప యూత్ లీడర్ పల్ల రామకృష్ణలతో పాటు అంగన్వాడీ సూపర్‌వైజర్లు, నివగాం సెక్టార్ పరిధిలోని 24 అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు, పిల్లల తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ 2047 పోటీల్లో విజేతలు వీరే



వీరఘట్టం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :
స్థానిక జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో శుక్రవారం వికసిత్ భారత్ 2047 అనే అంశంపై వివిధ అంశాలపై మండలస్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలను మండల విద్యాశాఖ అధికారులు గౌరునాయుడు, ఆనందరావులు ప్రకటిం చారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మండలంలోని ఆరు నుంచి 10 తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు భారతదేశం 2047 నాటికి అభివృద్ధి చెందాలంటే ఏ ఏ రంగాల్లో దృష్టి సారించి విజన్‌తో ముందుకెళ్లాలి అనే అంశాలపై పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. వ్యాసరచన పోటీల్లో ప్రథమస్థానంలో జి.అక్షయ (చిదిమి), ద్వితీయ స్థానంలో ఎం.జోషిత (వీరఘట్టం), బాలికోన్నత పాఠశాల, తృతీయ స్థానంలో జి.మోహన్ నాయుడు (కిమ్మి) పోటీల్లో ప్రథమ స్థానంలో జి.పల్లవి తలవరం హైస్కూల్, ద్వితీయ స్థానంలో బి.దుర్గా భవాని వీరఘట్టం బాలికోన్నత పాఠశాల, తృతీయ స్థానంలో వి.ఇందు కంబరవలస హైస్కూల్, అదేవిధంగా డిబేట్ పోటీల్లో ప్రథమ స్థానంలో పి.ప్రియాంక తలవరం హైస్కూల్, ద్వితీయ స్థానంలో జి.దుర్గాప్రసాద్ వీరఘట్టం హైస్కూల్, తృతీయ స్థానంలో టి.వైశాలి కంబరవలస హైస్కూల్‌లు విజేతలుగా నిలిచినట్లు వారు తెలిపారు. వీరందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హెచ్ఎం, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది, సిఆర్ఎంటిలు తదితరులు పాల్గొన్నారు.

## బోరుభద్రలో ప్రభుత్వ భూమి దురాక్రమణ

### - ఆక్రమించిన స్థలంలో నీలగిరి సాగు
### - ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :
మండలం బోరుభద్ర గ్రామ సచివాలయంకు ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 250లో సుమారు 40 సెంట్లు భూమిని గ్రామానికి చెందిన గుడ్ల వైకుంఠరావు ఆక్రమించారు. సచివాలయానికి సంబంధిం చిన ఉపాధి హామీ నేమ్ బోర్డును విరగ్గొట్టి అధికార పార్టీ అండతో దర్జాగా ఆక్రమించిన స్థలంలో నీలగిరి మొక్కలను నాటి చుట్టూ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. ఇదంతా రెవెన్యూ, గ్రామ సచివాలయ ఉద్యోగుల కళ్ల ముందు జరిగినా ఏమి పట్టించుకోకుండా ఉండడంపై గ్రామస్తుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ఆక్రమించిన భూమి సుమారు కోటి రూపాయలు విలువ ఉంటుందని ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఈ నెల 23న గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్‌కు గ్రామానికి చెందిన చింతాడ చిన్నారావు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై ఎటువంటి విచారణ జరగకపోవడం విశేషం. దీనిపై తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్‌ను అడుగగా దీనిపై ఫిర్యాదు వచ్చిందని పరిశీలించి చర్యలు తీసుకుంటామని అన్నారు.

## సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ కలిశెట్టి



రణస్థలం, సెప్టెంబర్ 27, ప్రభాత వార్త :
రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని సచివాలయంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గంలోని పలు అంశాలపై మరియు ఇటీవల వరదల కారణంగా ఏర్పడిన నష్టాల గురించి సీఎంకి వివరించారు.


## చట్ట పరిధిలో విచారణ జరిపి పరిష్కారం

### - బాధితులకు భరోసా కల్పించిన జిల్లా ఎస్పీ
### - మీకోసం కార్యక్రమంలో అర్జీలు స్వీకరించిన ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి



శ్రీకాకుళం (కాశీబుగ్గ), సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :
మీకోసం కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి స్వీకరించారు. ప్రజలు వారి సమస్యలను పోలీసు వారి దృష్టికి తీసుకువస్తే చట్టపరిధిలో పూర్తి విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం చూపడానికి జిల్లా పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి ఐపీఎస్ పేర్కొన్నారు. కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలోని పరిసర ప్రాంత ప్రజలు కొరకు శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)' మీకోసం కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి ఐపీఎస్ స్వీకరించి వారి సమస్యను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు. తక్షణమే ఆ ఫిర్యాదులను గూర్చి సంబంధిత పోలీస్ అధికారులకు తెలిపి చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం అందించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో (మీ కోసం) సివిల్, అస్తి, కుటుంబ కలహాలపై మొత్తానికి 12 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మీకోసం కార్యక్రమం ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణంలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలోని ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. వ్యయ ప్రయాసలు, సమయాన్ని వృధా చేసుకుని జిల్లా కేంద్రానికి వినతలు అందించేందుకు రావద్దని కోరారు. ప్రజల సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## రాజాం, పాలకొండ రోడ్లుకు మహర్దశ

### రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోండ్రు



రాజాం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :
రాజాం, పాలకొండ రోడ్ల వలన చాలా ఏళ్లుగా ఎంతగానో నరకయాతన అనుభవిం చిన రాజాం ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయంటూ స్థానిక ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ అన్నారు. రాజాం గాయత్రి కాలనీ నుంచి జిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల వరకు రోడ్డు పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఎన్నికల ముందు గత వైసీపీ ప్రభుత్వంలో ఈరోడ్డు విస్తీర్ణంకు 20 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ప్రారంభ దశలో రోడ్డు పనులు చురుకుగా సాగుతుండేవి. మధ్యలో గుత్తేదారులకు బిల్లులు మంజూరు చేయకపోవడంతో పనులు మధ్యలోనే వదిలిపోయే సంఘటన చోటు చేసుకున్నాయి. తర్వాత ప్రజలు కష్టాలు మళ్లీ మొదటికే వచ్చాయి. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాటు కోండ్రు గెలుపు సాధించడంతో రాజాం ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయి. కొండ్రు ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఈ రోడ్డు దుస్థితి చూసి చలించి వెంటనే రోడ్ల విస్తరణకు తగు చర్యలు చేపట్టారు. గత ఎన్నికల ముందు చంద్రబాబునాయుడు రాజాం పర్యటనలో భాగంగా రాజాంకు రింగ్‌రోడ్డు వేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో రాజాం పాలకొండ రోడ్డు పనులకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కొండ్రు మురళీ శంకుస్థాపన చేశారు.

## కిడ్నీ ప్రభావిత గ్రామాలకు నీటి సరఫరా చేయండి




ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :
కిడ్నీ ప్రభావిత గ్రామాలకు నీటి సరఫరా చేయాలని కేశుపురం సర్పంచ్ గుజ్జు ఢిల్లీరావు కోరారు. ఎంపీపీ బోర పుష్ప అధ్యక్షతన మండల సాధారణ సమావేశం జరిగింది. కేశు పురంలో కిడ్నీ వ్యాధి బారిన పడి సుమారు 200 మందికి పైగా మరణిం చారని, మూడు నీటి సరఫరా ట్యాంకర్లు మంజూరు చేస్తే ఒకటి మాత్రమే నిర్మాణం చేపడుతున్నారని మిగిలిన రెండు మంజూరు చేయాలని కోరారు. ఉద్దానం ప్రాజెక్ట్ జేఈ ముఖేష్ కుమార్ హిరమండలం నుంచి వస్తున్న సురక్షిత మంచినీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందలేదని టి.బరంపురం సర్పంచ్ కారంగి త్రినాథరెడ్డి వ్యవసాయాధికారి భార్గవిని ప్రశ్నించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా సరఫరా చేయాలని మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు కోరారు. రైతులకు అందిస్తున్న పథకాలు గురించి సరైన సమాచారం లేదని సర్పంచ్ గుజ్జు ఢిల్లీరావు వ్యవసాయాధికారిని నిలదీశారు. ఆర్‌డబ్ల్యుఎస్ పరిధిలో 8 అంగన్వాడీ కేంద్రాలకు మంచినీటి సరఫరా చేస్తున్నట్లు డీఈ విష్ణుమూర్తి చెప్పారు. జలజీవన్ మిషన్ ద్వారా టి.బరంపురంపంచాయతీలో నీరు సరఫరా కావడం లేదని సర్పంచ్ త్రినాథ్‌రెడ్డి అన్నారు. మత్స్యకార గ్రామాలకు నీరు అందడం లేదని వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి చెప్పారు. అరకభద్ర వంతెన వద్ద అప్రోచ్‌రోడ్డు కుంగిపోయిందని ఎంపీటీసీ తాడి కాంచన, సర్పంచ్ త్రినాథ్‌రెడ్డిలు ప్రశ్నించారు. పంచాయతీరాజ్ జేఈ బడే ధనుంజయ్ మాట్లాడుతూ వంతెన వినియోగంలోకి వస్తే అప్రోచ్‌రోడ్డు గట్టి పడుతుందని చెప్పారు. 22లక్షల రూపాయలతో పనులు చేపడుతుండగా కాంట్రాక్టర్ ముందుకు రావడం లేదని చెప్పారు. హౌసింగ్ బిల్లులు మంజూరులో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఈదుపురం సర్పంచ్ నర్తు వరప్రసాద్ వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటరావును నిలదీశారు. హౌసింగ్ డీఈ ఇన్‌చార్జ్‌గా ఉండడంతో సిబ్బంది కొరత వల్ల కింది స్థాయి అధికారులను పంపడంపై సభ్యులు ధ్వజమెత్తారు. మండపల్లిలో హెల్త్ క్లినిక్ ప్రారంభించి ఆరు నెలలు గడచినా సిబ్బందిని నియమించలేదని సర్పంచ్ ప్రతినిధి పిట్ట మామయ్యరెడ్డి ప్రశ్నించారు. కేశుపురం ఎంపీటీసీ చక్రవర్తిరెడ్డి మాట్లాడుతూ తన ఫిర్యాదుపై సంతకం ఫోర్జరీ చేసి ఉన్నతాధికారులకు పంపారని ఐకెపి ఏపీఎం ప్రసాదరావును ప్రశ్నించారు. ఎలక్ట్రికల్ ఏఈ గైర్హాజరుపై సభ్యులు నిలదీస్తూ సమావేశానికి అన్ని శాఖల అధికారులు వచ్చేలా చూడాలని ప్రశ్నించారు. 11 ఓపెన్ హెడ్ ఛానల్లకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తే రైతులకు మేలు జరుగుతుందని భిర్లంగి ఎంపీటీసీ దక్కత ఏకాంబరిదేవి ప్రశ్నించారు. కొళిగాం బీసీ బాలుర వసతి గృహంనకు వెళ్లే రహదారిని మరమ్మతులు చేయాలని సర్పంచ్ సంతోష్ మండలో కోరారు. పిహెచ్‌సినకు వెళ్లేందుకు కూడా ఇదే రహదారి కావడంతో ఆర్‌అండ్‌బి ఆధ్వర్యంలో పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కె.రామారావు పాల్గొన్నారు.

## రక్షిత మంచినీటి పథకం పనులు పూర్తి చేయాలి




ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :
తేలుకుంచిలో నిర్మాణదశలో ఉన్న నూతన రక్షిత మంచినీటి పథకం పనులను పూర్తి చేయాలని సర్పంచ్ పాతిర్ల రాజశేఖర్ రెడ్డి కోరారు. ఈ మేరకు వినతిపత్రం అంద జేశారు. గ్రామం మధ్యలో ఉన్న పాత మంచి నీటి పథకం వాటర్ ట్యాంక్ ఫిల్లర్లు శిధిలా వస్థకు చేరుకోవడంతో కూలేందుకు సిద్ధంగా ఉందని గ్రామస్తులంతా భయాందోళనకు గురౌతున్నారని చెప్పారు. కాంట్రాక్టర్ మధ్యలో పనులు విడిచిపెట్టి వెళ్లిపోయారని చెప్పారు. శిధిలావస్థలో ఉన్న ట్యాంక్‌ను పరిశీలించి నిర్మాణం పూర్తయ్యే వరకు నేరుగా పైపులైన్ ద్వారా నీటి సరఫరా చేయాలని కోరారు.

## 30వ తేదీలోగా పంట నమోదుకు ఈకేవైసీ చేసుకోవాలి



మెళియాపుట్టి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :
రైతులు ఖరీఫ్ 2024లో తాము పండిస్తున్న అన్ని రకాల పంటలకు రైతు సేవా కేంద్రంలో ఈ నెల 30వ తేదీలోగా పంట ఈకేవైసీ చేసుకోవాలని తెలియ జేశారు. రైతులు బయోమెట్రిక్ వేసి తాము పంట నమోదు చేసుకున్న పంటలకు రైతు ఈకేవైసీ చేసుకోవాలని తెలియజేశారు. పంట నమోదు చేసుకున్న రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలు వర్తిస్తాయని తెలియజేశారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## ఐసిడిఎస్ సిబ్బంది పనితీరుపై ప్రశంసలు



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :
ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పనితీరుపై కేశుపురం ఎంపీటీసీ మాసుపత్రి చక్రవర్తిరెడ్డి ప్రశంసలు కురిపించారు. ఆ ప్రాజెక్ట్ పరిధిలో జరుగుతున్న ప్రతి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో పాటు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల ఇన్‌చార్జ్‌లను కలుపుకుని సామరస్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రాజెక్ట్ ఆఫీసర్ పురాణం నాగరాణిని ప్రశంసించారు. మిగిలిన మండలస్థాయి అధికారులంతా ఇదే విధంగా సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమావేశంలో సూపర్‌వైజర్ నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్తకంగా కలిసిన ఫారెస్టు రేంజర్

పాతపట్నం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :
ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్‌గా ఇటీవల బదిలీపై పాతపట్నం మండల కేంద్రానికి విచ్చేసిన పి.అమ్మన్నాయుడుతో పాటు సిబ్బంది శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావును మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిడిఓ, ఇఓపిఆర్‌డి



రణస్థలం, సెప్టెంబర్ 29, ప్రభాత వార్త :
రణస్థలం మండల ఎంపిడిఓగా ఎం.ఈశ్వరరావు, ఇఓపిఆర్‌డిగా వి.ప్రకాష్ రావు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు.

28-9pg10exB.qxd:28-9pg10exB.qxd 1/1/02 6:47 AM Page 1



## భారత్, బంగ్లా తొలి రోజు ఆట వర్షార్పణం

**న్యూఢిల్లీ:** వర్షం కారణంగా టీమిండియా, బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి రోజు క్రికెట్ మ్యాచ్ అర్ధంతరంగా ముగిసింది. కాన్పూర్ వేదికగా భారత్, బంగ్లాదేశ్ మధ్య శుక్రవారం రెండో టెస్టు మ్యాచ్ వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైన కొద్ది సేపటికే ఆటకు బ్రేక్ పడింది. తొలిరోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో భారత్ టాస్‌గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకుంది. జకీర్ హసన్ ఒక్క పరుగు కూడా చేయకుండా ఔట్ కావడంతో తదుపరి క్రీజులోకి వచ్చిన షద్మాన్ ఇస్లాం 36 బంతుల్లో 24 పరుగులు, 4 ఫోర్లు, నజ్ముల్ హసన్ షాంటో 57 బంతుల్లో 31 పరుగులు, 6 ఫోర్లు చేసే టప్పటికి ఔటయ్యారు, అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన ముమినుల్ హక్ 81 బంతుల్లో 40 పరుగులు, 7 ఫోర్లు, ముష్ఫకర్ రహీం 13 బంతుల్లో 6 పరుగులు, ఒక ఫోర్‌తో క్రీజ్‌లో ఉన్నారు. ఇక భారత్ బౌలర్లలో ఆకాశ్‌దీప్ 2 వికెట్లు పడగొట్టగా, అశ్విన్‌కు ఒక వికెట్ దక్కింది. కాగా ఈ రెండోటెస్టు తొలిమ్యాచ్ ప్రారంభం నుండి వెలుతురు లేమి, వర్షంకారణంగా పలుమార్లు అంతరాయాలు కలిగాయి. బ్లంగ్లాదేశ్ బ్యాటింగ్‌లో 35ఓవర్ల తర్వాత మొదలైనవర్షం ఎంతకీ తగ్గకపోవడంతో అంపైర్లు ఆటను రద్దు చేశారు.

# స్టార్ ప్లేయర్లు ఔట్

### • ఐపిఎల్ మెగా వేలంలోకి ఎంట్రీ • వదిలించుకునే ప్లాన్‌లో ఫ్రాంచైజీలు




**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025కు సంబంధించి నవంబరులో ఆటగాళ్ల మెగా వేలం జరుగనుంది. ఈ మెగా వేలానికి ముందు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఫ్రాంచైజీల రిటెన్షన్, ఆటగాళ్ల విడుదల చేయడం వంటి వాటిపై మార్గదర్శకాలను ప్రకటించాల్సి ఉంది. త్వరలో ఈ గైడ్‌లైన్స్‌ను విడుదల చేయనుంది. దీనికి ముందే పలువురు ప్లేయర్లను ఫ్రాంచైజీలు వదులు కోవడానికి సిద్ధపడినట్లు సమాచారం. వీరిలో 5గురు స్టార్ ప్లేయర్లు కూడా ఉండటం ఇప్పుడు చర్చనీయాశమైంది. ఈ నేపథ్యంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలంలో భాగమయ్యే అవకాశం ఉన్న స్టార్ క్రికెటర్లను గూర్చి తెలుసుకుంటే పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వీరిలో ముంబయి ఇండియన్స్‌కు ఐదు ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిళ్లను అందించిన మాజీ కెప్టెన్ రోహిత్ శర్మను మెగా వేలానికి ముందు ఆ ఫ్రాంచైజీ రిలీజ్ చేయాలనే ఆలోచనలో ఉంది. 2024 ఐపిఎల్‌కు ముందు కెప్టెన్‌గా ఉన్న రోహిత్ శర్మను పక్కనపెట్టి, అతని స్థానంలో హార్ధిక్ పాండ్యాకు ఫ్రాంచైజీ అవకాశం కల్పించింది. ఇప్పుడు కూడా ఐపిఎల్-2025కు పాండ్యానే కెప్టెన్‌గా కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీంతో రోహిత్ శర్మ మరో ఫ్రాంచైజీ మారవచ్చనే ప్రచారం గట్టిగా జరుగుతోంది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు తరపున ఈ ఏడాది జరిగిన ఐపిఎల్‌లో స్టాట్ టీ20 బ్యాటర్ మాక్స్‌వెల్ దారుణంగా విఫలమయ్యాడు. స్థాయికి తగినట్లు పెర్ఫార్మ్ చేయకపోవడంతో అభిమానులను తీవ్రంగా నిరాశపరిచాడు. దీంతో మాక్స్‌వెల్‌ను కూడా రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీ వదలించుకునేందుకు సిద్ధపడింది.

అలాగే వెంకటేశ్ అయ్యర్ గత సీజనులో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున అద్భుతంగా ఆడాడు. బ్యాటింగ్, బౌలింగ్‌లో కీలక ప్రదర్శనలు చేశాడు. అయితే కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపిఎల్ వేలానికి ముందు వెంకటేష్ కన్నా ఇతర ప్లేయర్లను ఉంచుకునేందుకు ప్రాధాన్యతనిస్తోంది. ఇక లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో భాగస్వామిగా ఉన్న కేఎల్ రాహుల్ కూడా వచ్చే మెగా వేలంలో పాల్గొంటాడని తెలుస్తోంది. రాహుల్ వచ్చే సీజనులో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు టీమ్‌లో చేరే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. అదేవిధంగా ప్రస్తుతం రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు టీమ్ కెప్టెన్‌గా ఉన్న డుప్లెసిస్‌ను వదలుకునేందుకు ఆ ఫ్రాంచైజీ సిద్ధవుతోంది. ఈ నేపథ్యంలోనే కొత్త కెప్టెన్ కోసం ప్రయత్నిస్తునట్లు తెలుస్తోంది. ప్రస్తుతం డుప్లెసిస్ వయస్సు సుమారు 40 ఏళ్లు ఉన్నా కెప్టెన్సీ, బ్యాటింగ్ పరంగా ఎటువంటి సమస్యలూ లేనప్పటికీ రాయల్‌నఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీ ఓ యంగ్ కెప్టెన్‌ను నియమించుకునేందుకు ఆలోచన చేస్తోంది.



అర్జున్, హారికలకు బహుమతులు అందజేస్తున్న తెలంగాణ సిఎం రేవంత్

## చెస్ ఒలింపియాడ్‌లో స్వర్ణాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులు

### అర్జున్,హారికలకు చెరొక రూ.25లక్షలు ప్రకటించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, సెప్టెంబరు 27:** ఎఫ్ఐడిఇ చెస్ ఒలింపియాడ్‌లో స్వర్ణపతకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు.భారతదేశం తరపున తొలిసారి స్వర్ణపతకాలను సాధించిన తెలంగాణ క్రీడాకారులు అర్జున్(హన్మకొండ),ద్రోణవల్లి హారిక(ఖమ్మం) జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని అభినందించిన సిఎం ఇద్దరు క్రీడాకారులకు చెరో రూ.25లక్షల నగదు చొప్పున ప్రోత్సాహకం ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి,సిఎం సలహాదారు వేంనరేందర్‌రెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి తదితరులు చదరంగ విజేతలను అభినందించారు. హంగేరి రాజధాని బుడాపెస్ట్‌లో ప్రతిష్టాత్మక 45వ ఎఫ్ఐడిఇ చెస్ ఒలింపియాడ్ 2024 సెప్టెంబర్ 10 నుంచి 23 వరకు జరిగింది. టైటిల్ కోసం 190కి పైగా దేశాలు పోటీ బరిలోకి దిగాయి. దేశ విదేశాల తరపున ప్రపంచ అగ్రశ్రేణి ప్లేయర్లు తలపడ్డారు. అయితే ఈ చెస్ ఒలింపియాడ్‌లో భారత పురుషుల,మహిళల జట్లు తొలిసారి స్వర్ణం నెగ్గి చరిత్ర సృష్టించాయి. భారత్ గతంలో 2014,2022 రెండు ఎడిషన్ చెస్ ఒలింపియాడ్‌లోనూ కాంస్య నెగ్గింది. కరోనా కారణంగా 2020,2021లో పోటీలను వర్చువల్‌గా నిర్వహించారు. 2020లో రష్యాతో కలిసి సంయుక్తంగా భారత్ స్వర్ణం గెలిచింది. ఇక 2021 పోటీల్లో భారత్ కాంస్యం సాధించింది. అయితే వర్చువల్‌గా జరిగిన టోర్నీల ఫలితాలను అధికారికంగా రికార్డుల్లో చేర్చలేదు. ఈసారి స్వర్ణం గెలవడం వల్ల భారత్‌కు అధికారికంగా ఇదే తొలి గోల్డ్ అయ్యింది.

## వెస్టిండీస్, శ్రీలంక టి20 సిరీస్ ఖరారు

**న్యూఢిల్లీ:** శ్రీలంకలో వెస్టిండీస్ పర్యటన ఖరారైంది. పరిమితి ఓవర్ల సిరీస్‌ల కోసం వెస్టిండీస్ జట్టు శ్రీలంకలో పర్యటించనుంది. ఈపర్యటనలో తొలుత మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్ జరగనుంది. ఈసిరీస్ అక్టోబరు13,15,17వ తేదీల్లో దంబుల్లా వేదికగా మ్యాచ్‌లు జరుగుతాయి. అనంతరం అక్టోబరు 20వ తేదీనుండి వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ అక్టోబరు 20, 23, 26 తేదీల్లో క్యాండీ వేదికగా జరగనున్నాయి. కాగా ఇటీవల కాలంలో శ్రీలంక ఫార్మాట్లకతీతంగా రాణిస్తోంది. స్వదేశంలో భారత్‌ను వన్డే సిరీస్‌లో 2-0 తేడాతో ఓడించిన శ్రీలంక ఆ తర్వాత ఇంగ్లండ్‌ను వారి సొంత గడ్డపై ఓ టెస్ట్ మ్యాచ్‌లో ఓడించింది. తాజాగా స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లోనూ శ్రీలంక సత్తా చాటుతోంది. కాగా వెస్టిండీస్ విషయానికి వస్తే ఈ కరేబియన్ జట్టు ఇటీవల దక్షిణాఫ్రికాను మూడుమ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. దానికి ముందుకు జరిగిన రెండు మ్యాచ్‌లటెస్టుసిరీస్‌నువిండీస్ 0-1తేడాతో కోల్పోయింది. అంతకుముందు ఇంగ్లండ్‌తోజరిగిన మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను కూడా వెస్టిండీస్ 0-3 తేడాతో ఓటమిపాలైంది.

### వరల్డ్ సూపర్ టోర్నీలో.. గాయత్రీ, జాలీ జోడీకి

## క్వార్టర్ ఫైనల్ బెర్త్ ఖరారు

**న్యూఢిల్లీ:** మకావ్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-300 టోర్నీలో మహిళల డబుల్స్ బ్యాడ్మింటన్ విభాగంలో భారత్‌కు చెందిన పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ జోడీ క్వార్టర్ ఫైనల్స్‌లో బెర్త్‌ను ఖరారు చేసుకుంది. మకావ్‌లో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో గాయత్రి-ట్రెసా ద్వయం 22-20, 21-11తో చైనీస్ తైపీకి చెందిన లిన్ చి చున్-టెంగ్ చున్ సున్ ద్వయంపై విజయం సాధించింది. మరోపక్క భారత్ బ్యాడ్మింటన్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్ ఈ సూపర్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్స్ ఫైనల్లో ప్రపంచ 38వ ర్యాంకర్ శ్రీకాంత్ 21-13, 21-18తో భారత్‌కే చెందిన ప్రపంచ 57వ ర్యాంకర్ ఆయుష్ శెట్టిపై గెలుపొందాడు. తొలి గేమ్‌లో స్కోరు 12-10 వద్ద శ్రీకాంత్ వరుసగా నాలుగు పాయింట్లు గెలిచి 16-10తో ఆధిక్యంలోకి వెళ్లాడు. అదే జోరులో గేమ్‌ను దక్కించుకున్నాడు. రెండో గేమ్‌లో తేరుకున్న ఆయుష్ ఒక దశలో 14-10తో ఆధిక్యంలోకి వెళ్లాడు. అయితే శ్రీకాంత్ ఒక్కసారిగా విజృంభించి వరుసగా నాలుగు పాయింట్లు గెలిచి అంతరాన్ని తగ్గించాడు. ఆ తర్వాత ఆయుష్ ఒక పాయింట్ నెగ్గగా, ఆ వెంటనే శ్రీకాంత్ చెలరేగి వరుసగా ఐదు పాయింట్లు సాధించి 19-16తో ఆధిక్యంలోకి వచ్చాడు. ఈ దశలో ఆయుష్ 2 పాయింట్లు సాధించాన మరోవైపు శ్రీకాంత్ 3 పాయింట్లు గెలిచి గేమ్‌తో పాటు మ్యాచ్‌ను సొంతం చేసకున్నాడు. కాగా మహిళల సింగిల్స్ విభాగంలో భారత్ కథ ముగిసింది. బరిలో మిగిలిన ఏకైక ప్లేయర్ తస్నిమ్ మీర్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ఓడిపోయింది.ఇక మిక్స్‌డ్ డబుల్స ప్రిక్వార్టర్ ఫైనల్లో భారత్‌కు చెందిన సిక్కిరెడ్డి-సుమీత్‌రెడ్డి జంట మలేషియాకు చెందిన వోంగ్ టియెన్ సి-లిమ్ చియెవ్ సియోన్ జోడీ చేతిలో ఓటమిపాలైంది.




## రెండో రోజు పట్టు బిగించిన శ్రీలంక

### రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్ 602 వద్ద డిక్లేర్

### ఇంకా 580 పరుగులు వెనుకబడిన న్యూజిలాండ్




**న్యూఢిల్లీ:** తొలి టెస్టులో న్యూజిలాండ్‌కు షాకిచ్చిన శ్రీలంక రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌ను 602-5 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. గాలే స్టేడియం వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో మొదట దినేశ్ చండీమల్ 116 పరులతో సెంచరీ చేసి కదం తొక్కగా, ఆ తర్వాత కమిండ్ మెండిస్ 182 పరుగులతో నాటౌట్‌గాను, కుశాల్ మెండిస్ 106 పరుగులతో నాటౌట్‌గా శతకంతో చెలరేగారు. దాంతో లంక రెండో రోజే పట్టు బిగించింది. అనంతరం ఇన్నింగ్స్ ఆరంభించిన న్యూజిలాండ్ ఆట ముగిసే సరికి 2 వికెట్ల నష్టానికి 22 పరుగులు చేసింది. ఇంకా ఆ జట్టు 580 పరుగులు వెనుకబడే ఉంది. కాగా శ్రీలంక యువ కెరటం కమిందు మెండిస్ రికార్డుల పర్వం కొనసాగిస్తున్నాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి రెండు ఇన్నింగ్స్‌ల్లో శతకాలు బాదిన తొలి క్రికెటర్‌గా చరిత్ర పుటల్లోకెక్కిన కమిందు తాజాగా మరో ఫీట్ సాధించాడు. సొంతగడ్డపై గాలే స్టేడియంలో సెంచరీతో చెలరేగి 1,000 పరుగుల మైలు రాయిని అందుకున్నాడు. 1949 తర్వాత తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఘనత సొంతం చేసుకున్న క్రికెటర్‌గా కమిందు చరిత్ర సృష్టించాడు. లంకకు టెస్టులో ఆయువుపట్టుగా మారిన మెండిస్ 13 ఇన్నింగ్స్‌లోనే వెయ్యి క్లబ్‌లో చేరాడు.

# వాణిజ్యం

## రూ.10 వేల కోట్లతో స్విగ్గీ ఐపిఒ..

**ముంబై, సెప్టెంబరు 27:** ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ తొలి పబ్లిక్ ఆఫర్ సెబి నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో అందరి దృష్టి ఈ ఐపిఒపై పడింది. స్టాక్ మార్కెట్లో ఆసక్తి రేకెత్తిస్తున్న ఈ ఐపిఒ బాలీవుడ్ ప్రముఖులతో పాటు పలువురు క్రికెటర్లు కూడా పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తోంది. స్విగ్గీ ఐపిఒగా లిస్టింగ్ కాకముందే మార్కెట్లో మంచిడిమాండ్ ఏర్పడింది. దీంతో ఇప్పటికే 2,00,000 షేర్లను పలువురు ప్రముఖులు కొనుగోలు చేసినట్లు తెలిసింది. వారిలో భారత్ దిగ్గజ క్రికెటర్లు రాహుల్ ద్రవిడ్, జహీర్ ఖాన్, టెన్నిస్ ప్లేయర్ రోహన్ బోపన్న, ప్రొడ్యూసర్ కరణ్‌జోహార్, నటుడు ఆశిష్ చౌదరి వీరంతా స్విగ్గీ షేర్లను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. గతంలో స్విగ్గీ నిర్వహించిన నిధుల సమీకరణలో బాలీవుడ్ లెజెంట్ అమితాబ్ బచ్చన్, మాధురీ దీక్షిత్‌తో పాటు ఇన్నోవ్ 8 వ్యవస్థాపకుడు రితేశ్ మాలిక్ కూడా ఉన్నారు. ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లో ఇప్పటికే ప్రముఖ సంస్థలు పెట్టుబడులు పెట్టాయి. సాఫ్ట్ బ్యాంకు విజన్ ఫండ్, యాక్సెల్, ప్రోసెస్ వంటి వెంచర్ కేపిటల్ సంస్థలు ఇందులో ఇన్వెస్ట్ చేశాయి. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఛైర్మన్ రామ్‌దేవ్ అగర్వాల్ కూడా ఇందులో పెట్టుబడి పెట్టారు. ఇదిలా ఉండగా, బెంగళూరుకు చెందిన ఓ స్టార్టప్‌ను 2014లో స్థాపించారు. ఐపిఒ ద్వారా 15 బిలియన్ డాలర్లు విలువ చేసేకంపెనీగా అవతరించాలని చూస్తోంది. 2022లో చివరిసారిగా నిధులను సమీకరించడంతో కంపెనీ విలువ 10.7 బిలియన్ డాలర్లుగా ఉంది. స్విగ్గీ ఐపిఒ ద్వారా రూ.10,414కోట్లు సమీకరించాలని స్విగ్గీ భావిస్తోంది. ఇందులో రూ.3.750 కోట్లు తాజా షేర్ల జారీ ద్వారా రూ.6,664 కోట్లు ఆఫర్ సేల్ పద్ధతిన విక్రయించనున్నారు. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.750 కోట్లు సమీకరించాలని చూస్తోంది. ఏప్రిల్ 30న కాన్ఫిడెన్షియల్ మార్గం ద్వారా సెబీకి ముసాయిదా పత్రాలు సమర్పించిన విషయం విదితమే. ఇదే విభాగంలో 2021లో మార్కెట్లో ఎంట్రీ ఇచ్చిన జొమాటో ఐపిఒ ధర కంటే 52శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది.




## వర్క్ ఫ్రమ్ హోమ్ ఆపి ఆఫీసుకు రండి..

**ముంబై, సెప్టెంబరు 27:** వర్క్ ఫ్రమ్‌హోమ్ సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు అన్ని కంపెనీలు స్వప్తి పలుకుతున్నాయి. తాజాగా టెక్ దిగ్గజం డెల్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ సేల్స్ టీమ్ ఉద్యోగులను సెప్టెంబరు 30 నుంచి ఆఫీస్‌లకు వచ్చేయాలని ఆదేశించింది. వారానికి ఐదు రోజులూ ఆఫీస్ నుంచే పనిచేయాలని డెల్ ఉద్యోగులను కోరిందని దీనికి సంబంధించిన మెమోను తాము చూసినట్లు ఒక కథనం పేర్కొంది. ఉద్యోగులకు సహకార వాతావరణాన్ని ఏర్పాటు చేయడం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం కోసమే ఈ మార్పు చేస్తున్నట్లు డెల్ తెలిపింది. ఇందుకోసం టీమ్ ఆఫీస్‌లో ఉండాల్సిన అవసరం ఉందని మెమో పేర్కొంది. రిమోట్‌గా పని చేయడం అన్నది మినహాయింపుగా ఉండాలి. రొటీన్ కాకూడదు అతని జోడించింది. మెమో ప్రకారం సేల్స్ టీమ్‌లోని ఫీల్డ్ ప్రతినిధులు వారానికి ఐదు రోజులు కస్టమర్‌లు, భాగస్వాములతో లేదా కార్యాలయంలో పనిచేయాల్సి ఉంటుంది. గతంలో వీరు వారానికి మూడు రోజులు కార్యాలయం నుంచి పని చేయాల్సి ఉండేది. ఇక ఆఫీస్‌కు వచ్చేందుకు సాధ్యపడని సేల్స్ టీమ్ సభ్యులు రిమోట్‌గానే పనిచేయవచ్చని అని డెల్ వెల్లడించింది. కోవిడ్ మహమ్మారి విజృంభణ సమయం నుంచి చాలా కంపెనీలు ఉద్యోగులను ఇంటి నుంచి పని చేయడానికి అనుమతించాయి. అయితే కొన్ని టెక్ సంస్థలు, ఇప్పుడు ఉద్యోగులతో వారంలో రెండు నుంచి మూడు రోజులు ఆఫీస్‌ల నుంచి పని చేయిస్తున్నాయి. వచ్చే యేడాది నుంచి వారానికి ఐదు రోజులు కంపెనీ కార్యాలయాలలో పని చేయాలని గత వారం ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ తమ ఉద్యోగులకు ఆదేశాలను జారీచేసింది.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 27:** వరుస లాభాలతో దూసుకెళ్లిన దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఫెడ్ రేట్ల కోత, ఐటి స్టాక్స్‌లో కొనుగోళ్లు, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్ల మద్దతుతో ఇటీవల ఆల్‌టైమ్ రికార్డులకు దూసుకెళ్లిన సూచీలు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణతో ఈ వారంలో చివరి ట్రేడింగ్ సెషన్‌ను నష్టాలతో ముగించాయి. సెన్సెక్స్ ఉదయం 85,893.84 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఉదయం కాసేపు లాభాల్లో కొనసాగింది. ఇంట్రాడేలో 85,978.25 పాయింట్ల వద్ద సరికొత్త గరిష్టాలకు చేరిన తర్వాత సూచి నష్టాల్లోకి జారుకుంది. చివరికి 264.27 పాయింట్లు నష్టపోయి 85,571.85 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 37.10 పాయింట్ల నష్టంతో 26,178.95 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.70గా ఉంది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, రిలయన్స్, టైటాన్ కంపెనీ, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు లాభపడ్డాయి.



## స్టాక్ మార్కెట్లో ఐటి స్టాక్స్ జోరు

**ముంబై, సెప్టెంబర్ 27:** దేశీయ ప్రముఖ టెక్ కంపెనీల షేర్లు శుక్రవారం స్టాక్ మార్కెట్లో అదరగొట్టాయి. టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో సహా ప్రముఖ కంపెనీల స్టాక్స్ 4 శాతానికిపైగా పెరిగాయి. అమెరికాకు చెందిన ప్రముఖ ఐటి కంపెనీ అసెంచర్ అంచనాలను మించి నాలుగవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన క్రమంలో దేశీయ ఐటి కంపెనీల స్టాక్స్‌పై సానుకూల ప్రభావం కనిపించింది. ఈ స్టాక్ కొనేందుకు ఇన్వెస్టర్లు మొగ్గుచూపారు. అసెంచర్ మంచి ఫలితాలు నమోదు చేయడం, 2025 ఆర్థిక యేడాదికి గానూ రెవెన్యూ గైడెన్స్ 3-6 శాతంగా అంచనా వేసింది. భారత ఐటి సెక్టార్ బలమైన రికవరీకి ఇంకొన్ని త్రైమాసికాలు పట్టవచ్చని నోమురా బ్రోకరేజ్ తెలిపింది. లార్జ్ క్యాప్ కంపెనీల రెవెన్యూ వృద్ధి 2026 యేడాదిలో 7.9శాతం పెరగవచ్చని 2025లో అయితే 3.6శాతం ఆదాయ వృద్ధి ఉంటుందని అంచనా వేస్తున్నట్లు వివరించింది. ఇన్ఫోసిస్ షేరు ధర శుక్రవారం 4శాతం పెరిగి రూ.1.974 స్థాయికి చేరింది. ఎన్ఎస్ఇలో టాప్ గెయినర్స్ స్టాక్స్‌లో ఒకటిగా నిలిచింది. ఇక టిసిఎస్, కోఫోర్జ్, విప్రో, ఎల్టీఐ మైండ్‌ట్రీ, టెక్ మహీంద్రా కంపెనీల స్టాక్స్ కూడా ఇంట్రాడే ట్రేడింగ్‌లో 4శాతం వరకు పెరిగాయి. ఇక విప్రో షేరు రూ.548 వద్ద ప్రారంభమై రూ.558 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరికి 0.18 శాతం లాభంతో రూ.542 వద్ద ముగిసింది. టెక్ మహీంద్రా షేరు ధర రూ.1,625 వద్ద ప్రారంభమై మార్కెట్లు ముగిసేనాటికి 0,0031 శాతం స్వల్ప లాభంతో రూ.1,607 వద్ద ముగిసింది. ఎల్టీఐ మైండ్ ట్రీ షేరురూ.6,220 వద్ద ప్రారంభమై ఒక దశలో రూ.6,359 స్థాయికి చేరింది. ఆ తర్వాత లాభాల స్వీకరణతో నష్టాల్లోకి జారుకుంది. చివరికి 0.24 శాతం నష్టంతో రూ.6,149 వద్ద స్థిరపడింది. టిసిఎస్ షేరు ధర 0.29 శాతం వృద్ధితో రూ.4,305 వద్ద ముగిసింది.




## విమానయాన సంస్థలతో 'మేక్‌మైట్రిప్' భాగస్వామ్యం

**ముంబై, సెప్టెంబరు 27:** ప్రముఖ ఆన్‌లైన్‌ట్రావెల్ ఏజెన్సీ 'మేక్‌మైట్రిప్' విమానయాన బిజినెస్ క్లాస్ ఛార్జీలపై తగ్గింపును అందించడానికి అంతర్జాతీయ విమానయాన సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. మలేషియా ఎయిర్ లైన్స్, సింగపూర్ ఎయిర్‌లైన్స్, ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఒమన్ ఎయిర్, టర్కిష్ ఎయిర్‌లైన్స్, వర్జిన్ అట్లాంటిక్, విస్తారా వంటి 10 అంతర్జాతీయ విమానయాన సంస్థలతో కలిపి బిజినెస్-క్లాస్ ఛార్జీలపై 20శాతం తగ్గింపును అందిస్తున్నట్లు ప్రకటించింది. ఇంకా ఐసిఐసిఐ బ్యాంకు కార్డు వినియోగదారులు సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే బిజినెస్ క్లాస్ ఫెస్ట్‌లో అదనంగా రూ.10వేల తగ్గింపును పొందొచ్చు. ప్రీమియం ప్రయాణ అనుభవాలను మరింత మెరుగుపర్చడమే ఈ ఆఫర్ లక్ష్యమని మేక్‌మైట్రిప్ తెలిపింది. మేక్‌మైట్రిప్ ఇటీవల అంతర్జాతీయ విమానాల కోసం ప్రత్యేకమైన బిజినెస్ క్లాస్ ఫన్నెల్‌ను ప్రారంభించింది.




## రూ.10.50 కోట్ల రోల్స్ రాయిస్ కారు లాంచ్..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 27:** ప్రపంచ మార్కెట్లో అత్యంత ఖరీదైన కార్లను లాంచ్ చేసిన వాహన తయారీ సంస్థ రోల్స్ రాయిస్ భారతీయ విఫణిలో కల్లినన్ ఫేస్‌లిఫ్ట్ లాంచ్ చేసింది. ఇది దాని మునుపటి మోడల్స్ కంటే కూడా అప్‌డేట్ డిజైన్, ఫీచర్స్ పొందుతుంది. రోల్స్ రాయిస్ కల్లినన్ ఫేస్‌లిఫ్ట్ స్టాండర్డ్ వెర్షన్ ధర ఊ.10.50 కోట్లు కాగా, బ్లాక్ బ్యాడ్జ్ ధర రూ.12.25 కోట్లు. కంపెనీ లాంచ్ చేసిన ఈ ఎస్‌యువి డెలివరీలు 2024 డిసెంబర్ నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ కొత్త కారును కల్లినన్ సిరీస్ 2 అని కూడా పిలువవచ్చు. 2024 రోల్స్ రాయిస్ కల్లినన్ ఫేస్‌లిఫ్ట్ కొత్త స్టైలింగ్, రివైజ్డ్ ఇంటీరియర్, అప్‌డేటెడ్ టెక్నాలజీ పొందుతుంది. ఇది ఎల్ షేప్ ఎల్ఇడి డిఆర్ఎల్, వెనుక భాగంలో స్టెయిన్‌లెస్-స్టీల్ స్కిడ్ ప్లేట్ వంటివి ఉన్నాయి. రీడిజైన్ గ్రిల్ ఇక్కడ చూడవచ్చు. ఇంటీరియర్ డిజైన్, ఫీచర్స్ కూడా కొంత అప్‌డేట్ పొందాయి. రోల్స్ రాయిస్ కల్లినన్ ఫేస్‌లిఫ్ట్ 6.75 లీటర్ ట్విన్-టర్బోచార్జ్ వీ12 ఇంజిన్ స్టాండర్డ్ వేరియంట్ 571 హార్స్ పవర్, 850 ఎన్ఎమ్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. బ్లాక్ బ్యాడ్జ్ వెర్షన్ 600 హార్స్ పవర్, 900 ఎన్ఎమ్ టార్క్ అందిస్తుంది. ఇంజిన్ 8 స్పీడ్ గేర్‌బాక్స్ ద్వారా నాలుగు చక్రాలకు పవర్ డెలివరీ చేస్తుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.